


# ఎల్లో సింగం
# YELLOW SINGAM



డిజిటల్ న్యూస్ పేపర్ || ఎడిటర్ సూర్యచౌదరి

సంపుటి: 1 | సంచిక: 264 | పేజీలు 15 | వెల 4/- | మంగళవారం 16 సెప్టెంబర్ 2025


## మానవీయ కోణంలో..
# క్షేత్ర స్థాయిలో పర్యటించండి



*"డబుల్ ఇంజిన్ సర్కార్ డబుల్ డిజిట్ వృద్ధి సాధించే దృఢ సంకల్పంతో, జిల్లాల స్థాయిలో మానవీయ కోణంలో పర్యటనల ద్వారా వాస్తవ పరిస్థితులను అర్థం చేసుకోవాలని కొత్త కలెక్టర్లకు స్పష్టమైన దిశానిర్దేశం ఇచ్చారుబీ వారసత్వ ఆస్తుల అక్రమాలను నిష్క్రియం చేయడంతో పాటు, జీఎస్టీ సంస్కరణల ప్రయోజనాలు ప్రతి ఒక్కరికి చేరేలా క్షేత్రస్థాయిలో ప్రచారాలు చేపట్టాలని సూచించారు. చివరి భూముల వరకు సాగు నీటి సరఫరా పెంచుతూ, రబీ సీజన్‌కు పక్కా నీటి ప్రణాళికతో రైతుల సంక్షేమం, వ్యవసాయ అభివృద్ధికి బలం చేకూర్చడం, మహిళా ఆర్థిక కార్యకలాపాలను మిలెట్ కేఫ్‌లు, డ్రోన్ ఆపరేటర్లు వంటి పథకాలతో ప్రోత్సహించడం, మెడికల్ విద్యలో పురోగతులు సాధించడం, మరియు విద్యారంగం-పారిశ్రామిక రంగాల అనుసంధానం వంటి సమగ్ర అభివృద్ధి కార్యక్రమాలతో రాష్ట్ర ఆర్థిక శక్తిని మరింత పెంపొందించేందుకు ప్రత్యేక దృష్టి సారించారు. సంక్షేమంతో పాటు ఆర్థిక సుసంపన్నత పెంపుపై దృష్టి పెట్టి, 2047 స్వర్ణాంధ్ర విజన్ దిశగా సమగ్ర, సమయోచిత పనితీరుతో ప్రజల నమ్మకానికి నిలబడి సుస్థిర అభివృద్ధి లక్ష్యాలను సాధించాలనే ఉద్దేశ్యంతో రాష్ట్రాన్ని అభివృద్ధి శిఖరాలకు తీసుకెళ్లాలని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు."*

- డబుల్ ఇంజన్ సర్కార్ నేతృత్వంలో సంస్కరణల వేగం
- ప్రజల విశ్వాసానికి.. అంకితభావంతో సేవ.
- డబుల్ డిజిట్ వృద్ధికి సమగ్ర కార్యాచరణ
- నిష్పక్షపాత, తిట్టుబాటు చర్యలతో భూ వివాద నివారణ
- సమగ్ర ప్రచారంతో అవగాహన పెంపు
- సంక్షేమ-అభివృద్ధి పథకాల విజయం: సూపర్ సిక్స్, పీ4 అమలు
- గ్రామీణ పరిణామాలపై కేంద్రీకృత దృష్టి
- నీటి వినియోగం, పరిశ్రమల విస్తరణకు అవకాసాలు
- ఉచిత బస్సు, స్త్రీశక్తి పథకాల విజయోత్సవం.
- 2047 స్వర్ణాంధ్ర లక్ష్యంతో అగ్రరాష్ట్రం అవుదాం
- కొత్త కలెక్టర్లకు సీఎం శుభాకాంక్షలు: ప్రగతికి కొత్త బలం

## చివరి భూములకు సాగునీరు: ఏపీ అభివృద్ధి లక్ష్యం

- ఆయకట్టు నీటి సరఫరా పూర్తి
- రబీకి పక్కా నీటి ప్రణాళిక
- మెడికల్ కాలేజీలపై అసత్య ప్రచారాలు అడ్డుకోండి
- మా హయాంలోనే 1282 సీట్లు వచ్చాయి..
- త్వరలో లాజిస్టిక్స్ కార్పొరేషన్ ఏర్పాటు
- విద్య, పారిశ్రామిక రంగాలు కలిసిపోవాలి
- జల్ జీవన్ మిషన్ పూర్తి చేయాలి
- 45 రోజుల్లో ఆపార్ అప్డేట్
- డిజిటల్ ఆరోగ్య పథకం సంజీవని
- కలెక్టర్ల కాన్ఫరెన్సులో సీఎం చంద్రబాబు

## యూరియా తగ్గితే
# లాభాలే లాభాలు!

- బస్తాకు రూ.800.. రైతుకు నేరుగా రివార్డ్
- వాడకమే తగ్గించండి.. ఆరోగ్యాన్ని పెంచుకోండి
- క్యాన్సర్ హాట్‌స్పాట్ బలభద్రపురం.. విచారణకు ఆదేశం
- పశుసంపదకు పక్కా ప్లాన్
- ప్రతి నియోజకవర్గానికో యానిమల్ హాస్టల్
- ఆక్వా ఫార్మింగ్.. ట్రేస్ లేనిదే ట్రేడ్ కాదు!
- ఇల్లు లేదా స్థలం.. 100% కవర్ చేయాలి!
- సెంటు పట్టా వద్దంటే? ఎంఎస్ఈలకు చాన్స్!
- కలెక్టర్లకు క్లియర్ మిషన్.. జీఎస్డీపీని పైకి లేపండి
- ప్రాథమిక, పరిశ్రమలు, సేవల రంగాలపై సీఎం చంద్రబాబు సమీక్ష

## ఏపీ డ్వాక్రా..
## మహిళల ఆర్థిక విప్లవం

రూ.20,739 కోట్లు పొదుపుతో దేశంలో నంబర్ వన్

రుణాల ఎగవేత 0.02% మాత్రమేబీ బ్యాంకర్లు ముందంజ

డ్వాక్రా కోసం ప్రత్యేక ఎస్ఎల్‌బీసీ సమావేశాలు

875 మిల్లెట్ కేఫ్‌లు.. మహిళల వ్యాపార శక్తి

నమో డ్రోన్ దీదీ పథకం కింద..

440 మహిళా డ్రోన్ పయనాలు

డ్వాక్రా సేవలకు సీఎం ప్రత్యేక ప్రశంసలు

యువతకు కొత్త అవకాశాల వెలుగు

సెర్ప్ కార్యదర్శికి ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రశంసలు


## సంక్షేమం కాదు..
## సాధికారతకు మార్గం!

- హాస్టళ్లకు కొత్త రూపం..
- యువత ఉపాధి కోసం జాబ్ మేళాలు నిర్వహించండి
- విద్యా రుణాలపై వడ్డీ భారం తగ్గించే కొత్త విధానం
- ఐఐటీ, ఐఐఎం స్థాయిలో విద్యకు ప్రోత్సాహం
- సమాన అభివృద్ధికి సమగ్ర దృష్టి..
- ఉత్తరాంధ్ర, రాయలసీమలో పారిశ్రామిక రంగ అభివృద్ధికి వేగం
- అన్ని వర్గాల సంక్షేమమే లక్ష్యం
- అర్చకులు, వేద విద్యార్థులకు మద్దతు
- ఆరోగ్య రక్షణ.. ప్రతి కుటుంబానికి భరోసా
- విద్యుత్-వ్యవసాయానికి ఉచితం, పరిశ్రమలకు ప్రోత్సాహం
- సీ-వీడ్, బయో ఫ్యూయెల్, ఎంఎస్ఎంఈలతో ఆర్థిక విప్లవం
- తొలిరోజు కలెక్టర్ల కాన్ఫరెన్సులో సీఎం చంద్రబాబు

## మానవీయ కోణంలో పని చేయండి..

# క్షేత్ర స్థాయిలో పర్యటించండి



- **డబుల్ ఇంజన్ సర్కార్ నేతృత్వంలో సంస్కరణల వేగం**
- **ప్రజల విశ్వాసానికి.. అంకితభావంతో సేవ**
- **డబుల్ డిజిట్ వృద్ధికి సమగ్ర కార్యాచరణ**
- **నిష్పక్షపాత, తిట్టుబాటు చర్యలతో భూ వివాద నివారణ**
- **సమగ్ర ప్రచారంతో అవగాహన పెంపు**
- **సంక్షేమ-అభివృద్ధి పథకాల విజయం: సూపర్ సిక్స్, పీ4 అమలు**
- **గ్రామీణ పరిణామాలపై కేంద్రీకృత దృష్టి**
- **నీటి వినియోగం, పరిశ్రమల విస్తరణకు అవకాసాలు**
- **ఉచిత బస్సు, స్త్రీశక్తి పథకాల విజయోత్సవం.**
- **2047 స్వర్ణాంధ్ర లక్ష్యంతో అగ్రరాష్ట్రం అవుదాం**
- **కొత్త కలెక్టర్లకు సీఎం శుభాకాంక్షలు ప్రగతికి కొత్త బలం**

**అమరావతి, సెప్టెంబర్ 15(ఎల్లో సింగం):**
"కలెక్టర్లు, అధికారులు మానవీయ కోణంలో ఆలోచించి నిర్ణయాలు తీసుకోవాలి. ఆఫీసులో కూర్చొని పేపర్ మీద చూస్తే అంతా చక్కగా ఉంటుంది.. సవ్యంగానే కన్పిస్తుంది. క్షేత్ర స్థాయిలో పర్యటించాలి. వాస్తవాలు గ్రహించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కలెక్టర్లకు దిశా నిర్దేశం చేశారు. సచివాలయంలోని ఐదో బ్లాకులో సోమవారం సీఎం చంద్రబాబు అధ్యక్షతన రెండు రోజుల కలెక్టర్ల కాన్ఫరెన్స్ ప్రారంభం అయింది. తొలి రోజున వివిధ అంశాలపై చర్చించారు. జిల్లాల్లో ప్రగతి, సంక్షేమ-అభివృద్ధి కార్యక్రమాల అమలుపై సమీక్షించడంతో పాటు... కేటగిరీల వారీగా శాఖలపై సీఎం సమీక్షించారు. లాజిస్టిక్స్, ఇన్ఫ్రా, స్వచ్ఛాంధ్ర, సర్కులర్ ఎకానమీ వంటి అంశాలపై చర్చించారు. సూపర్ సిక్స్, పీ4 అమలు వంటి అంశాల అమలు ఏ విధంగా జరుగుతున్నాయోననే అంశాన్ని కలెక్టర్లకు వివరించారు. నిర్దేశించుకున్న లక్ష్యాలకు అనుగుణంగా పని చేయాలని, అలాగే జీఎస్డీపీ గ్రోత్ వంటి అంశాలపై సీఎం దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ..."కొత్తగా నియమితులైన కలెక్టర్లకు ప్రజలు, క్యాబినెట్ తరపున శుభాభినందనలు. కలెక్టర్లు తమను తాము నిరూపించుకోవాల్సిన అవసరం ఉంది. ప్రధాని, సీఎం తర్వాత కలెక్టర్లే అత్యంత కీలకమైన వ్యక్తులు. జిల్లా రూపు రేఖల్ని మార్చటంలో వారిదే ప్రధాన బాధ్యత. ప్రభుత్వం రూపొందించిన విధానాలను సక్రమంగా అమలు చేసేది కలెక్టర్లే. సీఎస్, డీజీపీల నుంచి క్షేత్రస్థాయి వరకూ సరైన వ్యక్తి సరైన చోట ఉండాలనే లక్ష్యంతో నియమాకాలు చేశాం. అన్ని కోణాల్లో ఆలోచించి ఎమ్మెల్యేల అభ్యర్థుల ఎంపిక, కేబినెట్ కూర్పు చేశాం. అదే తరహాలో సమర్థులైన వారి కోసం కలెక్టర్ల పోస్టింగులు చేపట్టాం. దీనికి అనుగుణంగా పని చేయాలి. మంచి పేరు తెచ్చుకునేలా కలెక్టర్లు పని చేయాలి. పని తీరు చక్కగా ఉన్నవాళ్లను నేను ఎప్పుడూ మార్చలేదు. ప్రభుత్వం అందించే సేవలన్నిటిలోనూ సంతృప్త స్థాయే కొలమానం అవుతుంది. సంక్షేమ-అభివృద్ధి కార్యక్రమాలకు ఎంతటి ప్రాధాన్యం ఇస్తారో... శాంతి భద్రతల విషయంలో కూడా అంతే ప్రాధాన్యత ఇవ్వాలి. ఇక్కడ పని చేసిన అధికారులు ఆర్బీఐ లాంటి సంస్థలకు వెళ్లారు. నేను అధికారులకు పూర్తిగా సపోర్ట్ అందిస్తాను. కానీ విఫలమైతే మాత్రం కఠినంగానే నిర్ణయాలు తీసుకుంటా. కలెక్టర్ల సదస్సు కొత్త ట్రెండ్‌ను సృష్టించాలని కోరుతున్నాను." అని సీఎం చెప్పారు.

### ప్రజల నమ్మకాన్ని నిలబెట్టే బాధ్యత మాది... మీది

"ఆర్థిక అసమానతలు తగ్గించేందుకు అభివృద్ధితో పాటు సంక్షేమాన్ని అమలు చేస్తున్నాం. అందరినీ సాధికారిత దిశగా నడిపిస్తామని చెప్పిన హామీని విశ్వసించే ఎన్డీఏ కూటమికి 94 శాతం స్ట్రైక్ రేట్ ఇచ్చారు. సంపద సృష్టించి ఆదాయాన్ని పెంచి సంక్షేమం అమలు చేస్తామని చెప్పాం. కలెక్టర్లు, అధికారులు ప్రభుత్వ లక్ష్యాలకు అనుగుణంగా పని చేయాలి. చెప్పినట్టుగా సూపర్ సిక్స్‌ను సక్సెస్ చేశాం. దేశంలోనే అతిపెద్ద సంక్షేమ పథకం పెన్షన్లు. 64 లక్షల మంది లబ్ధిదారులకు పెన్షన్ ఇస్తున్నాం. తల్లికి వందనం ద్వారా చదువుకునే ప్రతి విద్యార్థికి ఆర్థిక సాయం చేస్తున్నాం. విద్యార్థులు క్రమం తప్పకుండా పాఠశాలలకు వెళ్లే పరిస్థితులు వచ్చాయి. ఉచిత బస్సు అమలు చేయలేమని కొందరు విమర్శించారు. కానీ స్త్రీశక్తి పథకం సక్సెస్ అయింది. 50 శాతం మహిళల్ని వంటింటికే పరిమితం చేస్తే వారి శక్తియుక్తులు వృధా అవుతున్నాయి. రాష్ట్రాభివృద్ధికి మహిళా శక్తి కీలకం. ఉచిత బస్సు ప్రయాణం-స్త్రీశక్తి పథకం ఆర్థిక వ్యవస్థలో చాలా మార్పు తెస్తుంది. పథకం అమలు తర్వాత 90 శాతం మేర ఆర్టీసీలో ఆక్యుపెన్సీ పెరిగింది. ఆర్టీసీ అధికారులు, సిబ్బందికి అభినందనలు తెలుపుతున్నా. దీపం2 పథకం ద్వారా ఏడాదికి ఉచితంగా 3 సిలిండర్లు ఇస్తున్నాం. అన్నదాత సుఖీభవ ద్వారా మొదటి విడతలో రూ.7 వేలు ఇచ్చాం. ఆటో డ్రైవర్లకు కూడా రూ.15 వేలను అక్టోబరు 1 తేదీన ఇస్తాం. సమాజంలోని అన్ని వర్గాలకూ అవకాశాలు రావాలి... ప్రతిఫలాలు అందాలి. గతంలో గడ్డు పరిస్థితుల్లో ఉన్న రాయలసీమ... ఇప్పుడు కోనసీమతో సమానంగా ఉంది. రాయలసీమలో డ్రిప్ ఇరిగేషన్ లాంటి విధానాలతో సమర్ధనీటి నిర్వహణ ద్వారా మంచి ఫలితాలు సాధించాం. పట్టిసీమతో డెల్టాలో వాడే కృష్ణానీటిని పొదుపు చేసి శ్రీశైలం ద్వారా రాయలసీమకు నీళ్లు ఇవ్వగలిగాం. ప్రస్తుతం హంద్రీనీవా ప్రధాన కాలువను 100 రోజుల్లో పూర్తి చేసి కుప్పం వరకూ కృష్ణా నీళ్లు తీసుకెళ్లాం. గోదావరిలో వేలాది టీఎంసీల నీళ్లు సముద్రంలోకి వృధాగా పోతున్నాయి. సమర్ధ నీటి నిర్వహణతో రిజర్వాయర్లు నింపాం. వాణిజ్య పంటల విషయంలోనూ సరైన సమయానికి నిర్ణయాలు తీసుకుని లాభం వచ్చేలా చేయాలి." అని సీఎం వివరించారు.

### జీఎస్టీ సంస్కరణలపై క్షేత్రస్థాయి ప్రచారం

"వారసత్వంగా వచ్చిన ఆస్తులను వివాదాలను సృష్టించి కాజేసే పరిస్థితి నుంచి మార్చాలి. గతంలో భూ వివాదాలను సృష్టించారు. రెవెన్యూ వ్యవస్థను చిన్నాభిన్నం చేశారు. దీన్ని సరి చేయాలి. రిజిస్ట్రేషన్ పత్రాలను ట్యాంపర్ చేయకుండా ఉండేలా రూపొందించే విధానం ఉండాలి. ఇక జీఎస్టీ రెండో దశ సంస్కరణల ఫలాలు ప్రజలందరికీ అందేలా కలెక్టర్లు చర్యలు తీసుకోవాలి. దీనిపై ఒక నెలపాటు ప్రచార కార్యక్రమాన్ని నిర్వహిస్తాం. దేశంలోనే అతితక్కువ లాజిస్టిక్స్ వ్యయం ఏపీలో ఉండాలి. జాతీయ, రాష్ట్ర రహదారులపై గుంతలు ఉండటానికి వీల్లేదు. మానవ వనరుల నైపుణ్యంపై కూడా దృష్టి సాధించాలి. స్వచ్ఛభారత్, సర్క్యులర్ ఎకానమీ కూడా మనకు కీలకం అవుతుంది. కాలుష్య రహిత పర్యావరణం ఉండాలి. ఐటీ సేవల్లో రాష్ట్రం మరింత అభివృద్ధి సాధించాలి. ఆదాయార్జన శాఖలు మరింత సమర్ధవంతంగా పని చేయాలి. హెల్తీ, వెల్తీ, హ్యాపీతో పాటు ఈజ్ ఆఫ్ లివింగ్ ముఖ్యమైన అంశం కావాలి." అని చంద్రబాబు చెప్పారు.

### విజన్ డాక్యుమెంటే... భగవద్గీత, ఖురాన్, బైబిల్

"డబుల్ ఇంజన్ సర్కార్- డబుల్ డిజిట్ గ్రోత్ ఉండాలన్న లక్ష్యంతోనే పని చేస్తున్నాం. 2047 వరకూ 15 శాతం వృద్ధి రేటు సాధించాలన్న లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పని చేస్తోంది. ప్రస్తుతం వృద్ధిరేటు 10.5 శాతం ఉంది. ఈ ఏడాది తలసరి ఆదాయాన్ని రూ.3.47 లక్షలకు తీసుకెళ్లాలని ప్రయత్నిస్తున్నాం. 2029 నాటికి రూ.29 లక్షల జీఎస్డీపీ లక్ష్యం. అప్పటికి రూ.4.67 లక్షల తలసరి ఆదాయం లక్ష్యంగా మనం పని చేయాలి. భారత్ నెంబర్ 1 కావాలన్న ఆకాంక్షతోనే ప్రధాని మోదీ పని చేస్తున్నారు. భారత ఆర్థిక వ్యవస్థ 11వ స్థానం నుంచి 4 స్థానానికి చేరుకుంది. మరో 22 ఏళ్లలో స్వాతంత్ర్యం వచ్చి వందేళ్లు పూర్తి అవుతుంది. ఆ సమయానికి భారత్ కూడా అగ్రస్థానానికి చేరుకుంటుంది. కేంద్రం 2047 వికసిత్ భారత్ ప్రణాళిక తయారు చేస్తే... ఏపీ 2047 స్వర్ణాంధ్ర విజన్ రూపొందించింది. ఇది అధికారులందరికీ భగవద్గీత, బైబిల్, ఖురాన్ కావాలి. భారత్ అభివృద్ధికి తోడుగా ఆంధ్రప్రదేశ్ కూడా అగ్రస్థానానికి ఎదగాలి." అని ముఖ్యమంత్రి ఆకాంక్షించారు. కలెక్టర్ల సమావేశంలో మంత్రులు, సీఎస్ సహా వివిధ శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.



# ఏపీ డ్వాక్రా.. మహిళల ఆర్థిక విప్లవం

- ◆ రూ.20,739 కోట్లు పొదుపుతో దేశంలో నంబర్ వన్
- ◆ రుణాల ఎగవేత 0.02% మాత్రమేబీ బ్యాంకర్లు ముందంజ
- ◆ డ్వాక్రా కోసం ప్రత్యేక ఎస్ఎల్‌బీసీ సమావేశాలు
- ◆ 875 మిల్లెట్ కేఫ్‌లు.. మహిళల వ్యాపార శక్తి
- ◆ నమో డ్రోన్ దీదీ పథకం కింద.. 440 మహిళా డ్రోన్ పయనాలు
- ◆ డ్వాక్రా సేవలకు సీఎం ప్రత్యేక ప్రశంసలు
- ◆ యువతకు కొత్త అవకాశాల వెలుగు



**అమరావతి, సెప్టెంబర్ 15(ఎల్లో సింగం):** రాష్ట్రంలోని డ్వాక్రా సంఘాలు, పొదుపు సంఘాలు బ్యాంకుల్లో రూ. 20,739 కోట్లు పొదుపు చేశారని, దేశంలోనే ఏపీ మొదటి స్థానంలో ఉందని సెర్ప్ కార్యదర్శి వి కరుణ తెలిపారు. సచివాలయంలో జరిగిన కలెక్టర్ల సదస్సులో ఆమె సెర్ప్ కార్యకలాపాలపై ప్రజంటేషన్ ఇచ్చారు. డ్వాక్రా సంఘాలు రుణాలు పొందేలా జిల్లా కలెక్టర్లు దృష్టి సారించాలని కోరారు. డ్వాక్రా సంఘాల్లో రుణాల ఎగవేత శాతం కేవలం 0.02 శాతం మాత్రమే ఉందని, కాబట్టి ఈ సంఘాలకు రుణాలు ఇవ్వడానికి బ్యాంకర్లు సైతం వెనుకాడటం లేదని, బ్యాంకర్లు ఎంతో సంతోషంగా రుణాలిచ్చేందుకు ముందుకు వస్తున్నారన్నారు. ఇటీవలే డ్వాక్రా సంఘాల కోసమే ప్రత్యేకంగా స్టేట్ లెవల్ బ్యాంకర్ల సమావేశం నిర్వహించామన్నారు. ప్రస్తుతం రూ. 40,424 కోట్లతో స్త్రీనిధి, ఉన్నతి బ్యాంకు లింకేజీ కల్పించామన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో 89 లక్షలమంది మహిళలు స్వయం సహాయక సంఘాల్లో సభ్యులుగా ఉన్నారని, మొత్తం 8.32 లక్షల డ్వాక్రా సంఘాలున్నాయని వెల్లడించారు. పొదుపు సంఘాలు తీసుకుంటున్న రుణాల్లో 74 శాతం సంపద సృష్టి, 13శాతం ఉత్పాదక రుణాలు, 13 శాతం వినియోగానికి వాడుతున్నట్టు తెలిపారు. డ్వాక్రా సంఘాల పనితీరుపై జిల్లా కలెక్టర్లు ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. ఈ విషయంలో అనకాపల్లి జిల్లా కలెక్టర్ పనితీరు ఆదర్శప్రాయంగా ఉందన్నారు. ఈ ఏడాది యువతకు అత్యంత ప్రాధాన్యమిస్తున్నారని తెలిపారు. మూడు నాలుగు సంఘాల్లో కనీసం ఒక యువతి అయినా సభ్యురాలిగా ఉండేలా చూస్తున్నామని తెలిపారు.

**పాడిరంగంపట్ల మహిళల ఆసక్తి**

రాష్ట్రంలోని పొదుపు సంఘాల్లోని మహిళలు ఎక్కువగా పాడి పరిశ్రమపట్ల ఎక్కువ ఆసక్తి ప్రదర్శిస్తున్నారని చెప్పారు. 6,84,876 పాడి జీవాల కొరకు రుణాలు కావాలని కోరుతున్నారని, ఈ రుణాల విలువ రూ. 8,989 కోట్లు ఉందన్నారు. వీటిలో ఇప్పటికే 3,39,820మందికి రూ. 4,415 కోట్లు రుణాలు అందించామన్నారు. మిగిలిన రుణాలు కూడా త్వరితగితన పొందేలా జిల్లా కలెక్టర్లు చొరవ చూపాలన్నారు.

**పొదుపు సంఘాలతో మిల్లెట్ కేఫ్‌లు**

పొదుపు సంఘాల్లోని మహిళలు పారిశ్రామికవేత్తలుగా రాణించడానికి చొరవ చూపుతున్నారని చెప్పారు. ఇప్పటికే 3 వేలమంది పొదుపు సంఘాల మహిళలు ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలుగా మారడానికి ఆసక్తి ప్రదర్శిస్తున్నారన్నారు. రాష్ట్రంలో ఈ సంఘాలతో మిల్లెట్ కేఫ్‌లు ఏర్పాటు చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. మొత్తం 875 మిల్లెట్ కేఫ్‌లు ఏర్పాటు చేయాలన్నది లక్ష్యమని.. ఇప్పటికే పైలెట్ ప్రాజెక్టు 12 జిల్లాల్లో 200 యూనిట్లు ఏర్పాటు చేశామని, ఇవి విజయవంతంగా నడుస్తున్నాయని వెల్లడించారు. అలాగే బాంబూ మిషన్ ప్రాజెక్టు కింద మహిళలు వెదురు సాగుకు ప్రోత్సహిస్తున్నామన్నారు.

**440 నమో డ్రోన్ దీదీలు**

నమో డ్రోన్ దీదీ పథకం కింద రాష్ట్రంలో 440మంది మహిళలను మహిళా డ్రోన్ ఆపరేటర్లుగా చేయాలన్నది లక్ష్యంగా పెట్టుకున్నామని, ఇప్పటికే ఈ పథకం కింద 88మందిని డ్రోన్ ఆపరేటర్లుగా మార్చామన్నారు. అలాగే 100 ఎగ్ కార్ట్ దీదీలు ఏర్పాటు చేయాలన్నదే లక్ష్యమని, ఇప్పటికే 250 మహిళలు ఈ పథకం కింద ఎగ్ కార్ట్‌లు ఏర్పాటు చేసుకున్నారని, 5వేల మంది మహిళా పారిశ్రామికవేత్తలతో ఈజీమార్ట్‌లు కూడా ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు.

**సీఎం ప్రశంసలు**

డ్వాక్రా సంఘాలు, పొదుపు సంఘాల పనితీరు పట్ల ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సంతృప్తి వ్యక్తం చేశారు. డ్వాక్రాలకు వారి పొదుపు సొమ్ము, రుణాల వివరాలు తదితర అన్ని సమస్యల గురించి తెలుసుకోవడానికి ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ వినియోగించడంపై ఆయన అభినందించారు. సెర్ప్ కార్యదర్శి వి కరుణను ఆయన ప్రత్యేకంగా అభినందించారు. కరుణకు ఏ బాధ్యత అప్పజెప్పినా ఎంతో బాధ్యతతో చేస్తారని, పొదుపు సంఘాలను సమర్థవంతంగా పనిచేయించడంలో ఆమె ఎంతో చొరవ చూపించారని అభినందించారు.

# చివరి భూములకు సాగునీరు.. ఏపీ అభివృద్ధి లక్ష్యం

- ● ఆయకట్టు నీటి సరఫరా పూర్తి
- ● రబీకి పక్కా నీటి ప్రణాళిక
- ● మెడికల్ కాలేజీలపై అసత్య ప్రచారాలు అడ్డుకోండి
- ● మా హయాంలోనే 1282 సీట్లు వచ్చాయి..
- ● త్వరలో లాజిస్టిక్స్ కార్పొరేషన్ ఏర్పాటు
- ● విద్య, పారిశ్రామిక రంగాలు కలసిపోవాలి
- ● జల్ జీవన్ మిషన్ పూర్తి చేయాలి
- ● 45 రోజుల్లో ఆపార్ అప్డేట్
- ● డిజిటల్ ఆరోగ్య పథకం సంజీవని
- ● కలెక్టర్ల కాన్ఫరెన్సులో సీఎం చంద్రబాబు

**అమరావతి, సెప్టెంబర్ 15(ఎల్లో సింగం):** రాష్ట్రంలో చేపట్టిన నీటి భద్రత చర్యలవల్ల ఈ ఏడాది చివరి ఆయకట్టు భూములకు నీరివ్వడం సంతృప్తి కలిగించిందని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. లాజిస్టిక్స్, విద్యుత్, మున్సిపల్, పంచాయితీల్లో రోడ్లు, మౌలిక సదుపాయాల కల్పన, ఇరిగేషన్ రంగాలు, విద్య, వైద్యం, స్త్రీశిశు సంక్షేమ రంగాలపై కలెక్టర్ల సమావేశంలో చర్చించారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ... "మేజర్, మైనర్ ఇరిగేషన్ ప్రాజెక్టులు, చెరువుల్లో వందశాతం నీటిని నింపాలి. నీటి భద్రత విషయంలో అన్ని చర్యలూ తీసుకున్నాం. ఇరిగేషన్ శాఖ అధికారులను అభినందిస్తున్నా. జూన్‌లోనే నారుమళ్లకు నీళ్లు విడుదల చేశాం. రబీకి కూడా ప్రణాళిక ప్రకారం నీరిస్తాం. అంతిమంగా ప్రతీ ఎకరాకూ నీరివ్వాలన్నదే మన లక్ష్యం. మైక్రో ఇరిగేషన్ పైనా దృష్టి పెట్టాలి. నీటిని సంరక్షించే చెక్ డ్యామ్‌లను కూడా తనిఖీ చేసి పునరుద్ధరించాలి. వర్షపు నీరు రీఛార్జి అయ్యేందుకు అవసరమైన అన్ని చర్యలూ తీసుకోవాలి. గత పాలకుల నిర్వాకం కారణంగా జల్ జీవన్ మిషన్ ప్రాజెక్టు దెబ్బతింది. జల్ జీవన్ మిషన్ కార్యక్రమాన్ని గడువులోగా పూర్తిస్థాయిలో పూర్తి చేయాలని కలెక్టర్లకు సూచిస్తున్నా. జల్ జీవన్ మిషన్ ద్వారా అందరికీ తాగునీరు ఇచ్చేలా చర్యలు చేపడుతున్నాం. గోతులు లేకుండా రహదారుల నిర్మాణం నిరంతరం జరగాలి" అని సీఎం పేర్కొన్నారు.

**లాజిస్టిక్స్ రంగమే గ్రోత్ ఇంజన్**

"రాష్ట్రాభివృద్ధిలో లాజిస్టిక్స్ రంగం చాలా కీలకమైన అంశం. పోర్టులు, ఎయిర్ పోర్టులు, రహదారుల సమర్థ నిర్వహణకు లాజిస్టిక్స్ కార్పొరేషన్ ఏర్పాటు చేస్తాం. గ్రామీణ ప్రాంతాల కనెక్టివిటీ పెరగాల్సిన అవసరం ఉంది. ఏపీలో రూ. 1.04 లక్షల కోట్ల విలువైన జాతీయ రహదారుల ప్రాజెక్టులు వేగంగా పూర్తయ్యేలా చూడాలి. రైల్వేలకు సంబంధించి కూడా రూ. 1.02 లక్షల కోట్ల విలువైన ప్రాజెక్టులు వేగంగా పూర్తి కావాలి. రాష్ట్రంలో ప్రతీ 50 కిలోమీటర్లకు పోర్టు, ఫిషింగ్ హార్బర్లు నిర్మాణం చేస్తున్నాం.

ఎయిర్ పోర్టులు కూడా హబ్ అండ్ స్పోక్ విధానంలో అభివృద్ధి చేస్తున్నాం. లాజిస్టిక్స్ విషయంలో కలెక్టర్లు ఎక్కడా రాజీపడొద్దు. కొందరు ప్రొఫెషనల్ లిటిగెంట్స్ అభివృద్ధిని అడ్డుకునే ప్రయత్నం చేస్తున్నారు. కోర్టుల్లో కేసులు వేస్తూ అభివృద్ధి ముందుకు సాగకుండా ప్రయత్నాలు చేస్తున్నారు. పీపీపీ ప్రాజెక్టుల ద్వారా అభివృద్ధి ప్రాజెక్టులను జిల్లాల్లో చేపట్టాలి. భవిష్యత్తులో రూ. 3 లక్షల కోట్ల విలువైన పీపీపీ ప్రాజెక్టులు చేపట్టేలా కలెక్టర్లు ప్రణాళికలు చేయాలి. తిరుపతి బస్టాండ్‌ను ఆధునికంగా మార్చేందుకు పీపీపీ విధానంలో వెళ్తున్నాం. బస్టాండ్, రైల్వేస్టేషన్లను కనెక్ట్ చేసేలా ఈ ప్రాజెక్టు చేపట్టాలని భావిస్తున్నాం. కమర్షియల్ వయబిలిటీ ఉండేలా ఈ ప్రాజెక్టులు చేపట్టాలని నిర్ణయించాం. క్షేత్రస్థాయిలో చేపట్టే ప్రాజెక్టులవల్ల రాష్ట్రస్థాయిలో జీఎస్డీపీ అభివృద్ధికి కారణం అవుతాయి" అని సీఎం తెలిపారు.

**45 రోజుల్లో అపార్ అప్డేషన్ పూర్తి చేయండి**

"విద్యార్థులకు 10 ఏళ్ల క్రితం ఉండే అంశాలనే ఇంకా బోధిస్తుండటం సరికాదు. ప్రస్తుతం అవసరాలకు అనుగుణంగా పాఠ్యాంశాలు ఉండాలి. అప్పుడే విద్యార్థుల నైపుణ్యం పెరుగుతుంది. 2019 వరకూ విద్యారంగంలోని అన్ని ప్రమాణాలు అత్యున్నత స్థాయిలో ఉన్నాయి. ఆ తర్వాత అన్నీ దిగువకు పడిపోయిన పరిస్థితి. దానికి కారణాలు ఏంటన్నది అధ్యయనం చేయండి. ఆర్టీజీఎస్ ద్వారా టెక్నాలజీ ఆడిటింగ్ జరగాలి. అపార్ ఐడీ ద్వారా విద్యార్థుల సమాచారాన్ని కేంద్రం ట్రాక్ చేస్తోంది. ఆ సమాచారం ఆధారంగానే మన డేటా కూడా అప్డేట్ కావాలి. 45 రోజుల్లో ఆపార్ ఐడీ అప్డేషన్ జరగాలి.

వచ్చే కలెక్టర్ల కాన్ఫరెన్సు నుంచి ఇక అంతా రియల్ టైమ్ సమాచారమే. విద్యారంగం- పారిశ్రామిక రంగం కలసి పని చేయాలి. అందుకే రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ ఏర్పాటు చేస్తున్నాం. నైపుణ్యాలు పెంచుకునేలా యువతను ప్రోత్సహించాలి. అంగన్‌వాడీల నుంచే విద్యార్థుల్లో లోపాలను సరిదిద్దే ప్రయత్నం చేస్తున్నాం. ఉన్నత విద్య కోసం కేంద్ర ప్రభుత్వం గ్యారెంటీ లేకుండా రుణమిస్తోంది. దీనిని వినియోగించుకుని విద్యార్థులకు బాసటగా నిలిచేలా ఓ పథకాన్ని ప్రారంభిస్తాం. జిల్లాల్లో ఎప్పటికప్పుడు జాబ్ మేళాల ద్వారా ఉద్యోగాలు కల్పించే ప్రయత్నం చేయాలి. 4.5 లక్షలమంది ప్రస్తుతం ఏపీలో వర్క్ ఫ్రమ్ హోం చేస్తున్నారు. రాష్ట్రంలో కోవర్కింగ్ స్పేస్‌లు కూడా పెడితే మరో 5 లక్షల మందికి ఉద్యోగాలు కల్పించొచ్చు. రాష్ట్రంలో అందరికీ ఉద్యోగాలు కల్పించేలా కార్యాచరణ ఉండాలి" అని చంద్రబాబు సూచించారు.

**మా హయాంలోనే ఎక్కువ మెడికల్ సీట్లు**

"పీపీపీ విధానంలో చేపట్టే మెడికల్ కాలేజీల్లో ప్రభుత్వ విధానాలే కొనసాగుతాయి. నేను ముఖ్యమంత్రిగా 1282 మెడికల్ సీట్లు తేగలిగాను. గతంలో జిల్లాకు ఓ వైద్య కళాశాల పెట్టాం. పాఠశాలలు, జూనియర్ కాలేజీలు, రెవెన్యూ డివిజన్‌కు ఇంజనీరింగ్ కాలేజీలు పెట్టాం. 10 మెడికల్ కాలేజీలకు రూ. 4950 కోట్లు ఖర్చవుతుంది. కేవలం 5 శాతం నిధులు మాత్రమే గత పాలకులు ఖర్చు పెట్టారు. ఇప్పుడు ఆ కాలేజీల నిర్మాణం కోసం మరో రూ. 4 వేల కోట్లవరకూ అవసరం అవుతాయి. పీపీపీ ద్వారా వైద్య చికిత్సల నాణ్యత పెరుగుతుంది. సీట్లు పెరుగుతాయి. దీన్ని కొందరు రాజకీయం చేసే ప్రయత్నం చేస్తున్నారు. ప్రజాప్రయోజనం కోసం పీపీపీలే ఉత్తమ విధానం. సాంకేతిక విధానం ద్వారా రియల్ టైమ్‌లో ఆరోగ్య పర్యవేక్షణ జరిగేలా కార్యాచరణ చేపడతాం. తురకపాలెంలాంటి ఘటనలు రాకుండా చూసుకోవాల్సిన బాధ్యత కలెక్టర్లపై ఉంది. ఎక్కడా నీటి కాలుష్యం జరగడానికి వీల్లేకుండా ముందస్తు చర్యలు తీసుకోండి. డిజిటల్ హెల్త్ రికార్డులతోపాటు సంజీవని ప్రాజెక్టు చేపడుతున్నాం. మొదట చిత్తూరు జిల్లాలో, ఆ తర్వాత రాష్ట్రం మొత్తం అమలు చేసేలా కార్యాచరణ. ప్రివెంటివ్, క్యూరేటివ్ అన్న అంశాల ఆధారంగా సంజీవని ప్రాజెక్టు చేపట్టాం" అని ముఖ్యమంత్రి వెల్లడిరచారు.

# సంక్షేమం కాదు.. సాధికారతకు మార్గం!





- **హాస్టళ్లకు కొత్త రూపం.. నిర్మాణం, మరమ్మతుల కోసం తగిన నిధుల ఖర్చు**
- **యువత ఉపాధి కోసం జాబ్ మేళాలు నిర్వహించండి**
- **విద్యా రుణాలపై వడ్డీ భారం తగ్గించే కొత్త విధానం**
- **ఐఐటీ, ఐఐఎం స్థాయిలో విద్యకు ప్రోత్సాహం**
- **సమాన అభివృద్ధికి సమగ్ర దృష్టి..**
- **ఉత్తరాంధ్ర, రాయలసీమలో పారిశ్రామిక రంగ అభివృద్ధికి వేగం**
- **టూరిజం సర్క్యూట్లు, ఎయిర్ పోర్ట్లు, పోర్టులపై వేగవంతమైన చర్యలు**
- **అన్ని వర్గాల సంక్షేమమే లక్ష్యం**
- **అర్చకులు, వేద విద్యార్థులకు మద్దతు**
- **ఆరోగ్య రక్షణ.. ప్రతి కుటుంబానికి భరోసా**
- **విద్యుత్-వ్యవసాయానికి ఉచితం, పరిశ్రమలకు ప్రోత్సాహం**
- **సీ-వీడ్, బయో ఫ్యూయెల్, ఎంఎస్ఎంఈలతో ఆర్థిక విప్లవం**
- **తొలిరోజు కలెక్టర్ల కాన్ఫరెన్సులో సీఎం చంద్రబాబు**

**అమరావతి, సెప్టెంబర్ 15(ఎల్లో సింగం):** సంక్షేమం అంటే పేదలకు చేసే దానం కాదు... వారి అభివృద్ధికి, సాధికారతకు మార్గం అని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. ఆర్థిక అసమానతలు తగ్గించేందుకు అన్ని మార్గాలను వినియోగించుకుందామని చెప్పారు. శుక్రవారం రాష్ట్ర సచివాలయంలోని ఐదో బ్లాకులో జరిగిన తొలి రోజు కలెక్టర్ల కాన్ఫరెన్సులో భాగంగా ప్రభుత్వ ఫ్లాగ్ షిప్ ప్రోగ్రామ్‌లు, సూపర్ సిక్స్ పథకాల అమలు, డ్వాక్రా, మెప్మా గ్రూపుల పనితీరు వంటి అంశాలపై సీఎం చంద్రబాబు సమీక్షించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ..."ఆర్థికంగా ఇబ్బందులు ఉన్నా సంక్షేమానికి కూటమి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోంది. సంక్షేమం %-% అభివృద్ధి రంగాలకు సమతూకంగా నిధులు ఖర్చు చేస్తున్నాం. మూలధన వ్యయం కూడా చేస్తూ అభివృద్ధి దిశగా అడుగులు వేస్తున్నాం. ఇచ్చిన మాట ప్రకారం అన్నదాత సుఖీభవ పథకం, తల్లికి వందనం అందరికీ అందించాం. లబ్దిదారులకు సాయం అందే విషయంలో తలెత్తే చిన్నచిన్న లోటుపాట్లను కలెక్టర్లు సరిదిద్దాలి. మెగా డీఎస్సీ ద్వారా యువతకు 16,347 ఉద్యోగాలు వచ్చాయి. ఇప్పటికే 6 వేలకు పైగా పోలీసు విభాగంలో ఉద్యోగాలిచ్చాం. ప్రభుత్వ విభాగాల్లో ఖాళీలను గుర్తించి భర్తీ చేస్తాం. ఏజెన్సీ ప్రాంతాల్లో స్థానిక గిరిజన యువతకే ఉద్యోగాలు ఇచ్చేలా ఉన్న జీవో-3ను సుప్రీం కోర్టు రద్దు చేసింది. దీనిపై ఏం చేయాలనే అంశంపై ఆలోచన చేస్తున్నాం. అలాగే ప్రైవేటు రంగంలోనూ జాబ్స్ వచ్చేలా పెట్టుబడులు ఆకర్షిస్తున్నాం. జిల్లాల్లో యువతకు ఉద్యోగాలు వచ్చేలా జాబ్ మేళాలు ఏర్పాటు చేయాలి." అని ముఖ్యమంత్రి వివరించారు. ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం స్త్రీ శక్తి విజయవంతమైంది. ఈవీ బస్సులతో ఖర్చు తగ్గుతుంది. కమర్షియల్ కాంప్లెక్సుల నిర్మాణం, కార్గో ద్వారా ఆర్టీసీ ఆదాయం సమకూర్చుకోవచ్చు. ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పథకం ద్వారా ఏటా రూ.33 వేల కోట్ల వ్యయం చేస్తున్నాం. అక్టోబరు 1వ తేదీన 3 లక్షల మంది ఆటో డ్రైవర్లకు రూ.15 వేల ఆర్థిక సాయం చేస్తాం." అని చంద్రబాబు పేర్కొన్నారు.

### అన్ని వర్గాలకూ అండగా...

వడ్డెర్లకు క్వారీల్లో రిజర్వేషన్లు పెట్టడంతో పాటు సీనరేజీలో మినహాయింపు ఇస్తాం. ఇమామ్, మౌజన్లకు కూడా గౌరవవేతనం ఇస్తున్నాం. విజయవాడలో హజ్‌హౌస్ త్వరలోనే పూర్తి అవుతుంది. హజ్ యాత్రికులకు రూ.1 లక్ష ఆర్థిక సాయం చేస్తున్నాం. మసీదుల నిర్వహణకు నెలకు రూ.5 వేలు ఇచ్చే అంశాన్ని పరిశీలిస్తున్నాం. కన్యకాపరమేశ్వరి ఆత్మార్పణ దినాన్ని రాష్ట్ర కార్యక్రమంగా నిర్వహిస్తున్నాం. అన్ని దేవాలయ ట్రస్ట్ బోర్డుల్లోనూ బ్రాహ్మణులకు చోటు కల్పించాం. నిర్మాణ రంగంలో వర్కర్ల సంక్షేమం కోసం కూడా బోర్డు ఏర్పాటు చేస్తున్నాం. శాశ్వత కుల ధృవీకరణ పత్రం కూడా త్వరలోనే జారీ చేస్తున్నాం. అల్లూరి సీతారామరాజు పేరును భోగాపురం ఎయిర్ పోర్టుకు పెడతాం. కల్లుగీత కార్మికులకు మద్యం దుకాణాల్లో రిజర్వేషన్లు కల్పించాం. తోట చంద్రయ్య, అమర్నాథ్ గౌడ్, డ్రైవర్ సుబ్రహ్మణ్యం హత్యలపై విచారణకు ఆదేశించాం. మత్స్యకారుల సేవలో భాగంగా వేట నిషేధ సమయంలో రూ.20 వేలు ఇస్తున్నాం. ఎవరికీ అన్యాయం జరక్కుండా ఎస్సీ వర్గీకరణను కూడా విజయవంతంగా పూర్తి చేశాం. డ్రైవర్ల సాధికారిక సంస్థ ఏర్పాటు చేసే అంశం పరిశీలిస్తున్నాం. నాయీ బ్రాహ్మణులకు రూ.25 వేల చొప్పున వేతనం ఇస్తున్నాం. అర్చకులకు గౌరవ వేతనం రూ.15 వేలకు పెంచాం. వేద విద్యార్థులకు రూ.3 వేలు ఇస్తున్నాం. జర్నలిస్టులకు ఇళ్లస్థలాల కేటాయించే అంశంపై త్వరలోనే నిర్ణయం తీసుకుంటాం. అసంపూర్తిగా ఉన్న కాపు భవనాలను పూర్తి చేసేలా కార్యాచరణ చేస్తున్నాం. ఆర్థికంగా వెనుకబడిన వర్గాల వారిని ఆదుకునేందుకు కార్యాచరణ చేపట్టాం. రజకులకు దోబీ ఘాట్లు, షెడ్లు, ఇస్త్రీ చేయడానికి ఆధునిక మౌలిక వసతులు కల్పించాలి. 200 యూనిట్లు హ్యాండ్లూమ్‌కు, 500 యూనిట్లు పవర్ లూమ్స్ ఉన్నవారికి ఉచితంగా విద్యుత్ ఇస్తున్నాం." అని మఖ్యమంత్రి వివరించారు.

### విద్యార్థికి చేయూత-వైద్యానికి భరోసా


"పాఠశాలల్లో ఉన్న వసతులతో 10 తరగతిలో అత్యుత్తమ ఫలితాలు సాధించేలా చూడాలి. ఉన్నత విద్య చదువుకునే విద్యార్థులకు కేంద్రం నుంచి పావలా వడ్డీ కింద ఎంతైనా రుణం తీసుకునే అవకాశం ఉంది. ఆ వడ్డీ భారాన్ని రాష్ట్ర ప్రభుత్వం భరించేలా విధానాలను రూపొందించండి. సంక్షేమ హాస్టళ్లను కలెక్టర్లు తప్పని సరిగా సందర్శించాలి. విద్యార్థులకు ఇచ్చే ఆహారం, నీరు, వారికిచ్చే దుప్పట్లు, మౌలిక సదుపాయాలను మెరుగుపర్చాలి. అన్ని సంక్షేమ హాస్టళ్ల పునర్నిర్మాణానికి ఎంత వ్యయం అవుతుందో అంచనా వేయండి. అవసరమైతే రాత్రి పూట నిద్రచేసి అక్కడ పరిస్థితుల్ని మార్చండి. ఎస్సీ, ఎస్టీ, బీసీ హాస్టళ్లను మెరుగుపర్చేందుకు నిధులు కొరతలేదు. ఎస్సీ, ఎస్టీ హాస్టళ్లల్లో చదివే విద్యార్థులు ఐఐటీ, ఐఐఎం వంటి ప్రతిష్టాత్మక సంస్థల్లో సీట్లు సాధించేలా మరింత కృషి చేయాలి. ఇప్పటికే హాస్టళ్లల్లో చదువుకున్న విద్యార్థులు ప్రతిష్టాత్మక సంస్థల్లో సీట్లు సాధిస్తున్నారు. ఆ సంఖ్య మరింత పెరగాలి. ఆ దిశగా కలెక్టర్లు ఫోకస్ పెట్టాలి. గతంలో చాలా మంది అధికారులు ఏజెన్సీ ప్రాంతాల్లో పని చేసేందుకు ఉత్సాహం చూపేవారు. ఎస్ఆర్ శంకరన్ లాంటి వారు దానికి ప్రత్యక్ష ఉదాహరణ. శంకరన్ వంటి వారిని నేటి తరం కలెక్టర్లు ఆదర్శంగా తీసుకోవాలి. కలెక్టర్లు తమ టాలెంట్ తో కొత్త పంథాలో పాలన చేపట్టాలి. యూనివర్సల్ హెల్త్ సర్వీసుల కింద రూ.2.5 లక్షల భీమా రాష్ట్రంలో ప్రజలందరికీ వర్తిస్తుంది. జన ఔషధి కింద జనరిక్ మెడిసిన్స్ కూడా అందుబాటులోకి తీసుకువచ్చాం. 9 గంటల పాటు వ్యవసాయానికి ఉచిత విద్యుత్ ఇస్తున్నాం. పీ4 మరో గేమ్ చేంజర్ కార్యక్రమం. వాలంటరీగానే అంతా ముందుకు వస్తున్నారు. బలవంతం ఉండదు. పీ4, డ్వాక్రా, మెప్మాను ఇంటిగ్రేట్ చేసి ముందుకు వెళ్లండి. డ్వాక్రా, మెప్మా, పీ4 లాంటి కార్యక్రమాలతో ఇచ్చిన చేయూతతో ఏ మేరకు జీవన ప్రమాణాలు పెరిగాయో చూడాలి. రాష్ట్రంలోని అన్ని ప్రాంతాలు, వర్గాల్లో తలసరి ఆదాయం పెంచేందుకు కృషి చేయాలి." అని చంద్రబాబు వెల్లడించారు.

### ప్రాంతాల మధ్య పోటీ ఉండాలి... అభివృద్ధి పరుగులు పెట్టాలి

"అభివృద్ధిలో ఉత్తరాంధ్ర దూసుకెళ్తోంది. ఉత్తరాంధ్రతో రాయలసీమ పోటీ పడుతోంది. ఉత్తరాంధ్రలో ఆర్సెలార్ మిట్టల్, టీసీఎస్, గూగుల్ వంటి సంస్థలు వస్తున్నాయి. రాయలసీమలో లేపాక్షి నుంచి ఓర్వకల్లు వరకూ పెద్ద ఎత్తున పరిశ్రమలు వస్తాయి. శ్రీసిటీతో పాటు తిరుపతి కేంద్రంగానూ పరిశ్రమలు వస్తున్నాయి. టూరిజం సర్క్యూట్ల ఏర్పాటు ద్వారా ఆర్థిక ఎకోసిస్టం ఏర్పాటు అవుతుంది. ఎంఎస్ఎంఈలను కూడా ప్రోత్సహించేలా పాలసీలను తీసుకువచ్చాం. పోర్టులు, ఎయిర్ పోర్టులు కూడా వేగంగా పూర్తి చేసేందుకు చర్యలు తీసుకున్నాం. గ్రీన్ ట్యాక్స్‌ను కూడా రద్దు చేశాం. సీ-వీడ్ కల్చర్‌ను లాజికల్‌గా తీసుకెళ్తే పెద్దఎత్తున ఆర్థిక లబ్ది చేరే అవకాశం ఉంటుంది. బయోఫ్యూయెల్ సహా వివిధ రకాలుగా సీ-వీడ్ వినియోగం పెరిగింది. అవసరమైతే దాని కోసం ప్రత్యేక విభాగం ఏర్పాటు చేద్దాం." అని ముఖ్యమంత్రి చెప్పారు.

# యూరియా తగ్గితే లాభాలే లాభాలు!

- ❑ బస్తాకు రూ.800.. రైతుకు నేరుగా రివార్డ్
- ❑ వాడకమే తగ్గించండి.. ఆరోగ్యాన్ని పెంచుకోండి
- ❑ క్యాన్సర్ హాట్‌స్పాట్ బలభద్రపురం.. విచారణకు ఆదేశం
- ❑ పశుసంపదకు పక్కా ప్లాన్
- ❑ ప్రతి నియోజకవర్గానికో యానిమల్ హాస్టల్
- ❑ ఆక్వా ఫార్మింగ్.. ట్రేస్ లేనిదే ట్రేడ్ కాదు!
- ❑ ఇల్లు లేదా స్థలం.. 100% కవర్ చేయాలి!
- ❑ సెంటు పట్టా వద్దంటే? ఎంఎసీఈలకు చాన్స్!
- ❑ కలెక్టర్లకు క్లియర్ మిషన్.. జీఎస్డీపీని పైకి లేపండి
- ❑ కలెక్టర్ల సదస్సులో ప్రాథమిక, పరిశ్రమలు, సేవల రంగాలపై సీఎం చంద్రబాబు సమీక్ష








**అమరావతి, సెప్టెంబర్ 15(ఎల్లో సింగం):**
కలెక్టర్ల కాన్ఫరెన్స్ తొలిరోజు సమావేశంలో ప్రభుత్వం కొన్ని కీలక నిర్ణయాలు తీసుకుంది. రైతులు, యూరియా వినియోగం, ఆక్వా రైతులు, సెంటు పట్టా లబ్దిదారులకు సంబంధించిన కొన్ని ముఖ్యమైన నిర్ణయాలను సీఎం చంద్రబాబు తీసుకున్నారు. సోమవారం రాష్ట్ర సచివాలయంలోని ఐదో బ్లాకులో జరిగిన కలెక్టర్ల కాన్ఫరెన్సులో ప్రాథమిక, పరిశ్రమలు, సేవల రంగాలపై సీఎం చంద్రబాబు సమీక్షించారు. జీఎస్డీపీ పెంపునకు ఆయా రంగాల్లో అభివృద్ధి సాధించాలని సూచించారు. సమావేశంలో ప్రస్తావనకు వచ్చిన వివిధ అంశాలపై చర్చించారు. వ్యవసాయంపై చర్చ సందర్భంగా యూరియా సరఫరా గురించి ప్రస్తావనకు వచ్చింది. రాష్ట్రంలో యూరియా కొరత లేదని అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. క్షేత్రస్థాయిలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా మరింత పక్కా ప్రణాళికతో వెళ్లాలని సీఎం అధికారులకు, కలెక్టర్లకు సూచించారు. ఈ క్రమంలో యూరియా వినియోగం వల్ల ప్రజారోగ్యం దెబ్బతింటుందనే అంశం సదస్సులో చర్చకు వచ్చింది. యూరియా వినియోగం పెరిగితే.. క్యాన్సర్ వ్యాధి వచ్చే ప్రమాదం చాలా ఎక్కువగా ఉందని చంద్రబాబు ఆందోళన వ్యక్తం చేశారు. యూరియా వినియోగం ఎక్కువైతే... ప్రమాదం ఏ స్థాయిలో ఉంటుందోననడానికి పంజాబ్ రాష్ట్రం ఓ కేస్ స్టడీ అని సీఎం చెప్పారు. ప్రస్తుతం రాష్ట్రం క్యాన్సర్ కేసుల్లో టాప్-5లో ఉందని... యూరియా వినియోగం మరింతగా పెరిగితే.. టాప్-1కు వెళ్లిపోతుందని చంద్రబాబు అన్నారు. ఈ క్రమంలో యూరియా వాడకం తగ్గించే అంశంపై రైతుల్లో అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని చంద్రబాబు సూచించారు. ఇదే సందర్భంలో యూరియా వినియోగం తగ్గించిన రైతులకు ప్రొత్సహకాలిచ్చే విధానం తీసుకురావాలని చంద్రబాబు సూచించారు. యూరియా వినియోగం తగ్గిస్తే... పీఎం ప్రణామ్ కింద బస్తాకు రూ. 800ను ప్రొత్సాహకంగా కేంద్రం రాష్ట్ర ప్రభుత్వానికి ఇస్తుంది కానీ... రైతులకు ఇవ్వడం లేదని అధికారులు వివరించారు. దీనిపై స్పందించిన సీఎం ఆ డబ్బులను రాష్ట్ర ప్రభుత్వం తీసుకోవడం కంటే... రైతులకు ఇవ్వడం ముఖ్యమన్నారు. రాష్ట్రానికి వచ్చే సబ్సిడీని రైతులకే ఇవ్వాలని చంద్రబాబు సూచించారు. దీనికి సంబంధించిన విధి విధానాలను త్వరలో రూపొందించాలని ముఖ్యమంత్రి ఆదేశించారు.

## బలభద్రపురంపై అధ్యయనం చేయండి

బలభద్రపురంలో క్యాన్సర్ కేసుల నమోదు అవుతున్న అంశాన్ని మంత్రి నాదెండ్ల ప్రస్తావించారు. ఆ గ్రామంలో ఎరువులు, యూరియా వినియోగం కూడా ఎక్కువగా ఉందనే రీతిలో అధికారులు చెబుతున్నారని మంత్రి పేర్కొన్నారు. దీనిపై ముఖ్యమంత్రి స్పందించారు. బలభద్రపురంలో క్యాన్సర్ కేసుల నమోదు కావడంపై అధ్యయనం చేయాలని ఆదేశించారు. ఎరువులు, పురుగుమందుల వినియోగం వల్లే ఈ పరిస్థితి వచ్చిందా..? అనే అంశాన్ని కూడా పరిశీలించాలని సీఎం సూచించారు. రసాయన ఎరువుల కారణంగా మన మిరపను చైనా తిరస్కరించిందని, ప్రజలు తినే వెరైటీలనే పండించేలా రైతుల్లో అవగాహన కల్పించాలని ముఖ్యమంత్రి చెప్పారు. డిమాండ్, సప్లైకి అనుగుణంగా పంటలు పండించేలా రైతులను చైతన్య పరచటంలో కలెక్టర్లు కీలకంగా వ్యవహరించాలని ఆదేశించారు. ఉద్యాన ఉత్పత్తులు, ఎగుమతుల విషయంలో క్లస్టర్ అప్రోచ్ ఉండాలని చెప్పారు. కోనసీమ కంటే అనంతపురం తలసరి ఆదాయం, జీఎస్డీపీ ఎక్కువ ఉందని గుర్తు చేశారు. వివిధ వాణిజ్య, ఉద్యాన పంటల కారణంగా ఆయా జిల్లాల్లో పరిస్థితి మారుతుందని వివరించారు. ఆయిల్ పామ్ తోటల సాగు ఉమ్మడి గోదావరి జిల్లాలకు గేమ్ ఛేంజర్‌గా మారిందని చెప్పారు. ఇక ఏజెన్సీలో కాఫీ కంటే మిరియాలు ఎక్కువ ఆదాయం తెచ్చిపెడుతున్నాయని పేర్కొన్నారు. అంతర్జాతీయంగా వస్తున్న సమస్యలతో కొన్ని పంటలపై ప్రభావం పడుతోందని అన్నారు. హెచ్డీ బర్లీ పొగాకు 20 మిలియన్ కేజీలు కొనుగోలు చేశామని చెప్పారు. మామిడికి కిలో రూ.4 చొప్పున రూ.200 కోట్ల వరకూ రైతులకు చెల్లించామన్నారు. ఉల్లి పంట కొనుగోలు విషయంలో ప్రతిపక్షం డ్రామాలు ఆడుతోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రస్తుతం క్వింటాను రూ.1200తో కొనుగోలు చేస్తున్నామని చెప్పారు. ఏం చేస్తే రైతులకు లాభం వస్తుందో అధ్యయనం చేసి ఆయా మార్గాలు రైతులు అనుసరించేలా చైతన్యపర్చాలని సీఎం చెప్పారు. రైతులకు నష్టం రాకుండా రవాణా ఛార్జీలు భరించి ప్రాసెసింగ్ కు పంపించేందుకు అవకాశం ఉందని.. ఈ తరహాలోనే కలెక్టర్లు ఆలోచనలు చేయాలని చంద్రబాబు సూచించారు.

## ఆక్వా పరిశ్రమను ఆదుకుంటాం... పాడి పరిశ్రమను అభివృద్ధి చేస్తాం

ఇక రాష్ట్రంలో ఆక్వా రంగాన్ని ఆదుకునేలా అన్ని రకాల చర్యలు తీసుకుంటున్నామని సీఎం చంద్రబాబు వివరించారు. ఇప్పటికే కేంద్రానికి లేఖలు రాశామని చెప్పారు. ఏపీలో 5 లక్షల ఎకరాల్లో ఆక్వా కల్చర్ ఉందని... ఇప్పటికే రూ. 1.50కే యూనిట్ విద్యుత్ ఇవ్వాలని ప్రభుత్వ నిర్ణయించిన విషయాన్ని సీఎం గుర్తు చేశారు. రాయితీ విద్యుత్ అందించేందుకు జోన్-నాన్ జోన్ కింద విభజించారని... రిజిస్ట్రేషన్ చేయించుకోని వారికి ఇంకా రాయితీ విద్యుత్ అందడం లేదని.. నెల రోజుల్లో రిజిస్ట్రేషన్లు పూర్తి చేయించాలని చంద్రబాబు ఆదేశించారు. ఇక ఆక్వా ఉత్పత్తులకు ట్రేసబులిటీ, సర్టిఫికేషన్ తప్పకుండా ఉండాలని స్పష్టం చేశారు. సర్టిఫికేషన్ లేకుండా ఆక్వా సాగు చేస్తే... వాటికి డిమాండ్ ఉండదని చెప్పారు. అలాగే పౌల్ట్రీ వేస్ట్ ఇష్టానుసారంగా పడేయకుండా చూసుకోవాలని చంద్రబాబు ఆదేశించారు. నియోజకవర్గానికో యానిమల్ హాస్టల్ నిర్మాణం చేపట్టాలని చంద్రబాబు ఆదేశించారు. అర్బన్ నియోజకవర్గాలను మినహాయించి 157 నియోజకవర్గాల్లో యానిమల్ హాస్టళ్ల నిర్మాణం చేపట్టాలని సూచించారు. గోశాలల నిర్మాణం వల్ల పశు సంపద రాష్ట్రానికి రిటన్ గిఫ్ట్ ఇస్తోందని చెప్పారు. జీఎస్డీపీ కాంట్రిబ్యూషనులో పశు సంవర్ధక శాఖదేనని ముఖ్యమంత్రి చెప్పారు. పాడి పరిశ్రమ అనేది చక్కటి ఆదాయ మార్గంగా ఉంటుందని... దాణా ఉత్పత్తిని డ్వాక్రా గ్రూపులకు అనుసంధానం చేస్తే వారికి మంచి ఆదాయం వచ్చేలా చేయగలమని ఆ దిశగా ఆలోచన చేయాలని చంద్రబాబు ఆదేశించారు.

## పేదలకు ఇల్లు... ఇంటి స్థలం ఇదే ప్రయార్టీ

వచ్చే నాలుగేళ్లల్లో ప్రతి అర్హుడికీ ఇల్లు లేదా ఇంటి స్థలం ఇచ్చేలా చూడాలని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. దీన్ని హై ప్రయార్టీగా తీసుకోవాలని ఆదేశించారు. పేదలకు ఇల్లు లేదా ఇంటి స్థలం అందించే అంశంపై అందుబాటులో ఉన్న డేటాను వినియోగించుకుని... అర్హులైన ప్రతి ఒక్కరికి ఇల్లు లేదా ఇంటి స్థలం అందించాలన్నారు. అర్బన్ ఏరియాలో రెండు సెంట్లు, గ్రామీణ ప్రాంతంలో మూడు సెంట్లు ఇచ్చేలా ఇప్పటికే నిర్ణయం తీసుకున్నామన్నారు. ఈ మేరకు భూమిని గుర్తించాలని సూచించారు. ఇక అర్బన్ ప్రాంతాల్లో భూ లభ్యత లేకుంటే గ్రూప్ హౌసింగ్ విధానాన్ని అవలంభించాలని చెప్పారు. ఇక కొన్ని చోట్ల సెంటు పట్టా తీసుకోవడానికి ఆసక్తి చూపడం లేదని అధికారులు, మంత్రులు చెప్పారు. దీనిపై స్పందించిన సీఎం... సెంటు పట్టా తీసుకోవడానికి ఆసక్తి చూపని లబ్దిదారులకు ప్రత్యామ్నాయం చూపాలని స్పష్టం చేశారు. సెంట్ పట్టా భూమి నిరుపయోగంగా ఉంటే... ఆ భూమిని ఎంఎస్ఎంఈలు వంటి వాటికి కేటాయించాలని సూచించారు. పోర్టులు, ఎయిర్ పోర్టుల వద్ద పర్యాటకం పెరిగేలా ఎకోసిస్టం రూపొందించాలని చంద్రబాబు ఆదేశించారు. ఆర్థిక లావాదేవీల కేంద్రంగా టౌన్ షిప్‌లను అభివృద్ధి చేయాలని సూచించారు. పర్యాటక ప్రాజెక్టుల ద్వారా పెద్ద ఎత్తున ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కలుగుతాయని ముఖ్యమంత్రి చెప్పారు.







# ఇంజనీరింగ్ రంగానికి తలమానకం "మోక్షగుండం"

**- లయన్స్ పాస్ట్ డిస్ట్రిక్ట్ గవర్నర్, ఇంజనీర్ వీరమాచినేని రామబ్రహ్మం**

**- హనుమాన్ జంక్షన్ లయన్స్ క్లబ్ లో ఘనంగా 58వ ఇంజనీరింగ్ డే వేడుకలు**

భారతదేశంలో ఎవరికి సాధ్యం కాని పనుల నిర్మాణాలను అబ్బురపరిచే నీటి ప్రాజెక్టులు రూపకల్పన చేసిన మోక్షగుండం విశ్వేశ్వరాయ ఇంజనీరింగ్ నైపుణ్యం ఈనాటికి వేయినోళ్ళ కొనియాడ బడుతుందని లయన్స్ పాస్ట్ డిస్ట్రిక్ట్ గవర్నర్, ఇంజనీర్ వీరమాచినేని రామబ్రహ్మం అన్నారు. ఈరోజు ఉదయం లైన్స్ క్లబ్ ఆఫ్ హనుమాన్ జంక్షన్ ఆధ్వర్యంలో భారతరత్న మోక్షగుండం విశ్వేశ్వరాయ 164వ జన్మదినం - 58వ ఇంజనీరింగ్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ అధ్యక్షులు పంచకర్ల రమేష్ చక్రవర్తి అధ్యక్షతన సమావేశమై మోక్షగుండం విశ్వేశ్వరాయకు ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం సమాజానికి సేవలు అందిస్తున్న విద్యుత్ శాఖ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ బి.శ్రీనివాసరావు, అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఐ.ఆర్. కళ్యాణి, జలవనరుల శాఖ అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు కుందేటి ప్రసన్నకుమార్, బి.ఉదయ్ కిరణ్, కే. సూర్యతేజ లను పూలమాలలు వేసి దుశ్యాలువలతో ఘనంగా సత్కరించి మెమొంటోలను అందజేశారు.

ఈ సందర్భంగా అతిథిగా పాల్గొన్న లయన్స్ పాస్ట్ డిస్ట్రిక్ట్ గవర్నర్ వీరమాచినేని రామబ్రహ్మం మాట్లాడుతూ మోక్షగుండం విశ్వేశ్వరాయ ఇంజనీరింగ్ ప్రతిభకు ఆయన దేశానికి చేసిన ఎనలేని సేవలకు గుర్తింపుగా భారత ప్రభుత్వం భారతరత్న అవార్డుతో సత్కరించడమే కాకుండా ఆయన జన్మదినం అయిన




సెప్టెంబర్ 15వ తేదీని భారతీయ ఇంజనీర్ల దినోత్సవం గా ప్రకటించడం గొప్ప విషయమని అన్నారు.లయన్స్ డిస్ట్రిక్ట్ అడిషనల్ క్యాబినెట్ సెక్రటరీ, జలవనరుల రంగ నిపుణులు ఆళ్ళ వెంకట గోపాల కృష్ణారావు మాట్లాడుతూ విశాఖపోర్టు రక్షణకోసం, తిరుమల ఘాట్ రోడ్ నిర్మాణంకోసం విశ్వేశ్వరాయ విశేషంగా కృషి చేశారని భారతదేశంలోనే కాకుండా విదేశాల్లో కూడా చెక్కుచెదరుని నిర్మాణాలకు ఆయన ఊపిరి పోసారని అన్నారు.ఈ కార్యక్రమంలో డిస్ట్రిబ్యూటరీ కమిటీ చైర్మన్ కొమ్మారెడ్డి రాజేష్, లయన్స్ క్లబ్ కార్యదర్శి మాకినేని శ్రీనివాసరావు, కోశాధికారి అక్కినేని రాఘవేంద్రరావు, సీనియర్ లయన్స్ క్లబ్ సభ్యులు అక్కినేని శ్రీనివాస్ ఫణీంద్ర, చలసాని వెంకటేశ్వరరావు, ఎన్.ఎస్.వి.శర్మ, నందిగం వెంకటేశ్వరరావు, కలపాల రంగారావు, గూడపాటి రత్న శేఖర్, మత్తి సాంబశివరావు తదితరులు పాల్గొన్నారు.

# నాన్ బ్యాంకింగ్ ఫైనాన్స్ సంస్థలతో తస్మాత్ జాగ్రత్త

**-ఆదాయ వనరులు, సరైన ఆస్థి పత్రాలు లేకపోయినా ఋణమిస్తామని ప్రేరణ,**

**-తక్కువ వడ్డీలని చెప్పి అసలుతో సమానంగా వడ్డీలు కట్టించుకొని, ఋణం తీరక తాకట్టు ఆస్తుల ఆక్రమణ,**

**-ఆస్థులు, పరువు ప్రతిష్టలు కోల్పోయి ఋణగ్రస్తుల ఆత్మహత్యలకు ప్రేరేపణ,**

**-కొన్ని సంస్థలు ఎస్సీ, ఎస్టీ లకు ఋణాలు నిరాకరణ**

**-బీసీ సంఘం ఉత్తరాంధ్ర లీగల్ కన్వీనర్ గంగాధర్‌లి**

బొబ్బిలి బ్యూరో ఎల్లో సింగం ప్రతినిధి:-
ఆర్థిక అవసరాలు, మెరుగైన జీవితాల కోసం రుణాలు అవసరం అవుతున్న అమాయకులైన సాధారణ మధ్య తరగతి నిరక్షరాస్యులైన వ్యక్తులను ముందుగానే గమనించి ఈ నాన్ బ్యాంకింగ్ ఫైనాన్స్ సంస్థల యొక్క సేల్స్ ఏజెంట్లు అతి తక్కువ వడ్డీలకే అధిక రుణాలు ఇస్తామని, రుణ గ్రహ స్థులకు సరైన ఆదాయ మార్గాలు,అలా నే అవసరమైన పత్రాలు లేకపోయినా ఆ పత్రాలను కూడా సేల్స్ ఏజెంట్ లు దగ్గర ఉండి తగు అడ్జస్ట్మెంట్స్ తో తన ఖా రిజిస్ట్రేషన్ చేయించి తదుపరి బకా యి కోసం ఆ ఏజెంట్ లే రుణగ్రస్తులకు తీవ్రమైన మానసిక ఒత్తిడికి గురిచేసి ఆత్మహత్యలకు పాల్పడేలా ప్రేరేపణ చేస్తున్నారని ఉత్తరాంధ్ర బీసీ సంఘం న్యాయ కన్వీనర్ తుమరాడ గంగాధర్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. అలాగే కనీస డిగ్రీ కూడా చదవని,చట్టా లు తెలియని కేవలం శరీరధారుఢ్యం మరియు గట్టిగా అరవగలిగే వ్యక్తులను రికవరీ ఏజెంట్లుగా ఈ సంస్థలు నియ మించుకోవడం వారి చేత ఋణ గ్రస్తుల యొక్క ఇంటి ముందు గట్టిగా అరుస్తూ వృద్దులు వారి అనారోగ్య పరిస్థితులు, చిన్నపిల్లలు, మహిళలు అని చూడకుం డా కాలవ్యవధి లోపే తక్షణమే ఇళ్ళు ఖాళీ చేయాలని లేదా డబ్బులు కట్టాల ని బెదిరిస్తున్నారని అన్నారు, సరైన న్యాయ ప్రక్రియలను అనుసరించకుం డా ఋణగ్రస్థుల వ్యక్తిగత గొప్యత, పరు వు ప్రతిష్టలకు భంగం కలిగిస్తూ సగటు దేశంలో 30 శాతం అప్పుల బాధలతో ఆత్మహత్యలు ఈ నాన్ బ్యాంకింగ్ ఫైనా న్స్ సంస్థల ఏజెంట్లు కారణంగానే జరు గుతుందని గంగాధర్ తెలిపారు, తనఖా రిజిస్ట్రేషన్ లో ఆస్థిపై నాన్ బ్యాంకింగ్ వారికి పరిమిత యాజమాన్య హక్కులు తప్ప సంస్థలు పూర్తి హక్కుదారులు కావు అని చెప్పారు, సెర్ఫాసి చట్టం, ఎగ్జిక్యూషన్ పిటిషన్ అయినా కోర్టు ఆర్డర్స్ లేనిదే బలవంతంగా ఆస్థులు స్వాధీనం, జప్తు, వేలం, అమ్మకాలు లాంటివి చేయడానికి నాన్ బ్యాంకింగ్ వారికి అధికారం లేదని గంగాధర్ తెలి పారు.అలానే రుణ గృహస్థులు కూడా సదరు బ్యాంకుల కార్యాలయాలకు వారి చెల్లింపుల వివరాల కోసం వెళితే అక్కడి బ్యాంకు మేనేజర్ లు, క్లస్టర్ మేనేజర్ లు వారికి వారు జిల్లా కలెక్టర్ లు గా, ఎస్పీ లుగా భావిస్తూ వినియో గదారులను గంటలు గంటలుగా నిల బెట్టి లోన్ ట్రాక్ చేయడానికి రూ. 500 లు నుంచి రూ.1000 లు దాకా డబ్బు లు తీసుకోవడం గమనార్హం, వృత్తి వ్యా పారాలు ఆర్థిక వనరుల స్థాయి నెలకు, సంవత్సరానికి ఏ విధంగా భవిష్యత్తులో ఉంటుందో తెలియని పరిస్థితుల్లో ఈ రుణ చెల్లింపుల వ్యవధి 6 నుంచి 10 సంవత్సరాల సుదీర్ఘ కాలం పెట్టి అసలు తో పాటు సమానంగా వడ్డీ కూడా రెం డు మూడు శాతానికి పెంచి చివరకు చెల్లింపులు విఫలం కావడంతో వారి ఆస్తులను జప్తు, సీజ్ చేయడం జరుగు తుందని అన్నారు.ఇటువంటి ఈ నాన్ బ్యాంకింగ్ ఫైనాన్స్



సంస్థలు మాత్రం కోట్లకు కోట్లు సంపాదిస్తూ రాష్ట్ర, దేశ వ్యాప్తంగా తమ కార్యాల యాలను స్థాపించుకుం టున్నారని అన్నారు,లోన్ ఏజెంట్లు తీవ్ర బెదిరింపులకు పాల్పడితే స్థానిక న్యాయస్థానాల్లో ఉన్న లీగల్ స ర్వీస్ అథారిటీస్ కార్యాల యానికి న్యా యవాది అవసరం లేకున్నా రుణ గృహ స్థులు స్వయంగా సంప్రదించవచ్చునని తెలిపారు,లేదా పోలీస్ స్టేషన్ లో రికవ రీ ఏజెంట్స్ పై క్రిమినల్ బెదిరింపులు, హౌస్ ట్రేస్పాస్, అస్సాల్ట్, క్రిమినల్ ఫో ర్స్ వంటి ఆరోపణలు తో ఫిర్యాదు చేయవచ్చునని చెప్పారు, అలానే బ్యాంకింగ్ అంబుడ్స్మెన్ కి కూడా ఫి ర్యాదు చేసి తాకట్టుపెట్టిన ఆస్తులు జప్తూ కాకుండా చెల్లింపులకు తగిన సమయం తీసుకోవచ్చునని న్యాయవా ది గంగాధర్ తెలిపారు..

# దేశాభివృద్ధిలో ఇంజినీర్ల పాత్ర కీలకం !

## కారుణ్య ఫౌండేషన్ చైర్మన్ జె సి రాజు

బొబ్బిలి బ్యూరో ఎల్లో సింగం ప్రతినిధి:-
దేశ నిర్మాణాభివృద్ధి లో ఇంజినీర్ల పాత్ర కీలకమని కారుణ్య ఫౌండేషన్ చైర్మన్ జె సి రాజు అన్నారు.సోమవారం నాయు డువలస సచివాలయంలో జాతీయ ఇంజినీర్ల దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రపంచమే మెచ్చిన ప్రఖ్యాత ఇంజినీర్ మోక్షగుండ విశ్వేశ్వ రయ్య కు నివాళులు అర్పిస్తూ ఆయన సేవలను కొనియాడారు. అనంతరం నాయుడువలస సచివాలయంలో ఇంజినీరింగ్ అసిస్టెంట్ గా విధులు నిర్వహిస్తున్న రాజశేఖర్ ను జె సి రాజు చేతుల మీదుగా సచివాలయ సిబ్బంది దుస్సాలువాతో ఘనంగా సత్కరించి జ్ఞాపిక ను అందించారు. ఈ సందర్భంగా జె సి రాజు మాట్లాడుతూ ఇంజినీర్ల ప్రతిభా పాటవాల మీదే సమాజాభివృద్ధి ఆధారపడుతుందని అన్నారు. ఇంజనీరు లేకుంటే అభివృద్ధి, నిర్మాణం,నూతన ఆవిష్కరణలు లేవన్నారు. ఇంజినీర్లు చిత్తశుద్ధితో సమాజానికి సేవాలందించా లని హితవు పలికారు.ఈ కార్యక్రమం లో సెక్రటరీ రామరాజు, వెల్ఫేర్ అసిస్టెం ట్ పి.రామకృష్ణ, మహిళా పోలీస్ మాల తి, ఏ ఎన్ ఎమ్ భవాని, తదితరులు పాల్గొన్నారు..



# రాష్ట్రానికి 41,170 మెట్రిక్ టన్నుల యూరియా కేటాయించిన కేంద్రం

## వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు వెల్లడి

అమరావతి, ఎల్లో సింగం

రాష్ట్రానికి 41,170 మెట్రిక్ టన్నుల యూరియా వివిధ పోర్టుల ద్వారా చేరుకోనుందని వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు తెలిపారు. సోమవారం కేంద్రం పలు రాష్ట్రాలకు యూరియాను కేటాయించిన సందర్భంగా రాష్ట్రానికి అధిక ప్రాముఖ్యతను ఇస్తూ 41,170 మెట్రిక్ టన్నుల యూరియాను కేటాయించిందని మంత్రి అన్నారు. అందులో భాగంగా కృష్ణపట్నం పోర్ట్ ద్వారా 11,605, కాకినాడ పోర్ట్ ద్వారా 18,765 , మ్యాంగళూరు పోర్ట్ ద్వారా 2700, జైగడ్ పోర్ట్ ద్వారా 8100 మెట్రిక్ టన్నుల యూరియా ఈ నెల 16 నుండి 18 వ తేదీలోపు రవాణా జరుగుతుందని వెల్లడించారు. ఈ కేటాయింపుతో రైతులకు వెసులుబాటు లభిస్తుందని , రైతులకు ఎరువుల కొరత లేకుండా అన్ని చర్యలు చేపడుతున్నామని, రాష్ట్రంలో ఇప్పటికే సరిపడా యూరియా నిల్వలు ఉన్నాయని, రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని మంత్రి భరోసా ఇచ్చారు. కేంద్ర ప్రభుత్వంతో ఎప్పటికప్పుడు మాట్లాడుతూ రాష్ట్రానికి అధిక మొత్తంలో యూరియాను కేటాయించేలా చర్యలు చేపడుతున్న సీఎం చంద్రబాబునాయుడు కి కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు మంత్రి అచ్చెన్న అన్నారు.వైసీపీ కావాలనే యూరియా సరఫరాపై అబద్ధాలు ప్రచారం చేస్తోందని మంత్రి తీవ్రంగా విమర్శించారు. రైతులను భయపెట్టి రాజకీయ లాభాలు పొందాలన్న ప్రయత్నం విజయవంతం కాదని ఆయన హితవు పలికారు. రైతు సమస్యల పరిష్కారమే కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని అచ్చెన్నాయుడు స్పష్టం వైసీపీ కావాలనే యూరియా సరఫరాపై అబద్ధాలు ప్రచారం చేస్తోందని మంత్రి తీవ్రంగా విమర్శించారు. రైతులను భయపెట్టి రాజకీయ లాభాలు పొందాలన్న ప్రయత్నం విజయవంతం కాదని ఆయన హితవు పలికారు. రైతు సమస్యల పరిష్కారమే కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని అచ్చెన్నాయుడు స్పష్టం చేశారు. రైతుల ప్రయోజనాల కోసం ప్రభుత్వం అన్ని విధాల కట్టుబడి ఉందని ఆయన పునరుద్ఘాటించారు. వైసీపీ నేతలు రైతుల సమస్యలపై కన్నెత్తి చూడరని, నేడు తప్పుడు ప్రచారాలతో రైతాంగాన్ని తప్పుదారి పట్టించే ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు. రైతులు నమ్మకం కోల్పోయిన పార్టీగా వైసీపీ మిగిలిపోయిందని, వారి నాటకాలకు రైతాంగం మోసపోరని స్పష్టం చేశారు.



## టీటీడీ విజిలెన్స్, పోలీసు అధికారులతో అదనపు ఈవో సమన్వయ సమావేశం

తిరుపతి ఎల్లో సింగం

సెప్టెంబర్ 24 నుండి అక్టోబర్ 2వ తేది వరకు నిర్వహించనున్న శ్రీవారి సాలకట్ల బ్రహ్మోత్సవాల నేపథ్యంలో టీటీడీ అదనపు ఈవో శ్రీ సి. హెచ్. వెంకయ్య చౌదరి తిరుమలలోని అన్నమయ్య భవన్‌లో సోమవారం తిరుపతి ఎస్పీ శ్రీ ఎల్. సుబ్బరాయుడుతో కలిసి టీటీడీ విజిలెన్స్, పోలీసు అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో భక్తుల భద్రత, రవాణా, పార్కింగ్, క్రౌడ్ మేనేజ్మెంట్ అంశాలపై విస్తృతంగా చర్చించారు.ఈ సందర్భంగా అదనపు ఈవో మీడియాతో బ్రహ్మోత్సవాల్లో తీసుకోవాల్సిన భద్రతా చర్యలపై అధికారులతో చర్చించి ప్రణాళికలు సిద్ధం చేసినట్లు తెలియజేశారు.భక్తుల సౌకర్యార్థం ఏపీఎస్ ఆర్టీసీ ద్వారా రోజుకు 435 బస్సులు నడుస్తున్నాయని, దీని ద్వారా రోజుకు సుమారు 1.60 లక్షల మంది భక్తులకు పికప్, డ్రాప్ సౌకర్యం కల్పించవచ్చని చెప్పారు. తిరుపతిలోని 23 పార్కింగ్ ప్రదేశాలను వాహనాల పార్కింగ్ కోసం సిద్ధం చేస్తున్నట్లు వెల్లడించారు.మాడ వీధుల్లోని గ్యాలరీల్లో 1.85 లక్షల నుండి 2 లక్షల వరకు భక్తులు కూర్చునే సదుపాయం ఉందని, భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా వాహన సేవలను తిలకించేందుకు వీలుగా ఏర్పాట్లు




చేస్తున్నట్లు వెల్లడించారు.4200 మంది పోలీసులు, 1500 మంది విజిలెన్స్ సిబ్బందితో కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేస్తున్నట్లు పేర్కొన్నారు. కమాండ్ కంట్రోల్ సిస్టమ్ ద్వారా క్రౌడ్ మూవ్‌మెంట్, రద్దీ పాయింట్లను రియల్ టైమ్ మానిటరింగ్ చేసేందుకు చర్యలు చేపట్టామని చెప్పారు.ఈ కార్యక్రమంలో టీటీడీ సీవీఎస్వో మురళీకృష్ణ, అదనపు ఎస్పీ రామకృష్ణ, ఇతర అధికారులు పాల్గొన్నారు

## ఆటో డ్రైవర్లు వాహన మిత్ర దరఖాస్తులు చేసుకోవాలి

### టీడీపీ పట్టణ అధ్యక్షుడు గెంబలి శ్రీనివాసరావు

బొబ్బిలి బ్యూరో ఎల్లో సింగం ప్రతినిధి:-




బొబ్బిలి పట్టణంలోని ఆటో డ్రైవర్లు వాహన మిత్ర పథకానికి తప్పనిసరిగా దరఖాస్తులు చేసుకోవాలని టీడీపీ పట్ట ణ అధ్యక్షుడు గెంబలి శ్రీనివాసరావు విజ్ఞప్తి చేశారు.సోమవారం ఆయన ఒక ప్రకటనలో మాట్లాడుతూ స్థానిక ఎమ్మెల్యే బేబినాయన పిలుపు మేరకు ఈ ప్రకటన చేస్తున్నట్లు తెలిపారు.దసరా కానుకగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆటో డ్రైవర్లకు రూ.15 వేల ఆర్థిక సహాయం ప్రకటించారని అన్నా రు,గత ప్రభుత్వం ఇచ్చిన రూ.10 వేల సాయాన్ని కూటమి ప్రభుత్వం పెంచింద ని పేర్కొన్నారు. ఈ నెల 17 వ తేదీ వర కు గడువు ఉన్నందున ఆ లోపు దరఖా స్తులు పూర్తి చేయాలని సూచించారు. అలాగే పార్టీ కార్యకర్తలు, నాయకులు సమిష్టిగా ఏర్పడి దరఖాస్తు ప్రక్రియ తెలి యని వారికి సహాయం చేసి, ఎమ్మెల్యే బేబినాయన కు మంచి పేరు తీసుకురా వాలని ఆయన పిలుపునిచ్చారు.ఈకా ర్యక్రమాన్ని విజయవంతం చేయాలని గెంబలి శ్రీనివాసరావు కోరారు.

## బొగ్గు విశ్రాంత ఉద్యోగుల అపరిష్కృత సమస్యలను పరిష్కరించాలి..

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎల్లో సింగం




కొత్తగూడెం టౌన్. దేశానికి శక్తిని అందించడానికి తమ జీవితాలను అంకితం చేసిన కోల్ ఇండియా, సింగరేణి విశ్రాంత ఉద్యోగుల అపరిష్కృత సమస్యలైన పెన్షన్ పెంపు, మెరుగైన వైద్య సదుపాయాల కొరకు" ఆల్ ఇండియా కోల్ పెన్షనర్స్ అసోసియేషన్ " జాతీయ పిలుపు మేరకు0 15/9/2025 నాడు అనగా ఈ రోజు కోల్కత్త లో కోల్ ఇండియా ప్రధాన కార్యాలయం ముందు దేశవ్యాప్తంగా వివిధ రాష్ట్రాల బొగ్గు విశ్రాంత ఉద్యోగులు భారీ ప్రదర్శన నిర్వహిస్తున్నారు.ఇట్టి ప్రదర్శనకు సంఘీభావంగా సింగరేణి విశ్రాంత ఉద్యోగులు తమ వంతు కర్తవ్యంగా కొత్తగూడెం లోని సీఎం పిఎఫ్ కార్యాలయం ముందు బ్లాక్ బ్యాడ్జీలు ధరించి ప్లే కార్డ్స్ పట్టుకొని నిరసన నిరసన తెలిపి అనంతరం సీఎం పిఎఫ్ అధికారికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వివిధ కార్మిక సంఘాల నాయకులు మాట్లాడుతూ 27 సంవత్సరాల క్రితం ప్రవేశ పెట్టిన కోల్ మైన్స్ పెన్షన్ స్కీం-1998 ప్రకారం కనీస పెన్షన్ రూ.350 నిర్ణయించారు. ఎన్నో ఆందోళనలు,నిరసనల ఫలితంగా కనీస పెన్షన్ రూ.1000 అమలు పరుస్తున్నారు. ఈ పెన్షన్ విశ్రాంత ఉద్యోగుల ఆకలి తీర్చదని, కోల్ మైన్స్ పెన్షన్ స్కీం చట్ట ప్రకారం ప్రతి మూడు సంవత్సరాలకు ఒక సారి సవరించాలని నిబంధన, పార్లమెంట్ లో ప్రవేశపెట్టిన పబ్లిక్ అకౌంట్స్ కమిటీ సిఫార్సులను అమలు చేయకుండా నిర్లక్ష్యం చేస్తూన్నారని, పారిశ్రామిక వినియోగదారుల ధరల సూచిక అనుసరించి కరువు భత్యం(డి.ఏ) అనుసంధానం చేస్తూ పెన్షన్ పెంచాలని, ప్రతి ఐదు సంవత్సరాలకు ఒక సారి జరిగే వేతన ఒప్పందంతో పాటు కోల్ మైన్స్ పెన్షన్ స్కీం చట్ట ప్రకారం ప్రతి మూడు సంవత్సరాలకు ఒక సారి సవరించాలని నిబంధన, పార్లమెంట్ లో ప్రవేశపెట్టిన పబ్లిక్ అకౌంట్స్ కమిటీ సిఫార్సులను అమలు చేయకుండా నిర్లక్ష్యం చేస్తూన్నారని, పారిశ్రామిక వినియోగదారుల ధరల సూచిక అనుసరించి కరువు భత్యం(డి.ఏ) అనుసంధానం చేస్తూ పెన్షన్ పెంచాలని, ప్రతి ఐదు సంవత్సరాలకు ఒక సారి జరిగే వేతన ఒప్పందంతో పాటు పెన్షన్ పెంచాలని,కోల్ మైన్స్ ప్రావిడెంట్ ఫండ్ ఆర్గనైజేషన్ రద్దు చేసి కేంద్ర బొగ్గు మంత్రిత్వ శాఖ,కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖ, కోల్ ఇండియా,సింగరేణి,ఆధ్వర్యంలో జాతీయ పెన్షన్ ట్రస్ట్ ఏర్పాటు చేయాలని,కార్పొరేట్ సోషల్ రెస్పాన్స్, డిస్ట్రిక్ట్ మినరల్ ఫండ్, బొగ్గు యాజమాన్య సంస్థల వార్షిక లాభాల నుంచి మూడు శాతం పెన్షన్ ఫండ్ కు కేటాయించాలని,ఉద్యోగులకు, అధికారులకు ఒకే రకమైన వైద్య విధానం కొనసాగించాలని, హైదరాబాద్ లో త్వరగా సింగరేణి సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ నెలకొల్పి అందులో అన్ని రకాల వ్యాధులకు ఉచితంగా అపరిమిత వైద్య సేవలు అందించాలని పేర్కొన్నారు. ఈ నిరసన కార్యక్రమానికి విచ్చేసిన వివిధ బొగ్గు గని కార్మిక సంఘాల నాయకులకు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సింగరేణి రిటైర్డ్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షుడు మాతంగి లింగయ్య, ప్రధాన కార్యదర్శి అన్యం లక్ష్మీనారాయణ, నాయకులు డి.శేషయ్య, వంగా వెంకట్, ఎస్వీ. రమణమూర్తి, క్రిస్టోఫర్, కె. నాగేశ్వర్ రావు, వి.రాజమౌళి, మాటేటి గోపాల్, కోటేశ్వర్ రావు, మర్రి గోపికృష్ణ, మండల రాజు,పాటి మోహన్, సామర్ల సమ్మయ్య, కామ్ పెల్లి దుర్గయ్య, చందర్రావు, డి.నాగేశ్వర్ రావు, వీరస్వామి, సురేష్, శంకర్, ఎన్ఆర్కే రెడ్డి, చలం, బంగారి రాజయ్య కె.బీరయ్య, మద్దెల విజయలక్ష్మీ నారాయణ, గీస కనకయ్య, పూర్ణ ప్రకాష్,కొట్టే మల్లయ్య, నర్సయ్య, ప్రతాప్ సింగ్, రామ రాజు, రఫిక్,ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

## రక్తదాన శిబిరానికి విశేష స్పందన

### రక్తదానం చేసిన 70 మంది



సీతంపేట సెప్టెంబర్ 15(ఎల్లో సింగం) :

సీతంపేటఐటిడిఏ ప్రాజెక్టు ఆఫీసర్ వారిఆధ్వర్యంలో సోమవారం నిర్వహించిన మెగారక్తదాన శిబిరానికి విశేషస్పందన లభించింది. ఐటీడీ ఏఆధ్వర్యంలో పాలకొండ ఏరియా ఆసుపత్రి ద్వారా నిర్వహించిన మెగా రక్తదాన శిబిరానికిగ్రామీణ యువత, కాలేజీ విద్యార్థులు స్పందించి రక్తదానం చేశారు. రక్తదాన శిబిరానికి 72 మందిహాజరవ్వగా 70మంది నుంచి రక్తాన్నిసేకరించారు. ఈ సందర్భంగా ఐటిడిఏ పివోపవార్ స్వప్నిల్ జగన్నాథ్ మాట్లాడుతూ రక్తదానం చేయడం వల్లమరొకరి ప్రాణాన్ని కాపాడవచ్చనిఅన్నారు. అత్యవసర సమయాల్లో రక్తం రక్తదానంలభించక గిరిజనులు చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, దానిని అధిగమించడానికేరక్తదానం చేయడం వల్లమరొకరి ప్రాణాన్ని కాపాడవచ్చనిఅన్నారు. అత్యవసర సమయాల్లో రక్తం రక్తదానంలభించక గిరిజనులు చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, దానిని అధిగమించడానికే ఈ రక్తదాన కార్యక్రమం చేపట్టామని అన్నారు. ఈ సందర్భంగా రక్తదానం చేసిన వారికి పతకం, సర్టిఫికెట్లనుఅందించారు. ఈ కార్యక్రమంలో ఐటిడిఏ ఏపివోజి. చిన్నబాబు, డిప్యూటీడిఎంహెచ్ కె.విజయపార్వతి,పాలకొండ ఏరియా ఆసుపత్రి సూపరిండెంట్ చిరంజీవి, ఇతర వైద్యాధికారులు,వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యలు పరిష్కారమే నా ఎజెండా...

- వినతుల పరిష్కారానికి హామీ ఇచ్చిన విజయ్ చంద్ర
- ప్రజాదర్బార్ లో వినతులు స్వీకరణ





బొబ్బిలి బ్యూరో ఎల్లో సింగం ప్రతినిధి:- ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించడమే నా ఎజెండా అని పార్వతీపురం ఎమ్మెల్యే బోనెల విజయ్ చంద్ర అన్నారు. తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో సోమవారం ఆయన ప్రజాదర్బార్ నిర్వహించారు.ప్రజలు వినతల రూపంలో అందించిన సమస్యలను పరిశీలించి వాటిలో తక్షణమే పరిష్కరించాల్సినవి అక్కడికక్కడే పరిష్కార సమస్యలను పరిశీలించి వాటిలో తక్షణమే పరిష్కరించాల్సినవి అక్కడికక్కడే పరిష్కాంమార్గాన్ని చూపారు. మరి కొన్ని సమస్యలను సంబంధిత అధికారులతో చర్చించి పూర్తి పరిష్కారానికి చర్యలు చేపట్టాలని అధికారులను సూచించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ప్రజలు ఎదుర్కొంటున్న ప్రతి సమస్యను పూర్తిస్థాయిలో పరిష్కరించడమేధ్యేయంగా పనిచేస్తుందని అన్నారు. వాళ్లు విన్నవించిన ప్రతి సమస్యను తక్షణ పురస్కారానికి కృషి చేస్తానని అన్నారు. ఇప్పటికే పింఛన్లు, ఇల్లు, రోడ్లు, భూసమస్యలు, తదితర పలు సమస్యలనుపరిష్కరించడం జరిగింద న్నారు. ప్రజా సమస్యలు పరిష్కరించడానికి ఈ ప్రజా దర్బార్ నిర్వహించడం జరుగుతుందని, దీన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎస్సీ కమిషన్ చైర్మన్, మాజీ మంత్రి కె..ఎస్. జవహర్ నీ మర్యాదపూర్వకంగా కలిసిన పలువురు ఎస్సీ



రంపచోడవరం సెప్టెంబర్ 15(ఎల్లో సింగం ప్రతినిధి): అల్లూరి సీతారామరాజు జిల్లా, వి.ఆర్. పురం మండలం, బీసీ కాలనీ, వడ్డిగూడెం గ్రామ పంచాయత, మరియు దేవిపట్నం మండలం ఇందుకూరుపేటకు చెందిన ఎమ్మెస్ పిఎస్ జిల్లా అధ్యక్షులు పల్లపాటి నాగేశ్వరరావు ఎస్సీ కులానికి చెందిన పలువురు ప్రజలు కొవ్వూరు పట్టణం లోని కార్యాలయంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎస్సీ కమిషన్ చైర్మన్, మాజీ మంత్రి వర్యులు శ్రీ కె.ఎస్. జవహర్ గారిని మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా ఎం ఎస్ పి ఎస్ ఏ ఎస్ ఆర్ జిల్లా అధ్యక్షులు పల్లపాటి నాగేశ్వరావు మాట్లాడుతూ సమాజంలో తాము ఎదుర్కొంటున్న వివక్షత, ఉద్యోగ అవకాశాలు మరియు ఉపాధి కల్పనలో ఎదురవుతున్న ఇబ్బందులు, సామాజిక-రాజకీయ-ఆర్థిక రంగాల్లో రాజ్యాంగం కల్పించిన స్వేచ్ఛ, సమానత్వం వంటి హక్కులు పూర్తిగా అందటం లేదని వివరించారు. అదే విధంగా, తాము పొందవలసిన ROR (Rule of Reservation) సక్రమంగా అమలు చేయబడటం లేదని, ఈ అంశాలపై తమకు న్యాయం జరిగేలా కృషి చేయాలని కోరుతూ చైర్మన్ గారికి వినతిపత్రం సమర్పించామన్నారు.ఈ సమస్యలన్ని వీలైనంత వరకు పరిష్కార దిశగా అడుగులు వేస్తామని హామీ ఇవ్వడం జరిగిందని ఈ సందర్భంగా తెలియజేసారు.ఈ కార్యక్రమంలో ఎమ్.ఎస్.పి అల్లూరి సీతారామరాజు జిల్లా కన్వీనర్ చింగి విష్ణుమూర్తి గారు, ఎమ్.ఆర్.పి.ఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి మోదుగు వెంకన్న బాబు గారు, ఎమ్.ఆర్.పి.ఎస్ నాయకురాలు ములకలపల్లి సరోజని గారు, ఎమ్.ఆర్.పి.ఎస్ నాయకులు మోదుగు నాగేశ్వరరావు గారు, ఎమ్.ఆర్.పి.ఎస్ నాయకురాలు సందిపాము ఉషారాణి గారు తదితరులు పాల్గొన్నారు...

## మానవత్వం చాటుకొంటున్న సర్పంచ్



ముదినేపల్లి::: ఎల్లో సింగం న్యూస్ ప్రతినిది

ముదినేపల్లిమండలం పెదపాల పర్రులో ఇంటి సుబ్బారావు తీవ్ర అనారోగ్యం సమస్యతో బాధపడు తున్నాడని తెలిసి గ్రామ సర్పంచ్ గంటా రాకేష్ కుమార్ ఎవిధమైన కూలి పనులకి వెళ్ళలేని స్థితిలో వున్న ఇంటి సుబ్బారావు ఇంటికి వెళ్లి భాదితుడిని, కుటుంబ సభ్యులని, పరామర్శించి తక్షణ వైద్య ఖర్చుల నిమిత్తం 5000రూపాయలు ఆర్థిక సహాయం అందించి ఇంటి సుబ్బారావు వృద్ధ దపతులకు ధైర్యాన్ని నింపి వారికి భరోసాని కల్పించారు. ఇంటి సుబ్బారావు ధర్మపత్ని మాట్లాడుతూ మాలాంటి నిరుపేదలకి తన వంతుగా సహాయం చేస్తున్న మా మంచి గ్రామ సర్పంచిని వారీకుటుంబాన్ని భగవంతుడు నిండు నూరేళ్లు చల్లగా చూడాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను అని దైవ ప్రార్ధన చేశారు.

## సిఎంఆర్ఎఫ్ చెక్కులను బాధిత కుటుంబ సభ్యులకు పంపిణీ చేసిన చంద్రగిరి ఎమ్మెల్యే



తిరుపతి సెప్టెంబర్ 15(ఎల్లో సింగం) చంద్రగిరి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో పలువురికి సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే పులివర్తి నాని.చంద్రగిరి నియోజకవర్గం పరిధిలోని తిరుపతి, పాకాల, రామచంద్రాపురం, చంద్రగిరి, చిన్నగొట్టుగల్లు, యర్రావారిపాలెం మండలాలకు సంబంధించిన పలువురికి సీఎంఆర్ఎఫ్ ద్వారా 27 లక్షల 50 వేల 470 రూపాయలు మంజూరు చేసిన రాష్ట్ర ప్రభుత్వం.సిఎంఆర్ఎఫ్ చెక్కలను బాధిత కుటుంబ సభ్యులకు పంపిణీ ఎమ్మెల్యే.కష్టకాలంలో మా కుటుంబాలను ఆదుకున్న ఎమ్మెల్యే పులివర్తి నాని ప్రత్యేక ధన్యవాదాలు తెలిపిపిన బాధితులు.

## తిరుపతి జిల్లా SP గా బాద్యతలు స్వీకరించిన సుబ్బరాయుడు కలిసిన APG&BC చైర్మన్



తిరుపతి సెప్టెంబర్ 15(ఎల్లో సింగం) సోమవారం తిరుపతి జిల్లా SP గా బాద్యతలు స్వీకరించిన Lసుబ్బరాయుడు వారి కార్యాలయం నందు మర్యాద పూర్వకంగా కలిసి సత్కరించిన APG&BC చైర్మన్, తిరుపతి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్, తిరుపతి మాజీ ఎమ్మెల్యే మన్నూరు సుగుణమ్మ ,రాష్ట్ర నాయకులు బుల్లెట్ రమణ, కోడూరు బాలసుబ్రమణ్యం, మన్యం శ్రీనివాసులు ,సూర్య కుమారి, రజని, అనిత ,అముదాల తులసి రామ్, బిజీ ఆనంద్ యాదవ్ , పెరుమాళ్ మధు, మునిశేఖర్ రాయల్ ,జయకుమార్, హరూన్. బాషా ,మునిరామయ్య ,విశ్వనాధం , ప్రమోద్,సాగర్ మరియు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఆటో డ్రైవర్లు వాహన మిత్ర దరఖాస్తులు చేసుకోవాలి

### సొసైటీ అధ్యక్షులు మాగపు బాబురావు



దేవీపట్నం (ఏల్లో సింగం ప్రతినిధి): అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం నియోజకవర్గం దేవీపట్నం మండలంలో ఆటో డ్రైవర్లు వాహన మిత్ర పథకానికి తప్పనిసరిగా దరఖాస్తులు చేసుకోవాలని సొసైటీ అధ్యక్షుడు మాగపు బాబురావు విజ్ఞప్తి చేశారు.సోమవారం ఆయన ఒక ప్రకటనలో మాట్లాడుతూ స్థానిక ఎమ్మె ల్యే మిరియాల శిరీష పిలుపు మేరకు ఈ ప్రకటన చేస్తున్నట్లు తెలిపారు.దసరా కానుకగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆటో డ్రైవర్లకు రూ.15 వేల ఆర్థిక సహాయం ప్రకటించారని అన్నా రు,గత ప్రభుత్వం ఇచ్చిన రూ.10 వేల సాయాన్ని కూటమి ప్రభుత్వం పెంచింద ని పేర్కొన్నారు. ఈ నెల 17 వ తేదీ వర కు గడువు ఉన్నందున ఆ లోపు దరఖా స్తులు పూర్తి చేయాలని సూచించారు. అలాగే పార్టీ కార్యకర్తలు, నాయకులు సమిష్టిగా ఏర్పడి దరఖాస్తు ప్రక్రియ తెలి యని వారికి సహాయం చేసి, ఎమ్మెల్యే మిరియాల శిరీష విజయ భాస్కర్ కు మంచి పేరు తీసుకురా వాలని ఆయన పిలుపునిచ్చారు.ఈకార్యక్రమ న్ని విజయవంతం చేయాలని బాబురావు కోరారు.

## పాఠశాలలకు అనుసంధానంగా అంగన్వాడీలుండాలి

అమరావతి, ఎల్లో సింగం

పాఠశాలలకు అనుసంధానంగా అంగన్వాడీలుండేలా జిల్లా కలెక్టర్లు చర్యలు తీసుకోవాలిన మహిళా శిశు సంక్షేమ శాఖ కార్యర్శి సూర్య కుమారి సూచించారు. సచివాలయంలో జరిగిన కలెక్టర్ల సదస్సులో ఆమె తన శాఖకు సంబంధించిన కార్యకలాపాలపైన ప్రజంటేషన్ ఇచ్చారు. అంగన్వాడీల్లో ఇప్పటికి కూడా 6 సంవత్సరాలపైబడిన పిల్లలు కూడా అలాగే అంగన్వాడీల్లో ఉండిపోతున్నారని చెప్పారు. వీరంతా బడిఈడు ప్రాయం పిల్లలని వీరిని బడిలో చేర్చే విధంగా కలెక్టర్లు దృష్టి సారించాలన్నారు. అంగన్వాడీల నిర్వహణ మరింత పారదర్శకంగా జవాబుదారీ తనంగా నిర్వహించాలన్నదే ప్రభుత్వ ఆశయమని అన్నారు. ఇందులో భాగంగా విప్లవాత్మక సంస్కరణలు చేపడుతున్నామన్నారు.

# బిసి రక్షణ చట్టం అమలకు కృషి చేయాలి

## యలగాల నూకానమ్మ




విజయవాడ ఎల్లో సింగం,
జాతీయ బిసి సంక్షేమ సంఘము సమావేశంలో,ఆంధ్రప్రదేశ్ ఇంచార్జి శ్రీమతియలగాల నూకానమ్మ యాదవ్ గారు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రివర్యులు మాన్య శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు బిసిలకు నామినేట్ పదవుల్లో ప్రజా ప్రతినిధులుగా, ఎమ్మెల్యేలు, ఎంపీ, రాజ్యసభ, శాసనమండలి సభ్యులుగా, బీసీలకు పెద్దపీట వేశారు,అని అన్నారు, జాతీయ బిసి సంక్షేమ సంఘము తరపున రాష్ట్ర అధ్యక్షులు y. నాగేశ్వరావు ఆంధ్రప్రదేశ్ ఇంచార్జ్ యలగాల నూకానమ్మ యాదవ్ సారధ్యంలో జాతీయ బీసీ సంఘం లో వర్క్ చేస్తున్న ముఖ్య బీసీ నాయకులు, మేధావులు అయిన సుమారు 500 మందిని పిలిచి సమావేశం ఏర్పాటు చేయడమైనది, బీసీలకు కూటమి ప్రభుత్వం చేసే మంచి, బీసీలకు వాటర్ వివరించారు, బీసీలకు కూటమి ప్రభుత్వం చేసే మంచి, బీసీలకు వాటర్ వివరించారు, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గతంలో చేసిన అభివృద్ధి సంక్షేమ తెలుసు కాబట్టి జాతీయ బిసి సంక్షేమ సంఘము ఆంధ్రప్రదేశ్ శాఖ తరపున మద్దతు తెలిపారు అన్నారు, సుమారు 40 మందికి బీసీలకు ఎమ్మెల్యేలుగా ఎనిమిది మందికి మంత్రివర్గంలో ఎంపీలుగా రాజ్యసభ సభ్యులుగా, శాసనమండలి సభ్యులుగా పార్టీ పదవులలో సగభాగం వాటాలు ఇచ్చి మాట నిలబెట్టుకున్న చంద్రబాబు గారికి బిసిలు ఎప్పుడు సపోర్టుగా ఉంటారు అని తెలిపారు. వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లోబీసీలకు కనీసం 34% రిజర్వేషన్లు ఇచ్చి వెళ్లాలని సూచించారు, ఎందుకంటే గత ప్రభుత్వము బీసీలకు స్థానిక సంస్థల్లో ఉన్న 34% శాతంగా ఉన్న రిజర్వేషన్లను పదిశాతం కోత పెట్టి 24 శాతం తో, ఎన్నికలకు వెళ్లడం ద్వారా 16.500 వందల మంది బీసీలు ప్రజా ప్రతినిధులుగా అవ్వలేక పోయారు,చట్ట సభల్లో బీసీలకు 50% శాతం రిజర్వేషన్ల కోసం ఢిల్లీలో జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో 1000 మందితో జరిగిన "మహాధర్నా"మరియు సెమినార్ కార్యక్రమానికి తెలుగుదేశం, బిజెపి ఎంపీలు సుమారు 16 మంది హాజరై తమ మద్దతు తెలిపినందుకు గౌరవ ముఖ్యమంత్రి శ్రీ చంద్రబాబు నాయుడు గారికి, దేశ ప్రధానీ గౌరవ శ్రీ నరేంద్ర మోడీ గారికి బిసిల పట్ల ప్రేమ చిత్తశుద్ధి పార్లమెంట్లో బీసీ బిల్లు ఆమోదం పొందే విధంగా చర్యలు తీసుకోవాలని నూకనమ్మకు కోరారు.ఈ సమావేశంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారికి, దేశ ప్రధాని శ్రీ నరేంద్ర మోడీ గారికి, జాతీయ బిసి సంక్షేమ సంఘము అధ్యక్షులు y. నాగేశ్వరావు గారు, ఆంధ్రప్రదేశ్ ఇన్చార్జి యాలగాల నూకానమ్మ యాదవ్ ధన్యవాదాలు కృతజ్ఞతలు తెలియజేశారు, ఈ కార్యక్రమంలో 200 మంది మహిళలు యువత, సభ్యులుగా జాయిన్ అయ్యారు, ఈ కార్యక్రమంలో రాష్ట్ర కన్వీనిర్ మరిపిళ్ల తిరుమలేష్ గారు, ఎరుబోతు రమణ గారు, నమ్మి భానుప్రకాష్ గారు, శివరామ్ గారు, కృష్ణ దుర్గారావు, రూపేష్, పట్నాల హరి, అనేకమంది బీసీ నాయకులు, మహిళలు పాల్గొన్నారు

# ఎమ్మెల్యే బోనెల విజయ్ చంద్ర సమక్షంలో

## టీడీపీలో చేరిన వైసీపీ నాయకులు



పార్వతీపురం ఎల్లో సింగం ప్రతినిధి:
పార్వతీపుం మండలం, ఎం.ఆర్. నగర్ కు చెందిన పలువురు వైసీపీ నాయకులు, కార్యకర్తలు ఆ పార్టీకి రాజీనామా చేసి తెలుగుదేశం తీర్థం పుచ్చుకున్నారు. ఉరిటి సూరినాయుడు, మచ్చ జగ్గనాయుడు ఆద్వర్యంలో తెలుగుదేశం పార్టీలో చేరిన వైసీపీ నాయకులు, కార్యకర్తలకు ఎమ్మెల్యే బోనెల విజయ్ చంద్ర టీడీపీ కండువాలు వేసి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ చంద్రబాబు ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలకు ఆకర్షితులై ప్రతిపక్ష పార్టీల నాయకులు, కార్యకర్తలు పెద్దఎత్తున టీడీపీలో చేరుతున్నారని పేర్కొన్నారు. వారికి అండగా ఉంటానని హామీ ఇచ్చారు. తెలుగుదేశం పార్టీ పురోగతికి స్థానిక నాయకులతో కలిసి పనిచేయాలని కొత్తగా టీడీపీలో చేరిన నాయకులకు ఎమ్మెల్యే విజయ్ చంద్ర సూచించారు. కాగా తెలుగుదేశం ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలు, ఎమ్మెల్యే విజయ్ చంద్ర నియోజకవర్గంలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలకు ఆకర్షితులమై ఆ పార్టీలో చేరినట్లు సూరినాయుడు, జగ్గనాయుడు ఈ సందర్భంగా తెలియచేసారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

# ప్రజాదర్బార్లో వినతులు స్వీకరించిన ఎమ్మెల్యే బోనెల విజయ చంద్ర



పార్వతీపురం ఎల్లో సింగం ప్రతినిధి:
ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించడమే నా ఎజెండా అని పార్వతీపురం ఎమ్మెల్యే బోనెల విజయ్ చంద్ర అన్నారు. తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో సోమవారం ఆయన ప్రజా దర్బార్ నిర్వహించారు. ప్రజలు వినతల రూపంలో అందించిన సమస్యలను పరిశీలించి వాటిలో తక్షణమే పరిష్కరించాల్సినవి అక్కడికక్కడే పరిష్కార మార్గాన్ని చూపారు. మరి కొన్ని సమస్యలను సంబంధిత అధికారులతో చర్చించి పూర్తి పరిష్కారానికి చర్యలు చేపట్టాలని అధికారులను సూచించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ప్రజలు ఎదుర్కొంటున్న ప్రతి సమస్యను పూర్తిస్థాయిలో పరిష్కరించడమే ధ్యేయంగా పనిచేస్తుందని అన్నారు. వాళ్లు విన్నవించిన ప్రతి సమస్యను తక్షణ పురస్కారానికి కృషి చేస్తానని అన్నారు. ఇప్పటికే పింఛన్లు, ఇల్లు, రోడ్లు, భూసమస్యలు, తదితర పలు సమస్యలను పరిష్కరించడం జరిగిందన్నారు. ప్రజా సమస్యలు పరిష్కరించడానికి ఈ ప్రజా దర్బార్ నిర్వహించడం జరుగుతుందని, దీన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## నీలకంఠపురంను ఏజెన్సీ మండలంగా ప్రకటించాలి



సీతంపేట/కురుపాం, సెప్టెంబర్ 15(ఎల్లో సింగం)
కురుపాంమండలం లోనినీలకంఠ పురంను ఏజెన్సీ మండలంగా ప్రకటించాలనిడిమాండ్ చేస్తూ ఆదివాసీ జెఎసి సోమవారం భారీ ర్యాలీవివిధ గిరిజన సంఘాలుతో నిర్వహించాయి. అత్యంతపొడవైన మండలం కురుపాం కావడం తో గిరిజనప్రాంతాల్లో నుంచి ఏచిన్న అవసరం పడిన మండలకేంద్రానికి చేరాలంటే సుమారు40 కిలో మీటర్ల దూరంగా ఉన్న కురుపాం వెళ్ళాల్సినఉందని సకాలంలో అధికారులు పని పూర్తి చేస్తేపరవాలేదు. లేదంటే ప్రభుత్వ కార్యాలయాలు చుట్టూప్రదక్షిణలు తప్పటం లేదని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వంనూతన మండలాలను ఏర్పాటు చేసే యోచనలో ఉన్నసందర్భంగా ఏజెన్సీ ప్రాంతంలో గిరిజన ప్రజలుకష్టాలను గుర్తించి నూతన మండలం గా నీలకంఠపురం ను ప్రకటించాలని కోరుతూ ర్యాలీ నిర్వహించామని నీలకంఠ పురం సర్పంచ్ అడ్డాకుల మన్మథరావు,మాజీ ఎమ్మెల్యే నిమ్మక జయరాజ్, మాజీ ఎంపీపీహిమరిక నీలకంఠం పాల్గొన్నారు.

# నేడు టీటీడీ పాలకమండలి సమావేశం

తిరుమల సెప్టెంబర్ 15(ఎల్లో సింగం)
తిరుమలలో నేడు టీటీడీ పాలకమండలి సమావేశం జరగనుంది. ఈ సమావేశం అన్నమయ్య భవనంలో మధ్యాహ్నం 12 గంటలకు ప్రారంభమవుతుంది. టీటీడీ ఛైర్మన్ బీఆర్ నాయుడు అధ్యక్షతన జరగనున్న ఈ సమావేశంలో శ్రీవారి వార్షిక బ్రహ్మోత్సవాల ఏర్పాట్లపై విస్తృతంగా చర్చించనున్నారు. సెప్టెంబర్ 24 నుంచి అక్టోబర్ 2 వరకు బ్రహ్మోత్సవాలు జరుగనున్నాయి. ఈ సందర్భంగా సెప్టెంబర్ 24న సీఎం చంద్రబాబు శ్రీవారికి పట్టువస్త్రాలు సమర్పించనున్నారు. అలాగే సెప్టెంబర్ 28న జరిగే గరుడవాహన సేవ ఈ బ్రహ్మోత్సవాల ప్రధాన ఆకర్షణగా ఉండనుంది. భక్తుల రాకపోకల సౌకర్యాలు, వసతి, అన్నప్రసాద వితరణ, భద్రతా ఏర్పాట్లు, వైద్య సేవలు వంటి అంశాలపై ముందస్తు చర్యల గురించి ఈ సమావేశంలో చర్చించనున్నారు. అదేవిధంగా, బ్రహ్మోత్సవాల సమయంలో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అవసరమైన అన్ని విభాగాలకు స్పష్టమైన మార్గదర్శకాలు ఇవ్వనున్నట్లు తెలుస్తోంది.అదనంగా, మరికొన్ని కీలక అంశాలపై కూడా పాలకమండలి చర్చించి, తుది తీర్మానాలు తీసుకోనుంది.

## ఐటిడిఏ పిజిఆర్ఎస్ కు 42 వినతులు



సీతంపేట సెప్టెంబర్ 15(ఎల్లో సింగం)
స్థానిక ఐటిడిఎలో పిఒ స్వప్నిల్ జగన్నాథ్ ఆధ్వర్యంలోసోమవారం నిర్వహించిన పిజిఆర్ఎస్ కు 42 వినతులు వచ్చాయి. ముగుడపేటచెందిన జన్మి రవణమ్మ హౌసింగ్ పెండింగ్ బిల్లులు చెల్లించాలని విన్నవించారుముగుడపేటచెందిన జన్మి రవణమ్మ హౌసింగ్ పెండింగ్ బిల్లులు చెల్లించాలని విన్నవించారు..బంజారుపేటకు చెందిన వరలక్ష్మి ఆర్ఎఒఎస్ఆర్ పట్టా మంజూరు చేయాలని,రెసూడకు చెందిన కామేశ్వరరావు, కరడసింగి గూడకు చెందిన లక్ష్మీనారాయణ చేపపిల్లలు సీడ్ ఇప్పించాలని కోరారు. పాండ్రమాను గూడకు చెందిన మంగయ్య బ్యాటరీస్ప్రేయర్ ఇప్పించాలని, రసూల్ పేటకు చెందిన గోజరావు టివిఎస్ ఎక్సెల్ లోన్ఇప్పించాలని కోరారు. గడిగుజ్జి గ్రామసమిపలంలో ఉన్న వంతెనకు మరమ్మత్తుపనులు చేపట్టాలని బాలకృష్ణ కోరారు.ఈ కార్యక్రమంలో ఎపిఒ చిన్నబాబు, డిడి అన్నదొర,.బంజారుపేటకు చెందిన వరలక్ష్మి ఆర్ఎఒఎస్ఆర్ పట్టా మంజూరు చేయాలని,రెసూడకు చెందిన కామేశ్వరరావు, కరడసింగి గూడకు చెందిన లక్ష్మీనారాయణ చేపపిల్లలు సీడ్ ఇప్పించాలని కోరారు. పాండ్రమాను గూడకు చెందిన మంగయ్య బ్యాటరీస్ప్రేయర్ ఇప్పించాలని, రసూల్ పేటకు చెందిన గోజరావు టివిఎస్ ఎక్సెల్ లోన్ఇప్పించాలని కోరారు. గడిగుజ్జి గ్రామసమిపలంలో ఉన్న వంతెనకు మరమ్మత్తుపనులు చేపట్టాలని బాలకృష్ణ కోరారు.ఈ కార్యక్రమంలో ఎపిఒ చిన్నబాబు, డిడి అన్నదొర, ( ట్రైబల్ వెల్ఫేర్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పి. రమాదేవి, డిప్యూటీ డిఇఒ రామ్మోహన్నావు, డిప్యూటీడిఎంహెచ్ఒ విజయ పార్వతి, ఎపిడి సన్యాసిరావు, పిహెచ్ వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# కేటీఆర్ చేతుల మీదుగా 'సూర్యాంశ్'కు నామకరణం

- జెడ్పీటీసీ దంపతుల బిడ్డకు పేరు పెట్టిన కేటీఆర్
- 'సు' అక్షరంతో పేరు - హిమాన్ష్ గుర్తు చేసి 'సూర్యాంశ్' ఎంపిక
- కేటీఆర్ ఆశీర్వాదంతో మా బిడ్డ భవిష్యత్తు వెలుగుల దారి: తల్లిదండ్రులు

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎల్లో సింగం

అశ్వారావుపేట నియోజకవర్గం కేటీఆర్ ఇచ్చిన నేటి దీవెనలు మా కొడుకును ఆయనలాగే గొప్ప వ్యక్తిని చేస్తాయన్న నమ్మకం మాకు ఉందని సంతోషం వ్యక్తం చేసిన తల్లిదండ్రులు పార్టీ నాయకుడిపై ఉన్న అభిమానాన్ని పలువురు విభిన్న రీతుల్లో వ్యక్తం చేస్తుంటారు. సరిగ్గా అలాంటి అపురూపమైన ప్రేమను, చాటుకున్నారు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, అశ్వారావుపేట నియోజకవర్గానికి చెందిన లావణ్య, రాంబాబు దంపతులు. తమ కుమారుడికి పేరు పెట్టాలని భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ వద్దకు తమ బిడ్డను తీసుకువచ్చారు. కేటీఆర్‌ను కలిసిన దంపతులు తమ సంతోషాన్ని పంచుకుంటూ, తమ కొడుకుకు కేటీఆర్ చేతుల మీదుగా పేరు పెట్టడం తమ జీవితంలో మర్చిపోలేని గొప్ప సంఘటన అని వినవించారు. ఈ అపూర్వమైన క్షణం తమకు అత్యంత గౌరవనీయమని వారు తెలిపారు. వారి విజ్ఞప్తికి భావోద్వేగానికి గురైన కేటీఆర్, ఆ చిన్నారి యోగక్షేమాల గురించి ప్రేమగా మాట్లాడారు. బాబుకు ఏ అక్షరంతో పేరు పెట్టాలని కేటీఆర్ అడిగినప్పుడు, తమ కుటుంబ సభ్యులకు 'సు' అనే అక్షరంతో బాబుకు ఏ అక్షరంతో పేరు పెట్టాలని కేటీఆర్ అడిగినప్పుడు, తమ కుటుంబ సభ్యులకు 'సు' అనే అక్షరంతోపేరు పెట్టాలని బ్రాహ్మణులు సూచించిన విషయాన్ని రాంబాబు, లావణ్య దంపతులు కేటీఆర్‌కు తెలియజేశారు. దీనితో, తన కొడుకు హిమాన్ష్ పేరును గుర్తు చేసుకుంటూ, 'సు' అక్షరంతో 'సూర్యాంశ్' అనే పేరును ఆ చిన్నారికి కేటీఆర్ పెట్టారు.తమ కుమారుడికి కేటీఆర్ తన సొంత కొడుకు హిమాన్ష్ పేరు మాదిరిగానే సూర్యాంశ్ అని పేరు పెట్టడం అత్యంత సంతోషాన్ని ఇచ్చిందని ఆ దంపతులు తెలిపారు. ఈ అపురూపమైన ఘడియలు తమ జీవితాంతం గుర్తుండిపోతాయని వారు భావోద్వేగంతో చెప్పారు. "ఒక సాధారణ కుటుంబం నుంచి వచ్చిన మాకు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని అశ్వారావుపేట నియోజక వర్గం, అన్నపురెడ్డిపల్లి మండల కేంద్రం నుంచి జెడ్పీటీసీగా అవకాశంకల్పించి సమాజంలో గొప్ప ఇచ్చింది కేటీఆర్ . అందుకే ఆయన పైన మాకు అపారమైన ప్రేమ, గౌరవం ఉన్నాయి. మా కుటుంబ పెద్దగా భావించి, ఆయన చేతుల మీదుగా మా కొడుకుకు నామకరణం చేయించుకున్నాం" అని వారు వివరించారుకేటీఆర్ గారు ఇచ్చిన నేటి దీవెనలు మా కొడుకును ఆయనలాగే గొప్ప వ్యక్తిని చేస్తాయన్న నమ్మకం మాకు ఉంది" అని తల్లిదండ్రులు సంతోషం వ్యక్తం చేశారు. కేటీఆర్‌కు కృతజ్ఞతలు తెలిపిన అనంతరం, ఆ తర్వాత వారు తమ సొంత గ్రామానికి తిరిగి బయలుదేరి వెళ్లారు. తమ అభిమాన నేతతో గడిపిన ఈ క్షణాలను వారు జీవితంలో ఎప్పటికీ మర్చిపోలేమని అన్నారు. వారికి కేటీఆర్ ప్రేమతో బహుమతిగా ఒక 'కేసీఆర్ కిట్టు'ను అందించారు.



# అసాంఘిక కార్యకలాపాలపై ఉక్కుపాదం మోపాలి !

## జిల్లా నూతన ఎస్పీ ఎ.ఆర్. దామోదర్

బొబ్బిలి బ్యూరో ఎల్లో సింగం ప్రతినిధి:-

అసాంఘిక కార్యకలాపాలు పై ఉక్కు పాదం మోపాలని జిల్లా నూతన ఎస్పీ ఎ .ఆర్. దామోదర్ పిలుపునిచ్చారు. జిల్లా ఎస్పీగా బాధ్యతలు స్వీకరించిన ఆయన ప్రభుత్వ ప్రాధాన్యత అంశాలను అధికారులకు వివరించారు. ఆయన నిర్వహించాల్సిన విధులు, బాధ్యతలు గురించి సైతం దిశా నిర్దేశం చేశారు. సోమవారం జిల్లా ఎస్పీగా బాధ్యతలు చేపట్టిన ఎ ఆర్ దామోదర్ జిల్లాలో పనిచేస్తున్న పోలీసు అధికారులతో జిల్లా పోలీస్ కార్యాలయంలో సమావేశం అయ్యారు. ఆయా సబ్ డివిజన్ ల పరిధిలోని ప్రధాన నేరాలు శాంతి భద్రతల సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు, ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ దామోదర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం నిర్దేశించిన అంశాలకు ప్రాధాన్యత కల్పించాలన్నారు. అసాంఘిక సూక్తులను అణిచి వేసేందుకు కఠిన చర్యలు చేపట్టాలని అధికారులకు జిల్లా ఎస్పీ దామోదర్ ఆదేశించారు. ఒరిస్సా రాష్ట్రం కు సరిహద్దుగా జిల్లా ఉండం వలన గంజాయి అక్రమ రవాణా జరిగేందుకు అవకాశం ఉన్నందున వాటిని పూర్తిగా నియంత్రించాలన్నారు. గంజాయి అన్న పదం జిల్లాలో వినిపించకుండా చేయాలన్న ధృడ సంకల్పంతో అధికారులు పనిచేయాలన్నారు. మహిళలు బాలల భద్రతకు రక్షణ కల్పించేందుకు అధిక ప్రాధాన్య కల్పించాలన్నారు. మహిళలు చేస్తున్న ఫిర్యాదులపై తక్షణమే స్పందించాలన్నారు. మహిళలు, బాలల దృష్టిలో పెట్టుకొని క్షేత్రస్థాయిలో అవగాహన కార్యక్రమాలను చేపట్టాలన్నారు. బాలలపై లైంగిక దాడులు జరగకుండా గుడ్ టచ్ బ్యాడ్ టచ్ వల్ల అవగాహన కల్పించేందుకు ఎం.ఎస్.పి లను క్షేత్ర స్థాయిలో వినియోగించుకోవాలన్నారు. మహిళల రక్షణకు ప్రభుత్వం రూపొందించిన శక్తి యాప్ పట్ల, యాప్ ను వినియోగించి పోలీసులు సాయాన్ని ఏ విధంగా పొందవచ్చునో మహిళలకు అవగాహన కల్పించే విధంగా శక్తి బృందాలు పనిచేయాలన్నారు. సైబర్ నేరాల నియంత్రణకు ప్రజల్లో అవగాహన కల్పించడమే ప్రధాన లక్ష్యంగా పనిచేయాలని అన్నారు. ఇటీవల కాలంలో జరుగుతున్న సైబర్ మోసాలు నేరాలు తీరును ప్రజల్లోకి తీసుకుని వెళ్లాలన్నారు. ఇందుకు ప్రత్యేకంగా వీడియోలను రూపొందించి సోషల్ మీడియా ద్వారా ప్రచారం కల్పించాలన్నారు. వాటిని ప్రజలకు మరింతగా చేరువ చేయాలని అన్నారు. త్వరలో యువత పోలీస్ స్టేషన్లలో నవోదయ దర్యాప్తులో ఉన్న కేసులను సమీక్షించి నేరాల నియంత్రణకు లక్ష్యాలను నిర్దేశిస్తామని జిల్లా ఎస్పీ దామోదర్ తెలిపారు. జిల్లాలో ట్రాఫిక్ రెగ్యులేషన్ కు చర్యలు చేపడతామని ఎం.వి. నిబంధనలో ఉల్లంఘించిన వారిపై ఎన్ఫోర్స్మెంట్ కేసులు నమోదు చేయాలని, ఈ చలానాలను వాహనదారులు వెంటనే చెల్లించే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. పోలీసు విధులను నిర్వహించడంలో టెక్నాలజీని సద్వినియోగం చేసుకోవాలన్నారు. పోలీసు సేవలను ప్రజలకు మరింత మెరుగ్గా సమర్ధవంతంగా అందించేందుకు సంబంధిత పోలీసు అధికారులు సిబ్బంది మానవత్వంతో వ్యవహరించాలన్నారు. అసాంఘిక కార్యకలాపాలను, శక్తులను అణిచివేయాలని అధికారులకు జిల్లా ఎస్పీ ఎ.ఆర్. దామోదర్ దిశానిర్దేశం చేశారు. ఈ సమావేశంలో అదనపు ఎస్పీ పి. సౌమ్యలత,ఎంఆర్ అదనపు ఎస్పీ ఎం. శ్రీనివాసరావు, బొబ్బిలి డీఎస్పీ జి. భవ్యరెడ్డి, చీపురుపల్లి డీఎస్పీ ఎం. వీర కుమార్, మహిళా పిఎస్ డీఎస్పీ ఆర్. గోవిందరావు, పలువురు సీఐలు , ఆర్ఐలు పాల్గొన్నారు.





# 17న జిల్లా ఆసుపత్రిలో మెడికల్ క్యాంపు

## జిల్లా ఆసుపత్రి సమన్వయాధికారి డా. జి. నాగభూషణరావు

పార్వతీపురం ఎల్లో సింగం ప్రతినిధి:

స్వస్థ నారి శక్తి పరివార్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా ఈ నెల 17న పార్వతీపురం జిల్లా ఆసుపత్రిలో మెడికల్ క్యాంపును నిర్వహించనున్నట్లు జిల్లా ఆసుపత్రుల సమన్వయాధికారి డా. జి.నాగభూషణరావు తెలిపారు. ఈ నెల 17 నుంచి అక్టోబర్ 2 వరకు జిల్లాలోని అన్ని ప్రభుత్వ ఆసుపత్రులలో ఈ కార్యక్రమం నిర్వహించబడుతుందని అన్నారు. 17న జిల్లా ఆసుపత్రిలో నిర్వహించనున్న మెగా మెడికల్ క్యాంపు ముఖ్యంగా మహిళల కోసం %చీజణ%ల స్క్రీనింగ్ కోసమని తెలిపారు. ఇందులో రక్తపోటు, మధుమేహం, నోటి క్యాన్సర్, స్తన క్యాన్సర్, గర్భాశయ ముఖ క్యాన్సర్, క్షయవ్యాధి (%దీ%) స్క్రీనింగ్, రక్తహీనత స్క్రీనింగులు వుంటాయని అన్నారు. అలాగే యువతులు, మహిళల కోసం కౌన్సెలింగ్ సేవలు , సికిల్ సెల్ స్క్రీనింగ్ %ం% కౌన్సెలింగ్ సేవలు, మహిళలకు గర్భిణీ స్త్రీల కోసం గర్భధారణ సంరక్షణ తనిఖీలు, హిమోగ్లోబిన్ స్థాయి పరీక్షలు సహా గర్భధారణ సమయంలో ఆహారం %ం% సంరక్షణపై కౌన్సెలింగ్, తల్లి శిశు సంరక్షణ కార్డుల పంపిణీ, ప్రతిరక్షణ సేవలు పిల్లలకు అందించబడతాయని చెప్పారు.. అంతేకాకుండా ఆరోగ్య అవగాహన సదస్సులు, మానసిక ఆరోగ్యం, పోషణ, యువతులు, మహిళల కోసం ప్రత్యేకంగా నిర్వహించనున్నట్లు తెలిపారు. పోషణ కౌన్సెలింగ్ మరియు వెల్‌నెస్ సెషన్లు, మెగా రక్తదానం శిబిరం, ఆయుష్మాన్ భారత్ నమోదు , నిక్షయ మిత్ర వాలంటీర్ల నమోదు, ఆయుష్ క్లినిక్ , కౌమార బాలికలలో వచ్చే ఋతు సమస్యల పై ప్రత్యేకమైన అవగాహన సదస్సు నిర్వహించబడునని, కావున ఈ సదావకాశాన్ని అందరూ వినియోగించుకోవాలని ఆయన ఆ ప్రకటనలో వివరించారు.



# సీసీ రోడ్లు నిర్మాణానికి భూమి పూజ....

బొబ్బిలి బ్యూరో ఎల్లో సింగం ప్రతినిధి:-

బొబ్బిలి పురపాలికలో 15వ ఆర్థిక సంఘం నిధులతో పలు అభివృద్ధి పనులకు బొబ్బిలి పురపాలక చైర్మన్ రాంబార్కి శరత్ బాబు సోమవారం భూమిపూజ చేశారు. 12వ వార్డు దమ్మా వీధిలో రూ. 10.50 లక్షలతో సీసీ రోడ్డు, 9వ వార్డు దేవాంగుల వీధిలో రూ. 4.07 లక్షలు, 11వ వార్డు గొల్లపల్లిలో రూ. 3 లక్షలతో సీసీ రోడ్ల నిర్మాణాలకు ప్రారంభించారు. ఈ సందర్భంగా పురపాలక చైర్మన్ రాంబార్కి శరత్ బాబు మాట్లాడుతూ శంకుస్థాపన చేసిన పనులు వేగంగా పూర్తి చేయాలని సంబంధిత ఇంజనీరింగ్ అధికారులకు మరియు సంబంధిత కాంట్రాక్టర్లకు సూచించారు. ఈ కార్యక్రమంలో పురపాలక అసిస్టెంట్ ఇంజనీర్ వి.వి.ఎస్.ఎన్ గుప్తా, వార్డు కౌన్సిలర్లు, వార్డు ఇన్ ఛార్జ్ లు, టీడీపీ నాయకులు పాల్గొన్నారు..



# సెప్టెంబర్ 18 నుంచి కసుమూరు దర్గాలో గంధోత్సవం

- మూడు రోజుల ఉత్సవాలు..
- గంధోత్సవానికి భక్తులకు స్వాగతం
- సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి, వక్ఫ్ బోర్డు చైర్మన్ సమీక్ష
- అన్ని శాఖల సమన్వయంతో విస్తృత ఏర్పాట్లు
-పారిశుధ్యం, తాగునీరు, టాయిలెట్లు -ప్రాధాన్యంపై స్పష్టమైన ఆదేశాలు
- పార్కింగ్, ట్రాఫిక్ నియంత్రణకు ప్రత్యేక చర్యలుభద్రతకు ప్రత్యేక బందోబస్తు, సీసీ కెమెరాలు ఏర్పాటు ఆర్టీసీ ద్వారా ప్రత్యేక బస్సులు -రద్దీకి అనుగుణంగా ఏర్పాట్లు

సర్వేపల్లి:ఎల్లో సింగం

కసుమూరు శ్రీ హజరత్ మస్తాన్ వలి గంధోత్సవం సెప్టెంబర్ 18 నుంచి మూడు రోజుల పాటు జరుగనుంది. భక్తులు పెద్దఎత్తున పాల్గొనే ఈ ఉత్సవాన్ని దృష్టిలో ఉంచుకొని, అన్ని శాఖల అధికారులు సమన్వయంతో విస్తృత ఏర్పాట్లు చేపట్టాలని సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి, ఏపీ వక్ఫ్ బోర్డు చైర్మన్ షేక్ అబ్దుల్ అజీజ్ అధికారులను ఆదేశించారు. నెల్లూరు ఆర్%డ%బీ అతిథిగృహంలో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆర్డీఓ అనూషా, డీఎస్పీ ఘట్టమనేని శ్రీనివాసరావు, వక్ఫ్ బోర్డు ఇన్‌స్పెక్టర్ షేక్ ఖుదావన్, ఈఓ షేక్ షరీఫ్ తదితర అధికారులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా ప్రజలకే ప్రధాన ప్రాధాన్యతగా తీసుకుని అన్ని సదుపాయాలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. దర్గా ప్రాంగణంలో పారిశుధ్య పనులు నిరంతరంగా కొనసాగించాలని, తాగునీటి సరఫరాకు ఎలాంటి ఆటంకం లేకుండా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. భక్తుల కోసం మరుగుదొడ్ల ఏర్పాటును విస్తరించాలని, అవసరమైన చోట మొబైల్ టాయిలెట్లను ఏర్పాటు చేయాలని సూచించారు.



పార్కింగ్‌కు తగిన ఏర్పాట్లు చేసి ట్రాఫిక్‌కు అంతరాయం కలగకుండా చర్యలు తీసుకోవాలి. భక్తుల రక్షణ కోసం ప్రత్యేక పోలీస్ బందోబస్తును ఏర్పాటు చేయడంతో పాటు, ఉత్సవం అంతటా శాంతియుత వాతావరణం కొనసాగేలా చూసే బాధ్యతను అధికారులు తీసుకోవాలని సూచించారు. రద్దీ ఎక్కువగా ఉండే కారణంగా, ఆర్టీసీ సహకారంతో ప్రత్యేక బస్సులు నడిపేలా ముందస్తుగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అన్ని శాఖల సమన్వయంతో ఈ ఉత్సవాన్ని విజయవంతంగా నిర్వహించేందుకు అధికారులు పూనుకోవాలని, భక్తులకు ఎలాంటి అసౌక్యం కలగకుండా చూడాలని నేతలు తెలిపారు.

# మెగా డీఎస్సీలో 'బీసీ' సత్తా

- సత్ఫలితాలిచ్చిన మెగా డీఎస్సీ ఉచిత కోచింగ్
-బీసీ స్టడీ సర్కిళ్ల ఆధ్వర్యంలో ఆన్ లైన్, ఆఫ్ లైన్ శిక్షణ
-241 మంది బీసీ అభ్యర్థులు టీచర్లగా నియామకం
-సివిల్ సర్వీసెస్ కోచింగ్ తోనూ ప్రభుత్వ ఉద్యోగులు గా మరికొందరు
-ప్రభుత్వ ఉద్యోగాలుగా బీసీ యువతే లక్ష్యం : మంత్రి సవిత

అమరావతి : ఎల్లో సింగం

బీసీ నిరుద్యోగ యువత ప్రభుత్వ ఉద్యోగాల సాధనకు సీఎం చంద్రబాబునాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం తీసుకున్న సత్ఫలితాలిస్తున్నాయి. వివిధ పోటీ పరీక్షల నిమిత్తం బీసీ స్టడీ సర్కిళ్ల ద్వారా డీఎస్సీ, సివిల్స్ కోచింగ్ ను వెనుకబడిన తరగతుల నిరుద్యోగ యువతకు కూటమి ప్రభుత్వం శిక్షణ అందజేసింది. ఈ శిక్షణతో తాజాగా నిర్వహించిన డీఎస్సీ సహా పలు ప్రభుత్వ ఉద్యోగాల పోటీ పరీక్షల్లో బీసీ నిరుద్యోగ అభ్యర్థులు సత్తా చాటారు. కూటమి ప్రభుత్వం అందజేసిన శిక్షణను సద్వినియోగం చేసుకుంటూ, 241 మంది టీచర్ పోస్టులు సాధించగా, బ్యాంకు, పోలీసు సహా ఇతర ప్రభుత్వ పోస్టులను కూడా బీసీ అభ్యర్థులు సాధించారు. 2024 జూన్ లో అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం బీసీలకు వెన్నుదన్నుగా నిలిచింది. ముఖ్యంగా బీసీ యువతను ఉన్నత స్థానాల్లో నిలపాలన్న లక్ష్యంతో బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యలో బీసీ స్టడీ సర్కిల్ ద్వారా మెగా డీఎస్సీ, సివిల్స్ సర్వీసెస్ కు ఉచిత కోచింగ్ అందజేసింది. 16,347 టీచర్ పోస్టుల భర్తీకి రాష్ట్ర ప్రభుత్వం మెగా డీఎస్సీ నిర్వహణ చేపట్టింది. అత్యధిక ఉపాధ్యాయ పోస్టులను బీసీ నిరుద్యోగ యువత సాధించాలన్న లక్ష్యంతో బీసీ స్టడీ సర్కిళ్ల ద్వారా అన్ని జిల్లా కేంద్రాల్లోనూ ఉచిత కోచింగ్ సెంటర్లు ప్రారంభించింది. జిల్లా కేంద్రానికి సుదూరంలో ఉండే మహిళలు, ప్రభుత్వ, ప్రైవేటు ఉద్యోగాలు చేసుకునే వారి జిల్లా కేంద్రానికి సుదూరంలో ఉండే మహిళలు, ప్రభుత్వ, ప్రైవేటు ఉద్యోగాలు చేసుకునే వారి సౌలభ్యం కోసం ఆన్ లైన్ ద్వారా కూడా ఉచిత డీఎస్సీ శిక్షణ అందజేసింది. ఇలా ఆన్ లైన్, ఆఫ్ లైన్ ద్వారా 6,470 మందికి బీసీ స్టడీ సర్కిళ్ల ద్వారా మెగా డీఎస్సీ సన్నద్ధతకు ఉచిత శిక్షణ అందజేశారు. సివిల్ సర్వెసెస్ కు కూడా 83 మంది బీసీ అభ్యర్థులకు కూటమి ప్రభుత్వం ఉచిత శిక్షణ అందజేసింది. రాష్ట్ర స్థాయిలో విజయవాడలోని గొల్లపూడి బీసీ స్టడీ సర్కిల్ కార్యాలయంలో ఉచిత శిక్షణ అందజేసింది.

**241 మంది టీచర్లగా బీసీ బిడ్డలు...**

బీసీ యువత అత్యధిక ప్రభుత్వ ఉద్యోగాలు సాధించాలన్న సంకల్పంతో నిర్వహించిన ఉచిత డీఎస్సీ, సివిల్ సర్వీసెస్ శిక్షణ ఎంతో దోహదం చేసింది. బీసీ స్టడీ సర్కిళ్ల ఉచిత శిక్షణ కేంద్రాల ద్వారా 1,674 మందికి, ఆన్ లైన్ లో ద్వారా మరో 4,774 మందికి.. మొత్తం 6,470 మందికి ఉచిత శిక్షణ డీఎస్సీ శిక్షణ అందజేశారు. వారిలో 241 మంది బీసీ అభ్యర్థులు టీచర్లగా ఎంపికయ్యారు. కర్నూల్ నుంచి 36, అనకాపల్లి నుంచి 40, నెల్లూరు నుంచి 17, కృష్ణా నుంచి 10 మంది బీసీ అభ్యర్థులు టీచర్లగా ఎంపికయ్యారు. ఈస్ట్ గోదావరి నుంచి ఆరుగురు, చిత్తూరు నుంచి ఎనిమిది, పల్నాడు నుంచి ముగ్గురు, కడప నుంచి 12 మంది ఉపాధ్యాయులుగా నియమితులయ్యారు. పార్వతీపురం మన్యం,బాపట్ల, నంద్యాల నుంచి ఒక్కొక్కరు, అనంతపురం, ఏలూరు, శ్రీకాకుళం నుంచి ఏడుగురు చొప్పున, అన్నమయ్య, కోనసీమ నుంచి ముగ్గురు చొప్పున టీచర్ పోస్టులకు ఎంపికయ్యారు. గుంటూరు నుంచి 12 మంది, కాకినాడ నుంచి నలుగురు, ఎన్టీఆర్ జిల్లా నుంచి ఆరుగురు, ప్రకాశం నుంచి ఎనిమిది మంది గురువులుగా ఎంపికయ్యారు. సత్యసాయి జిల్లా నుంచి ఇద్దరు, తిరుపతి నుంచి 13 మంది, విశాఖపట్నం నుంచి అయిదుగురు, విజయనగరం నుంచి 14 మంది, వెస్ట్ గోదావరి 12 మంది బీసీ అభ్యర్థులుగా టీచర్లగా బాధ్యతలు చేపట్టనున్నారు.

***సత్ఫలితాలిచ్చిన సివిల్ సర్వీసెస్ కోచింగ్***

మెగా డీస్సీతో పాటు సివిల్ సర్వీసెస్ కోచింగ్ కూటమి ప్రభుత్వం అందజేసింది. రాష్ట్ర స్థాయిలో నిర్వహించిన ఈ కోచింగ్ వల్ల కూడా బీసీ నిరుద్యోగ యువత ఎంతో లబ్ధిపొందింది. కేవలం అయిదు నెలల పాటు సాగిన ఈ కోచింగ్ వల్ల గ్రూప్ 2 మెయిన్స్ కు 12 మంది, ఆర్.ఆర్.బి లెవల్ 1కు పది మంది, ఎఫ్.ఆర్.వో ప్రిలిమ్స్ కు ఇద్దరు, మెయిన్ కు ఒకరు అర్హత సాధించారు. ఆరుగురు అభ్యర్థులు పోలీసు కానిస్టేబుల్ ఉద్యోగాలు సాధించారు. ఆర్.ఆర్.బి లోకో పైలట్ గా మరో అభ్యర్థి ఎంపికయ్యాడు. బెల్, గేట్ లో ఒక్కొక్కరు అర్హత సాధించారు. ఎస్.ఐ ప్రిలిమ్స్ ఎగ్జామ్ లో మరో అభ్యర్థి విజయం సాధించాడు. ఇలా సివిల్ సర్వీసెస్ ఉచిత కోచింగ్ ను బీసీ అభ్యర్థులు సద్వినియోగం చేసుకున్నారు.



**ప్రభుత్వ ఉద్యోగులుగా బీసీ యువత**

అత్యధిక ప్రభుత్వ ఉద్యోగాల్లో బీసీ యువత స్థిరపడాలన్నదే సీఎం చంద్రబాబు లక్ష్యం. ఇందుకోసం ఇటీవల నిర్వహించిన మెగా డీఎస్సీ, సివిల్ సర్వీసెస్ కోసం బీసీ స్టడీ సర్కిళ్ల ఆధ్వర్యంలో ఉచిత కోచింగ్ నిర్వహించాం. ప్రభుత్వ సంకల్పాన్ని బీసీ యువత నిజం చేస్తూ, 241 మంది ఉపాధ్యాయులుగా నియమిమతులయ్యారు. సివిల్ సర్వీసెస్ కోచింగ్ వల్ల కూడా కొందరు బీసీ అభ్యర్థులు ప్రభుత్వ ఉద్యోగాలు సాధించారు. ఇదే స్ఫూర్తితో బీసీ స్టడీ సర్కిళ్ల ద్వారా పోటీ పరీక్షలకు సన్నద్ధమయ్యేలా బీసీ నిరుద్యోగ యువతకు శిక్షణ ఇవ్వనున్నాం. బీసీ నిరుద్యోగ యువతకు డీఎస్సీ, సివిల్ సర్వీసెస్ ఉచిత కోచింగ్ ఇచ్చినందుకు కేంద్ర ప్రభుత్వం ఏపీ బీసీ సంక్షేమ శాఖకు స్కోచ్ అవార్డు అందజేసింది.

## పోలీస్ కానిస్టేబుల్ అశోక్ కు గురుకుల ఉపాధ్యాయనిగా నియామకం...

బొబ్బిలి బ్యూరో ఎల్లో సింగం ప్రతినిధి:-

ఏడేళ్లుగా పోలీస్ కానిస్టేబుల్‌గా విధులు నిర్వర్తిస్తున్న బొబ్బిలి పోలీస్ కానిస్టేబుల్ ఎం. అశోక్ కృషి, పట్టుదలతో విశేష విజయాన్ని అందుకున్నారు. సామాజిక సంక్షేమ గురుకుల పాఠశాలలో టీజీటీ ((ట్రెయిన్డ్ గ్రాడ్యుయేట్ టీచర్)గా ఎంపిక కావడంతో ఆయనపై అభినందనలు వెల్లువెత్తుతున్నాయి.పోలీస్ శాఖలో కఠినమైన బాధ్యతల నడుమనూ నిరంతర విద్యాభ్యాసం కొనసాగించి, పోటీ పరీక్షల్లో ప్రతిభ కనబరిచి ఈ విజయాన్ని సొంతం చేసుకున్నారు. అశోక్ సాధించిన ఈ విజయం బొబ్బిలి యువతకు ప్రేరణగా నిలుస్తుందని సహచరులు, స్నేహితులు, బంధుమిత్రులు, స్థానిక ప్రజలు పేర్కొన్నారు.అభ్యాసం పట్ల ఆసక్తి, పట్టుదల ఉంటే ఏ కష్టాన్నైనా జయించవచ్చని అశోక్ నిరూపించారని పలువురు ప్రశంసించారు. కొత్త బాధ్యతల్లోనూ



సమాజానికి సేవ చేస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు.

## దీర్ఘకాల వ్యాధులకు దివ్య ఔషదం ఆయుర్వేదం

విజయవాడ,ఎల్లో సింగం

సైడ్ ఎఫెక్ట్స్ లేని వైద్య విధానమే ఆయుర్వేద ఔషద సేవనమని ప్రభుత్వ ఆయుర్వేద వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ నిర్మలా జ్యోతి బాయి అన్నారు.




జాతీయ ఆయుర్వేద దినోత్సవంను పురస్కరించుకుని ప్రభుత్వ ఆయుర్వేద వైద్య కళాశాల ఆధ్వర్యంలో సోమవారం విజయవాడ నగర వీధుల్లో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రన్సిపాల్ నిర్మలా జ్యోతి బాయి మాట్లాడుతూ నేటి స్పీడ్ యుగంలో ముఖ్యంగా యువత విపరీతమైన వత్తిడికి గురవుతున్నారని, వారి వత్తిడిని సహజ పద్ధతిలో తొలగించి ప్రశాంత జీవనం సాగించే వైద్యం ఆయుర్వేదంలో ఉందన్నారు

# భారతరత్న మోక్షగుండం విశ్వేశ్వరయ్య 165వ జయంతి

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎల్లో సింగం

కొత్తగూడెం టౌన్. 58 వ డైరెక్టర్ (పిఅండ్ పి) కే.వెంకటేశ్వర్లు మరియు వివిధ విభాగాల జనరల్ మేనేజర్లు మరియు అధికారులు, యూనియన్ నాయకులు పాల్గొని మోక్షగుండం విశ్వేశ్వరయ్య కాంశ్య విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వేడుకలలో పాల్గొన్న ఇంజనీర్ లను, ఇతర అధికారులను ఉద్దేశించి డైరెక్టర్ (పి అండ్ పి) కే.వెంకటేశ్వర్లు మాట్లాడుతూ మోక్షగుండం విశ్వేశ్వరయ్య చాలా నిరాడంబరమైనటువంటి స్థాయి నుంచి ప్రపంచం గర్వించదగ్గ ఇంజనీర్లలో ఒకరుగా ఎదగడం భారతదేశానికి ఎంతో గర్వకారణం అన్నారు. భారతదేశం యొక్క ఇంజనీరింగ్ నైపుణ్యాన్ని ప్రపంచానికి చాటి చెప్పినటువంటి మోక్షగుండం విశ్వేశ్వరయ్య జన్మదినాన్ని ఇంజనీర్స్ డే గా నిర్వహించుకోవడం ఎంతో సంతోషదాయకమని, అదేవిధంగా ప్రస్తుత యువత మోక్షగుండం విశ్వేశ్వరయ్య ని స్ఫూర్తిగా తీసుకొని ఇంజనీరింగ్ లో ప్రగతిని తీసుకురావడానికి తమ వంతు కృషి చేయడానికి పూనుకోవాలన్నారు. ఈనాడు భారతదేశంలో ప్రతిష్టాత్మకమైనటువంటి ఇంజనీరింగ్ ప్రాజెక్టులను చేపట్టడం కోసం పునాదులు వేయడం మోక్షగుండం విశ్వేశ్వరయ్య స్ఫూర్తితో కూడా సాగిందని చెప్పుకోవచ్చు అని తెలియజేశారు.ప్రతీ ఏడాది ఒకొక్క థీమ్ తో ఈ యొక్క ఇంజనీర్స్ డే చేసుకుంటున్నామని, ఈ ఏడాది "డీప్ టెక్ అండ్ ఇంజనీరింగ్ ఎక్సలెన్స్: డ్రైవింగ్ ఇండియాస్ టెక్డేడ్" అనే థీమ్ తో నిర్వహించుకుంటున్నామని, అదే విధముగా ఇంజనీర్లు ప్రస్తుతం ఉన్న నూతన టెక్నాలజీలను ఉపయోగిస్తూ విలువలతో కూడిన ఇంజనీరింగ్ పని తనం తో నాణ్యమైన ప్రాజెక్టులను నిర్మించి భావి తరాల వారికి అందించాలని తెలిపారు. సివిల్ డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో జిఎం(సివిల్) డి.వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో డైరెక్టర్ (పి అండ్ పి) కే.వెంకటేశ్వర్లు తో సిఎంఓఏఐ ప్రెసిడెంట్ టి.లక్ష్మిపతి గౌడ్, గుర్తింపు సంఘం (ఏఐటియూసి) బ్రాంచ్ సెక్రటరీ ఎస్వి.రమణ మూర్తి, ప్రాతినిధ్య సంఘం కార్పొరేట్ వైస్ ప్రెసిడెంట్ ఎస్.పితాంబర రావు జిఎం(పి అండ్ పి) కే. సాయి బాబు, జిఎం(సేఫ్టీ) సిహెచ్.శ్రీనివాస్, జిఎం(హెచ్ఆర్డి) టి.వెంకట రామి రెడ్డి, జిఎం(సిఎంసి) బి.శ్రీనివాస రావు, జిఎం(పర్సనల్) వెల్ఫేర్ అండ్ సిఎస్ఆర్ జి.వి.కిరణ్ కుమార్, జిఎం(ఈఈ సెల్) ఏజే మురళీధర రావు, సెక్రెటరీ(సింగరేణి



ఎడ్యుకేషనల్ సొసైటీ ) ఎస్.వెంకటా చారి, జిఎం(ఈ అండ్ ఎం) ఎస్.వి.రామ మూర్తి , జిఎం(ఆర్ అండ్ డి) ఎం.కనకయ్య, ఏజిఎం(సివిల్) రామ కృష్ణ, డిజిఎం(సివిల్) జి.సూర్యనారాయణ, ఇతర జిఎం లు, వివిధ విభాగాల ఇంజనీర్లు, అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రకృతి హరిత దీక్షురాలు "పారుల్" కి మదర్ తెరిసా సేవా పురస్కారం

## అభినందించిన మన్ కీ బాత్ కె. ఎన్.రాజశేఖర్ ప్రకృతి ప్రేమికుడు

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎల్లో సింగం




ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం విజయవాడలో జరిగినటువంటి మదర్ సర్వీసెస్ సొసైటీ 3 వ వార్షికోత్సవం సందర్భంగా ప్రకృతి హరిత దీక్ష తీసుకొని తీసుకొని మొక్కలను నాటుతున్నటు వంటి, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సెయింట్ మేరీస్ హైస్కూల్ విద్యార్థిని, రామవరం కు చెందిన ప్రకృతి హరిత దీక్షు రాలు చిరంజీవి కె.పారుల్ కి మదర్ తెరిసా సేవ రత్న అవార్డు 2025 ని ప్రధానం చేయడం జరిగినది.సేవా సంస్థ ఫౌండర్ మల్లాది ప్రసాద్ వారి యొక్క ఫౌండేషన్ సభ్యులకు ధన్యవాదాలు తెలుపుతూ తనకు ఓపిక ఉన్నంతకాలం చదువుకుంటూ మొక్కలు నాటుతాను అని పారుల్ చెప్పడం జరిగినది.. తనతో 2021వ సంవత్సరంలో మొక్కలు నాటించి మరియు తనకు ప్రకృతి హరిత దీక్ష ఇచ్చినటువంటి మొక్కల రాజశేఖర్ కి రుణపడి ఉంటాను అని చెప్పడం జరిగినది, ఈ సందర్భంగా మంకీ బాత్ రాజశేఖర్ ప్రకృతి ప్రేమికులు ప్రతి ఒక్కరు కూడా ఈ చిన్నారినీ ఆదర్శంగా తీసుకొని మొక్కలు నాటి సంరక్షణ చేసి ప్రకృతి సేవలు చేయాలని కోరారు, ప్రకృతి హరిత దీక్ష గౌరవ సలహాదారులు సంగం వెంకట పుల్లయ్య, షేక్ దస్తగిరి, లగడపాటి రమేష్ చంద్, సతీష్ , గౌస్ బాయ్, ఇంగ్లీష్ మీడియా బాలు, యంగ్ ఇండియన్ బాలు ప్రకృతి ప్రేమికులు బరిగెల భూపేష్ వరల్డ్ ఎన్విరాన్మెంట్ ఆర్గనైజేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు, ముత్యాల క్రాంతి నాయుడు రాష్ట్ర కార్యదర్శి,మహమ్మద్ ముస్తాఫా రామవరం పరిరక్షణ సమితి అధ్యక్షులు, తూముల శ్రీనివాస్ ప్రజాకవి, జి. సుగుణ రావు ప్రకృతి వైద్యులు, ప్రముఖ యోగ మాస్టర్ కొచ్చర్ల కమలరాణి తదితరులు పారుల్ నీ, తన తల్లిదండ్రులను అభినందించారు.

# గురజాడ జయంతి రాష్ట్ర ఉత్సవంగా జరగాలి - భీశెట్టి

## ఎమ్మెల్యే బేబినాయనకు వినతి

బొబ్బిలి బ్యూరో ఎల్లో సింగం ప్రతినిధి:-



సమాజంలోని సామాజిక మార్పుకోసం తన పదునైన రచనలతో ప్రజా చైతన్యం కోసం కృషి చేసిన మహా కవి గురజాడ అప్పారావు జయంతిని రాష్ట్ర ప్రభు త్వం రాష్ట్ర పండగలా చేసేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తో మాట్లాడాలని జిల్లా పౌర వేదిక అధ్యక్షుడు భీశెట్టి బాబ్జి ఎమ్మెల్యే బేబినాయన ను కోరారు.సోమవారం పౌరవేదిక బృందంతో కలిసి వినతిపత్రం అందజేసిన అనంతరం విలేకరులతో మాట్లాడుతూ ప్రముఖుల జయంతి, వర్ధంతి లను రాష్ట్ర ప్రభుత్వం వేడుకలు గా చేసే లిస్టులో లేదని జీఓ నెంబర్ 689 తేదీ 10-4-2025 న విడుదల చేసిన ఈ జీఓ లో గురజాడ అప్పారా వు పేరు లేకపోవడంతో గురజాడ అభిమానులు,జిల్లా ప్రజలు ఆవేదన చెందుతున్నారని భీశెట్టి అన్నారు, సెప్టెంబర్ 21 ఆదివారం జరగనున్న గురజాడ అప్పారావు 163 వ జయం తిని రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర ఉత్సవం లా నిర్వహించాలని జిల్లాలోని ఎమ్మె ల్యేలకు,మంత్రి కొండపల్లి శ్రీనివాస్ కు నివేదికను అందజేస్తామని తెలిపారు, ప్రజల అభి ప్రాయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్లేందుకు ఈనెల17 న బుధ వారం విజయనగరం లో గురజాడ అ ప్పారావు విగ్రహం వద్ద దీక్ష చేపడతా మని ప్రకటించారు. ఎమ్మెల్యే బేబినా యన ను కలిసిన వారిలో పౌరవేదిక వర్కింగ్ ప్రెసిడెంట్ పిడకల ప్రభాకరరా వు, ఇప్పలవలస గోపి,తుమ్మగంటి రా మ్మోహన్ రావు,తాత్రాజు రాజారావు, బోర రమేష్,తదితరులు పాల్గొన్నారు.

# జాతీయసేవ రత్న అవార్డు అందుకున్న నక్కాన మాధవరావ !

బొబ్బిలి బ్యూరో ఎల్లో సింగం ప్రతినిధి-



దాసరి నారాయణరావు కళా అకాడ మీ వ్యవస్థాపక అధ్యక్షులు మరియు సినీ దర్శకులు కళా భూషణ్ డా.పి.ఏ భాస్కరరావు ఆధ్వర్యంలో విశాఖపట్నం లో సేవా రత్న అవార్డును ఆదివారం నిర్వహించిన కార్యక్రమంలో బొబ్బిలికి చెందిన సామాజికవేత్త నక్కాన మాధవ రావు కు నందమూరి తారక రామారా వు జాతీయ సేవా రత్న అవార్డు పైడా విద్యాసంస్థల చైర్మన్ పైడా కృష్ణ ప్రసాద్, వివిధ రంగాలకు చెందిన వారి చేతుల మీదుగా జాతీయ సేవారత్న అవార్డు అందుకున్నారు.ఈ అవార్డు అందుకు న్న మాధవ్ కు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బీజేపీ అధ్యక్షులు పి.వి.ఎన్ మాధవ్ మరియు బొబ్బిలి ఎమ్మెల్యే బేబినాయన, ఏబీవీ పీ నాయకులు,వివిధ రంగాలలో ఉన్న నాయకులు, పలువురు సామాజికవేత్తలు ,స్నేహితులు, అభినందనలు తెలియ జేశారు...

# మండల ప్రజా సమస్యలపై ఎమ్మెల్యే ప్రత్యేక ఫోకస్

సీతంపేట (ఎల్లో సింగం) :



సీతంపేట మండలం లో ఇప్పటికే అభివృద్ధి వేగంగా పరుగులు పెడుతుండగా అభివృద్ధి తో పాటు ప్రజా సమస్యలపై ఎమ్మెల్యే నిమ్మక జయకృష్ణ ప్రత్యేక దృష్టి సారించారు. సోమవారం రోజు మొత్తం మండలంలో ప్రత్యేక సమయాన్ని కేటాయించి ప్రజలు మరియు కార్యకర్తలు వారికి ఉన్న వ్యక్తిగత సమస్యలు ఆయా గ్రామాలు వారీగా ఉన్న సమస్యల పై సీతంపేట క్యాంపు ప్రత్యేక సమయాన్ని కేటాయించి ప్రజలు మరియు కార్యకర్తలు వారికి ఉన్న వ్యక్తిగత సమస్యలు ఆయా గ్రామాలు వారీగా ఉన్న సమస్యల పై సీతంపేట క్యాంపుకార్యాలయంలో ఎమ్మెల్యే జయకృష్ణ వినతులు స్వీకరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ మరిన్ని సమస్యల పై పరిష్కారానికి మార్గాలు చూపుతానంటూ భరోసానిచ్చారు.గ్రామాల్లో ఏ సమస్య ఉన్నా తమ దృష్టికి తీసుకురావాలని తమ కార్యాలయంలో నిరంతరం సిబ్బంది పర్యవేక్షిస్తున్నారని తెలిపారు. ఇంకా గ్రామాల్లో రోడ్లు అవసరం ఉన్నాయా అని ఆరా తీశారు. పలు గ్రామాల్లో నూతన గ్రామ పంచాయతీ భవనాలు , పలు అభివృద్ధి కార్యక్రమాలకు సంబంధించిన అంశాలను ఎమ్మెల్యేవద్దకుతీసుకొచ్చారు.గ్రామాల్లో ఏ సమస్య ఉన్నా తమ దృష్టికి తీసుకురావాలని తమ కార్యాలయంలో నిరంతరం సిబ్బంది పర్యవేక్షిస్తున్నారని తెలిపారు. ఇంకా గ్రామాల్లో రోడ్లు అవసరం ఉన్నాయా అని ఆరా తీశారు. పలు గ్రామాల్లో నూతన గ్రామ పంచాయతీ భవనాలు , పలు అభివృద్ధి కార్యక్రమాలకు సంబంధించిన అంశాలను ఎమ్మెల్యేవద్దకుతీసుకొచ్చారు. ఈకార్యక్రమంలో ఎఎంసి చైర్మన్ బిడ్డిక సంధ్యారాణి ఐటిడిపి నియోజకవర్గ సమన్వయకర్త ఇమరక పవన్ నిమ్మక నాగేశ్వరరావు కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# వైసీపీ నుండి జనసేనలోకి 40 కుటుంబాలు చేరిక

సీతంపేట సెప్టెంబర్ 15(ఎల్లో సింగం) :



వీరఘట్టం మండలం యూ వెంకంపేట పంచాయతీ సి ఎస్ ఆర్ పేట గ్రామానికి చెందిన వైసిపి వార్డు మెంబర్లు కార్యకర్తలు జనసేన లోకి భారీ చేరికలు జరిగాయి. ఈ నేపథ్యంలో సిఎస్ ఆర్ పేట గ్రామంలో వైసీపీకి చెందిన సుమారు 40 కుటుంబాల ప్రజలు సోమవారం జనసేన పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. ఈ మేరకు పార్టీలో చేరిన వారికి పాలకొండ ఎమ్మెల్యే నిమ్మక జయకృష్ణ పార్టీ కండువాలు మెడలో వేసి సాధారంగా ఆహ్వానించారు. పార్టీ బలోపేతానికి కృషి చేయాలని కోరారు. పార్టీ తరఫున అన్ని విధాల ఆదుకుంటామని వారికి ఎమ్మెల్యే హామీ ఇచ్చారు.

# నెరేడుచర్ల ఏం పి పి స్కూల్లో ప్రధాన ఉపాధ్యాయులు సాంబశివుడు పై చర్యలు తీసుకోవాలి

## జిల్లా ఉప విద్యా అధికారులుకి వినతిపత్రాన్ని అందజేసిన. ఎసి,ఎస్టీ,బీసీ,మైనారిటీ విద్యార్థి ఐక్యవేదిక

ఉమ్మడి కర్నూలు జిల్లా
డోన్ నియోజకవర్గం ప్యాపిలి మండలం
సెప్టెంబర్ 15 ఎల్లో సింగం

విధ్యార్థి సంఘాలపైన తప్పుడు ఆరోపణలు చేస్తూన్న ప్యాపిలి మండలం, నెరేడుచర్ల గ్రామములోని ఏం పి పి స్కూల్లో పని చేస్తున్న ప్రధాన ఉపాధ్యాయులు సాంబశివుడు పై చర్యలు తిసుకోవాలి అని జిల్లా ఉప విద్యా అధికారులు గారికి వినతిపత్రాన్ని అందజేసిన. ఎసి,ఎస్టీ,బీసీ ,మైనారిటీ విద్యార్థి ఐక్యవేదికఎసి,ఎస్టీ,బీస ,మైనారిటీ విద్యార్థి ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షులు ఇమిడి లక్ష్మణ్ సాయి మాట్లాడుతూ టీచర్స్ డే సంధర్భంగా ప్యాపిలిలో జరిగినటువంటి ఉపాధ్యాయుల సన్మాన కార్యక్రమములో సాంబశివుడు ప్రధాన ఉపాధ్యాయులు ప్రసంగిస్తూ విద్యార్థి సంఘాలపై ఆరోపణలు చేశారు. ఆరోపణలు ఏమనగా స్కూళ్లలోకి సంఘాల వారు వచ్చి బ్లాక్ మెయిల్ చేస్తూ మమ్మల్ని ఇబ్బంది పెడుతున్నారని తప్పుగా ఒక కార్యక్రమములో అన్ని సంఘాలపై ఆరోపించి మా ఆత్మ గౌరవాన్ని దెబ్బతీయడం జరిగింది. విద్యార్థుల భోజనం విషయంలో మరియు వివిధ విషయాలపైన విధ్యార్థి సంఘాల వారు జోక్యం చేసుకుంటున్నారు అని అన్ని విద్యార్థి సంఘాలపై తప్పుడు ఆరోపణలు చేసారు. ఆ విధంగా ఏ విధ్యార్థి సంఘాల వారు చేస్తున్నారో వారిపై ఆరోపణలు చేయాలి గాని ఇలా అన్ని సంఘాల వారిని నిందించడం సరికాదు అని ఎసి,ఎస్టీ,బీసీ,మైనారిటీ విద్యార్థి ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షులు ఇమిడి లక్ష్మణ్ సాయి అన్నారుఒకరు ఏదో మాట్లాడినరు అని అన్ని సంఘాలను అనడం సరికాదు.మరి మీ టీచర్లు సంఘాలు ఏమీ అన్న సరిగ్గా ఉన్నాయా అని మిము అంటే ఎలా ఉంటుంది.మరి టీచర్లు విద్యార్థిని లతో అసభ్యంగా మాట్లాడటం,అత్యాచారలు జరుగుతున్నాయి మరి మిము కూడా మీ టీచర్లు ఇంతేనా అంటే మీకు ఎలా ఉంటుంది.టీచర్లు సంఘాలు కూడా సరిగా విధులకు హాజరు కాకుండా విద్యార్థులకు సరిగా పాఠాలు చెప్పడం లేదు అంటే మీకు ఎంత రోషాలు వస్తాయో.మరి ఒక టీచర్ తప్పుగా చేస్తే అందరి టీచర్లు ను అంటే మీకు ఎలా ఉంటుందో చెప్పండి.కావున సంఘాలు గా మిము ఎవరు తప్పు చేస్తే వారి గురించే మాట్లాడుతం అని ప్రధాన ఉపాధ్యాయులు మరియు ఆంధ్రప్రదేశ్ టీచర్ ఫెడరేషన్ నాయకులు సాంబశివుడు ను ప్రశ్నించారు.సాంబశివుడు పై తక్షణమే చర్యలు చెపేటెంత వరకు ఎసి,ఎస్టీ,బీసీ,మైనారిటీ విద్యార్థి ఐక్యవేదిక వదిలే ప్రశక్తి లేదని తెలిపారు.ఈ విషయం పై ఆంధ్రప్రదేశ్ చీఫ్ సెక్రెటరీ ఎడ్యుకేషన్ డిపార్ట్మెంట్,నంద్యాల జిల్లా కలెక్టర్,నంద్యాల జిల్లా విద్య అధికారులు దృష్టికి తీసుకెళ్తున్నం అని విద్యార్థి ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షులు ఇమిడి ఇమిడి లక్ష్మణ్ సాయి తెలిపారు.కావున విద్య శాఖ అధికారుల వారు మా ఈ విన్నపాన్ని స్వీకరించి మాపై అనగా అన్ని సంఘాల వారిపై తప్పుడు ఆరోపణలు చేసిన సాంబశివుడు అనే ప్రధాన ఉపాధ్యాయులు గారిపై చట్ట పరమైన చర్యలు తీసుకోవాలని ఎస్సి, ఎస్టీ, బి.సి. మైనార్టి విద్యార్థి ఐక్యవేదిక తీవ్రంగా ఖండిస్తూ మిమ్మల్ని తక్షణమే చర్యలు తీసుకోవాలని కోరడమైనది. లేని పక్షాన ఈ విషయంపై పోరాటం ఉధృతం చేస్తామని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో విద్యార్థి నాయకులుపవన్,వెంకటేష్,కిరణ్,వంశీ,మనోజ్,గోపీనాథ్ తదితరులు పాల్గొన్నారు.



# అంతర్ పంటల సాగుతో రైతుల ఆర్థికాభివృద్ధి సాధ్యం

## కలెక్టర్ జితేష్ వి. పాటిల్.

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎల్లో సింగం

అశ్వరావుపేట : అంతర పంటల సాగుతో రైతులు ఆర్థిక అభివృద్ధి సాధ్యమవుతుందని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అన్నారు.సోమవారం అశ్వరావుపేట నియోజకవర్గం లోని ములకలపల్లి మండలం మూక మామిడి పంచాయతీ పరిధిలోని గుట్టగూడెం గ్రామంలో "మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం" కింద చేపట్టిన వెదురు సాగును జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ రైతులు కనితి భద్రయ్య, కనితి రాధా, కనితి పొట్టమ్మల పొలాల్లో స్వయంగా వెదురు మొక్కలు నాటి, గ్రామీణ వ్యవసాయ రంగంలో కొత్త అవకాశాలను సృష్టించేందుకు రైతులు ముందుకు రావాలని సూచించారు. అనంతరం మొగరాల గొప్ప గ్రామంలో రైతు కీసర సుజాత వెదురు సాగును మొక్కను నాటి ప్రారంభించారు .అనంతరం కుంద్రు వెంకటమ్మ ఎకరం పొలంలో సాగు చేస్తున్న మునగ తోటను, గడ్డం వారి గుంపు గ్రామంలో రైతు కొమ్ము బుచ్చన్న సాగు చేస్తున్న రెండెకరాల మునగ పంటను పరిశీలించారు. ఈ సందర్భంగా రైతులతో మాట్లాడిన కలెక్టర్ , "ప్రతి రైతు సంప్రదాయ పంటలతో పాటు కొత్త పంటలను ప్రయత్నించాలి. అంతర్ పంటల సాగు ద్వారా తక్కువ భూమిలోనూ అధిక ఆదాయం పొందవచ్చు. ఆయిల్ పామ్ తోటల్లో మునగ, బెండలను వేసుకుంటే అదనపు ఆదాయం వస్తుంది. వెదురు సాగులో పెసలు, బొబ్బర్లు, మినుములు, రాగి వంటి పంటలు వేసుకుంటే కుటుంబ ఆదాయం మరింతగా పెరుగుతుంది అని అన్నారు.రైతు వేసే ప్రతి పంట కేవలం మీ కుటుంబానికే కాదు, గ్రామ ఆర్థికాభివృద్ధికి కూడా దోహదపడుతుంది. కొత్త పంటలపై నమ్మకం పెట్టుకుని సాగు చేస్తే తప్పకుండా మంచి ఫలితాలు వస్తాయి. వెదురు సాగుకు మార్కెట్లో డిమాండ్ ఎక్కువగా ఉంది. మీరు పండించే వెదురును బెండలంపాడు బ్యాంబు క్లస్టర్ ద్వారా తయారీ ఉత్పత్తులకు వినియోగించి సులభంగా మార్కెటింగ్ చేయవచ్చు. దీని ద్వారా మీరు స్థిరమైన ఆదాయం పొందడమే కాకుండా గ్రామంలోనే ఉపాధి అవకాశాలు కూడా సృష్టించవచ్చు అని అన్నారు.ఈ పర్యటనలో కలెక్టర్ మూక మామిడి గ్రామపంచాయతీ భవన నిర్మాణ పనులను పరిశీలించి సంబంధిత అధికారులను త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు.ఈ పర్యటనలో కలెక్టర్ వెంట స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన, తాసిల్దార్ గన్యా నాయక్, ఎంపీ ఓ వెంకటేశ్వర్లు, ఏటీఎం వెంకయ్య, ఏపీవో హుస్సేన్, ఎల్ డి ఎం సమ్మక్క మరియు రైతులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



# గ్రామాలకు రవాణా సౌకర్యం మెరుగుపడితేనే అభివృద్ధి

## కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎల్లో సింగం

కొత్తగూడెం టౌన్ .రూ.4.29 కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపన, ప్రారంభోత్సవం చేసిన ఎమ్మెల్యే. ప్రజలకు కావాల్సిన వైద్యం, వైద్యం, రహదారులు, విద్యుత్ వంటి కనీస మౌలిక సదుపాయాలు కల్పించి ప్రతి పల్లెను ప్రగతివైపు పరుగులు పెట్టిస్తానని కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు అన్నారు. లక్ష్మీదేవిపల్లి మండలం హేమచంద్రాపురం, కోరుకొండ, లోతువాగు, ప్రశాంతి నగర్, శేషగిరినగర్, తెలగారమవరం పంచాయతీల పరిధిలోని పలుగ్రామాల్లో రూ.4.29 కోట్ల ఎస్ సి పి, ఎన్ఆర్ఈజిఎస్ పథకాల్లో మంజూరైన నిధులతో చేపట్టనున్న రోడ్లు, డ్రైనేజీలు, ప్రభుత్వ భవనాలు, కల్వర్టుల నిర్మాణ పనులకు శంకుస్థాపన, పూర్తయిన పనులను సోమవారం అయన ప్రారంభించారు. ఈ సందర్బంగా జరిగిన శంకుస్థాపన, ప్రారంభోత్సావాల సభల్లో కూనంనేని మాట్లాడారు. పల్లె రహదారులు, గ్రామాల అనుసంధాన రహదారులు, ప్రధాన రహదారుల నిర్మాణంపై ప్రత్యేక ద్రుష్టి సారించి దశలవారీగా నిర్మాణాలు పూర్తి చేస్తున్నామన్నారు. రహదారుల సౌకర్యం మెరుగు పడితేనే గ్రామాలు అభివృద్ధి సాధిస్తాయని, ప్రతి గ్రామం, పంచాయతి కేంద్రాలలో హెల్త్ సెంటర్లు, అంగన్వాడీ కేంద్రాలు, పాఠశాలలు, గ్రామపంచాయతి కార్యాలయాలు, కమ్యూనిస్టుయి హాళ్లు, ప్రభుత్వ సేవాకేంద్రాలకు సొంత భవనాలు ఏర్పాటు చేసేందుకు కృషి జరుగుతోందని తెలిపారు. ప్రజల నమ్మకానికి అనుగుణంగా వారి సంక్షేమం, నియోజకవర్గ అభివృద్ధికోసం అహర్నిశలు శ్రమిస్తున్నానని, అభివృద్ధి నిధులు రాబట్టేందుకు ఏ అవకాశం వచ్చినా పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవడం జరుగుతోందన్నారు. శంకుస్థాపనలు జరిగిన పనులు నాణ్యతా ప్రమాణాలతో పదికాలాలపాటు ప్రజలకు




ఉపయోగపడేలా నిర్మాణాలు జరగాలని, అందుకు అధికారులు బాధ్యతాయుతంగా పని చేయాలని, పనులను నిత్యం పర్యవేక్షించాలని ఆదేశించారు. ప్రజలుసైతం పనులపై ద్రుష్టి సారించాలన్నారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా, జిల్లా కార్యవర్గ సభ్యులు చంద్రగిరి శ్రీనివాసరావు, కంచర్ల జమలయ్య, సిపిఐ మండల కార్యదర్శి దీటి లక్ష్మీపతి, నునవత్ గోవిందు, కాంగ్రెస్ నాయకులు నాగ సీతారాములు, తూము చౌదరి, వీరబాబు, మండే వీరహన్మంతరావు, పీఏసీఎస్ ఉపాధ్యక్షులు కూచిపూడి జగన్, పూణె%శీ% శ్రీనివాస్, అధికారులు అంకుబాబు, శిరీష, శ్రీనివాసరావు, రామకృష్ణ, రఘురామయ్య, వెంకటస్వామి, అమ్మ సాంబయ్య, శివలాల్ తదితరులు పాల్గొన్నారు.

# రైతులను ఆదుకోండి, సహాయం చేయండి

## పాల్వంచ కో-ఆపరేటివ్ సొసైటీ ఉపాధ్యక్షులు కాంపెల్లి కనకేష్ పటేల్

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎల్లో సింగం

పాల్వంచ. సొసైటీ కార్యాలయం వద్ద యూరియా బస్తాల కోసం రైతులు దూర ప్రాంతాల నుండి ఉదయాన్నే వచ్చి రాత్రి వరకు నీళ్లు లేక, తిండి లేక క్యూ లైన్ లో నిలబడి ఇబ్బంది పడటం చూసి బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు, పాల్వంచ కో-ఆపరేటివ్ సొసైటీ ఉపాధ్యక్షులు కాంపెల్లి కనకేష్ పటేల్ వారికి భోజన సదుపాయం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతే దేశానికి వెన్నుముక, రైతు లేనిదే రాజ్యం లేదు, రైతు ఆరుగాలం కష్టపడి దాన్యం పండిస్తేనే మన నోట్లోకి ఐదు వేళ్ళు వెళతాయి. రైతు వ్యవసాయం చేయడం ఆపేస్తే మనం ఆకలి కేకలతో అలమటిస్తాం ఈ విషయాన్ని ప్రతి ఒక్కరు గుర్తించి ఎవరికి చేతనైనంతవరకు వారు రైతులకు సహాయం చేయాలని ఇది నేను సమాజానికి చెప్పడమే కాకుండా ఆచరించి చూపించాలనే ఉద్దేశంతో గత 45 రోజులుగా తెలంగాణ రాష్ట్రంలో, ఈ కాంగ్రెస్ ప్రభుత్వంలో సొసైటీ కార్యాలయాల వద్ద యూరియా బస్తాల కోసం రైతులు దూర ప్రాంతాల నుండి ఉదయాన్నే బయలుదేరి వచ్చి నీళ్ళు లేక, తిండి లేక రాత్రి వరకు క్యూ లైన్ లో వేచి ఉండి, అరిగోశ పడుతూ కష్టాలు పడటాన్ని చూసి చలించిపోయి ఈ పాల్వంచ మండల రైతుల కోసం ఏదైనా చేయాలనే ఉద్దేశంతో నాకు చాతనైనంతలో ఈ భోజన వసతిని ఏర్పాటు చేయడం జరిగిందని, నిత్యం తెలంగాణ రాష్ట్ర ప్రజలకు మంచి చేయాలని చూసే కేసీఆర్, కేటీఆర్ ల ఆశయాలకు అనుగుణంగా, బిఆర్ఎస్ పార్టీ నాయకులు తన్నీరు హరీష్ రావు, వద్దిరాజు రవిచంద్ర ఇండ్ల దగ్గరికి దూర ప్రాంతాల నుంచి వచ్చే ప్రజలు ఆకలికి అలమటించకూడదని వారు ఏర్పాటు చేస్తున్న భోజన సదుపాయాన్ని ప్రత్యక్షంగా చూసి నేను ఇక్కడ రైతుల కోసం ఈ భోజన వసతిని ఏర్పాటు చేయడం జరిగిందని, నేను చేస్తున్న ఈ కార్యక్రమాన్ని చూసి ఇంకొందరు దాతలు, బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు రైతుల కష్టాన్ని గుర్తించి వారిని ఆదుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నానని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఈ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుండి రాష్ట్ర ప్రజలకు సుఖసంతోషాలు కరువయ్యాని, ముఖ్యంగా రైతుల యూరియా కష్టాలను చూస్తుంటే 2004 నుండి 2014 వరకు పరిపాలించిన కాంగ్రెస్ పార్టీ కాలంలో రైతులు ఎరువుల కోసం క్యూ లైన్ లో చెప్పులు పెట్టి రోజుల తరబడి తిండి, తిప్పలు, నిద్రాహారాలు మాని పోలీసుల లాఠీ చార్జీల రుచి చూసి జైల్లకు కూడా వెళ్లడం జరిగిందని, 2014 నుండి 2023 వరకు కేసీఆర్ పాలనలో రైతుల కష్టాలను గుర్తించిన ఆయన మన రాష్ట్రానికి కావాల్సినంత యూరియాని తెప్పించి తొమ్మిదిన్నర సంవత్సరాల కాలంలో రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా, క్యూలైన్లు లేకుండా అడిగినంత ఎరువులను అందించారు. 2023 లో జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో కేసీఆర్ అప్పుడే చెప్పారు మీరు కాంగ్రెస్ పార్టీకి ఓటు వేస్తే మళ్లీ కష్టాలు పడాల్సి వస్తుందని, ఆయన చెప్పినది అక్షర సత్యం అని అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఈ 21 నెలల కాలంలోనే ప్రజలను ఎన్ని ఇబ్బందులకు గురిచేస్తున్నదో ప్రత్యక్షంగా చూస్తున్నారని, గత 45 రోజులుగా రైతులు యూరియా కోసం సొసైటీ కార్యాలయాల వద్ద పడిగాపులు కాస్తుంటే ఈ కాంగ్రెస్ ప్రభుత్వం నిమ్మకు నీరు ఎత్తినట్టుగా వ్యవహరిస్తున్నదని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎప్పుడు తన ముఖ్యమంత్రి పదవిని మహేష్ కుమార్ గౌడ్ లేదా ఉత్తమ్ కుమార్ రెడ్డి ఎక్కడ లాక్కుంటారోననే భయంతో తన సీఎం కుర్చీని



కాపాడుకోవడానికి, తను సీఎం పదవిలో ఎంతకాలం ఉంటాడో తెలియదు కాబట్టి దీపం ఉండగానే ఇల్లు చక్కదిద్దుకోవాలనే చందంగా తన సోదరులను పెట్టుకొని ఆర్.ఆర్ టాక్స్ లు వసూల్ చేసుకోని లక్షల కోట్లు సంపాదించుకోవడానికి ప్రాధాన్య మిస్తున్నారని, ఎన్నికలప్పుడు ఓట్ల కోసం ప్రజల వద్దకు వెళ్లి దండాలు పెట్టిన అధికార కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇప్పుడు ఎక్కడికి వెళ్లారని, మళ్ళీ ఎన్నికలు వస్తేనే ప్రజలు గుర్తుకు వస్తారా అని, రైతుల కష్టాలు పడుతుంటే వారిని పట్టించుకోరా అని తక్షణమే ఈ కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు సరిపడా యూరియా అందించాలని, యూరియా అందించడం చేతకాకపోతే గద్దె దిగిపోవాలని డిమాండ్ చేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు సంగ్లోత్ రంజిత్, మారుమూళ్ల కిరణ్, కొత్తచెరువు హర్షవర్ధన్, పూజాల ప్రసాద్, ఆలకుంట శోభన్, అడపా సత్యనారాయణ, తోట లోహిత్ సాయి, పోసారపు అరుణ్, కుమ్మరికుంట్ల వినోద్, గోవాడ గుణ చరిత్, గజ్జెల రితిక్, కొండే మనోజ్, కూరెల్లి మురళి మోహన్, ఆలి, బర్ల క్రాంతి, కొమ్మాలపాటి నిఖిల్, గద్దం శ్రీకాంత్, తోట సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## ముందస్తు టి.బి వ్యాధి నిర్ధారణ పరీక్షలు చేయించుకోవాలి

### డాక్టర్ పవన్ కుమార్, డాక్టర్ విజయ్

గుర్రంకొండ ఎల్లో సింగం

ప్రస్తుతం టి. బి. (క్షయ )వ్యాధికి మందులు తింటూ చికిత్స లో ఉన్న రోగుల కాంటాక్ట్స్ (కుటుంబ సభ్యులు, రోగితో సన్నిహిత సంభందం గల వారు ) మరియు షుగర్ వ్యాధితో ఉన్నవారు, పొగ త్రాగే వారు, మధ్యపాణం సేవించువారు, క్యాన్సర్, డయాలసిస్, ఎత్తుకు తగ్గ బరువు లేనివారు, దీర్ఘ కాలిక వ్యాధులు తో బాధపడుతున్న మంచానికే పరిమితం ఐన వారు తప్పనిసరిగా సి. వై. టీబి పరీక్ష(కటానియస్ ట్యూబర్కులిన్) చేయించుకోవాలని తరీగొండ పీ. హెచ్. సి.వైద్యులు డాక్టర్ విజయ్ , మరియు డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ మహమ్మద్ రఫీ, టీబి పర్యవేక్షకులు నాగిరెడ్డి అన్నారు.సోమవారం మండల కేంద్రం లోని తరీగొండ ప్రభుత్వ ఆస్పత్రి ప్రాంగణం లో లి కటానియస్ ట్యూబర్కులిన్ లిటీబి టెస్టింగ్ శిబిరాన్ని నిర్వహించడం జరిగింది. ప్రస్తుతం టి. బి వ్యాధికి చికిత్స తీసుకుంటూ ఉన్న రోగుల కుటుంబ సభ్యులు 18సంవత్సరాల పై బడిన వారికి సై. టీబి పరీక్ష నిర్వహించడం జరుగుతుంది అన్నారు. కేవలం 0.1ఎమ్ ఎల్ మందును ముంజెతి భాగం లో చర్మం పొరలలో ఇవ్వడం జరుగుతుంది. 48గం అనంతరం పరీక్ష చేసిన ప్రదేశం లో 48-72 గంటల తరువాత నిర్ధిష్ట పరిమాణం కంటే ఎర్రటి బోడిపే ఏర్పడితే టీబీ వ్యాధి సంక్రమణ గా నిర్ధారణ చేయడం జరుగుతుంది. ఎవరికైతే పాజిటివ్ ఫలితం వస్తుందో వారికి భవిష్యత్ లో టి. బి జబ్బు తప్పనిసరిగా వచ్చే అవకాశం ఎక్కువ గా ఉంటుంది. అందువల్ల వారికి భవిష్యత్ లో టి. బి రాకుండా ఉండేందుకే ఈయొక్క సై. టీబి పరీక్షలు నిర్వహించి టి. బి. రాకుండా




ముందస్తుగా 3నెలలు పాటు మందులు ఇవ్వడం జరుగుతుంది. ఈరోజు మొత్తం 50 మందికి పరీక్షలు నిర్వహించడంజరిగింది. మందులు ఉచితంగా ఇవ్వడం జరుగుతుంది అన్నారు. కావున ప్రజలు (టీబి రోగితో సంబంధం గల వారు ) స్వచ్ఛందంగా ముందుకు వచ్చి ఈ పరీక్షలు చేయించుకుని భవిష్యత్ లో టి. బి వ్యాధికి గురి కాకుండా ముందస్తు చికిత్స పొందవచ్చును అన్నారు. సై. టీబి పరీక్షలు అన్ని సచివాలయం లలో ఉన్న ఏ. ఎన్. ఎమ్ ల దగ్గర ఉచితంగా ఎప్పుడైనా వేస్తారు, మరింత తెలుసుకోవాలి అంటే టీబీ మెడికల్ ఆఫీసర్ గారిని లేదా పర్యవేక్షకులని సంప్రదించండి, ఈ అవకాశన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమం లో ఎమ్. పీ. హెచ్. ఈ. ఓ. హరినాధ్, పర్యవేక్షకులు మద్దమ్మ, మాదవి లత, ఎమ్. ఎల్. హెచ్. పి లు , ఏ. ఎన్. ఎమ్ లు ఆశాకార్యకర్తలు, సిబ్బంది పాల్గొన్నారు.

## కొండాలమ్మతల్లి దేవస్థానం నూతన ధర్మకర్తల మండలి ప్రమాణ స్వీకారం ముహూర్తం ఖరారు

కృష్ణా జిల్లా గుడ్లవల్లేరు ఎల్లో సింగం

కృష్ణాజిల్లా, గుడ్లవల్లేరు మండలం, వేమవరం గ్రామములో వేంచేసియున్న శ్రీ కొండలమ్మ అమ్మవారి దేవస్థానమునకు ఆంధ్రప్రదేశ్ గవర్నమెంట్ కమీషనర్, దేవదాయ ధర్మదాయ శాఖ వారి కార్యాలయము ఉత్తర్వులు ప్రకారము ధర్మకర్తల మండలి సభ్యుల పేర్లు:

1)శ్రీ ఈడే వెంకట విష్ణు మోహనరావు,
2)శ్రీమతి తూము రాజ్యలక్ష్మి,
3)శ్రీమతి గుడ్లవల్లేటి వాణి,
4)శ్రీ ముంగం ఆంజనేయులు,
5)శ్రీ కళ్ళేపల్లి సుగుణ శేఖర్,
6)మన్నెం వీర నాగేంద్రరావు,
7)శ్రీ వడ్లమూడి రవీంద్ర బాబు,
8)శ్రీమతి పెద్దిబోయిన శ్యామలా దేవి,
9)శ్రీమతి నూతులపాటి లక్ష్మి పావని,
10)శ్రీ రుద్రపాటి శరత్చంద్ర శివ సంతోష్ శర్మ, (ఎక్స్ -అఫీషియో మెంబర్)సదరు పై తెలిపిన సభ్యులచే ది.17.09.2025 ఉదయం ప్రమాణ స్వీకారం జరుగును. సదరు ప్రమాణ స్వీకారము కార్యక్రమమునకు ముఖ్య అతిధిగా గుడివాడ గౌరవ శాసన సభ్యులు శ్రీ వెనిగండ్ల రాము, మచిలీపట్టణం పార్లమెంట్ సభ్యులు శ్రీ వల్లభనేని బాలశౌరి, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్య అతిధిగా గుడివాడ గౌరవ శాసన సభ్యులు శ్రీ వెనిగండ్ల రాము, మచిలీపట్టణం పార్లమెంట్ సభ్యులు శ్రీ వల్లభనేని బాలశౌరి, ఆంధ్రప్రదేశ్



ప్రెస్ నోట్ ది.15.09.2025.

రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ శ్రీ రావి వెంకటేశ్వరరావు, పెడన నియోజకవర్గ శాసన సభ్యులు శ్రీ కాగిత కృష్ణ ప్రసాద్ , ఏ.పీ.ఎస్.అర్.టీ.సీ. చైర్మన్ కొనకళ్ళ నారాయణరావు, గుడివాడ జనసేన పార్టీ ఇంచార్జ్ శ్రీ బూరగడ్డ శ్రీకాంత్ , పామర్రు నియోజకవర్గ శాసన సభ్యులు వర్ల కుమార్ రాజా, మరియు గుడివాడ నియోజకవర్గ కూటమి నాయకులు హాజరవుతారని ఆలయ కార్యనిర్వహణాధికారి ఆకుల కొండల రావు ప్రింట్ మరియు ఎలక్ట్రానిక్ మీడియా ద్వారా తెలియజేసారు

## జర్నలిస్టులపై కాంగ్రెస్ ప్రభుత్వం పెట్టిన అక్రమ కేసులు వెంటనే తొలగించాలి

### వనమా రాఘవ

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎల్లో సింగం

కొత్తగూడెం కలెక్టరేట్.క్షేత్రస్థాయిలో యూరియా పై రైతుల అభిప్రాయాలను నిక్కచ్చిగా తెలియజేసినందుకు జర్నలిస్టులు పైఅక్రమ కేసులు పెట్టినారు జర్నలిస్టులపై కేసులు తీసివేయని ఎడల బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా ఆందోళనకు దిగుతాం.వనమా రాఘవకాంగ్రెస్ ప్రభుత్వం జరరిస్టులపై అక్రమ కేసులను పెట్టినందుకు నిరసనగా జిల్లా జర్నలిస్టుల యూనియన్ చేస్తున్న కలెక్టరేట్ ముట్టడికి మద్దతు జరరిస్టులపై అక్రమ కేసులను పెట్టినందుకు నిరసనగా జిల్లా జర్నలిస్టుల యూనియన్ చేస్తున్న కలెక్టరేట్ ముట్టడికి మద్దతు తెలిపిన టీ న్యూస్ ఉమ్మడి ఖమ్మం జిల్లా స్టాఫర్ సాంబశివరావు మరియు నాగరాజుల పై అక్రమ కేసులు వెంటనే తొలగించాలి ఈ యొక్కకార్యక్రమంలో జర్నలిస్ట్ యూనియన్ అధ్యక్షులు




కల్లోజు శ్రీనివాస్. మరియు జర్నలిస్ట్ యూనియన్ నాయకులు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు డిష్ నాయుడు, దాసరి నాగేశ్వరరావు, సమ్మయ్య గౌడ్, వీరన్న, నవభారత్ ఆనంద్, అక్బర్ గాంధీ, ఆర్కె, తెలంగాణ సురేష్, బట్టు మంజుల, పత్తిపాటి శీను, ఆర్ వి రమణ, దాబా శంకర్, రాంబాబు, నరకట్ల రాజశేఖర్, బిఆర్ఎస్వి టౌన్ అధ్యక్షులు దుర్గాప్రసాద్, జగ్గు తండా సేవియా, బొమ్మిడి రమాకాంత్, అచ్చ నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

# సాంబయ్య కండ్రిగ కట్టమంచి రహదార్లకు భూమి పూజ

## 3.67 లక్షల వ్యయంతో బి.టీ రోడ్డు నిర్మాణం

**- పనులను ప్రారంభించిన చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ - ప్రసాదరావు, ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్**

**- దీర్ఘకాలిక సమస్యకు పరిష్కారం**

**- హర్షం వ్యక్తం చేస్తున్న సాంబయ్య కండ్రిక ప్రజలు**

చిత్తూరు సెప్టెంబర్ 15(ఎల్లో సింగం)

దీర్ఘకాలిక సమస్యకు పరిష్కారం లభించింది.చిత్తూరు నియోజకవర్గం పరిధిలోని సాంబయ్య కండ్రిక-కట్టమంచి రహదారులను 3.67 లక్షల వ్యయంతో నిర్మించనున్నారు. ఈ బి.టీ.రోడ్ల పనులను సోమవారం చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు , చిత్తూరు ఎమ్మెల్యే గురుజాల జగన్మోహన్ భూమి పూజ చేసి, అనంతరం హిటాచ్చి డ్రైవర్ మారి స్వయంగా పనులను ప్రారంభించారు.
2024 సార్వత్రిక ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు అతుకులు,గతుకులమయైన సాంబయ్య కండ్రిగ కట్టమంచి రహదారి దీర్ఘకాలిక సమస్యకు పరిష్కార మార్గాన్ని చూపామన్నారు చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు, చిత్తూరు ఎమ్మెల్యే గురుజాల జగన్మోహన్..ఇది కూటమి ప్రభుత్వం రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడి పాలనా దక్షతకు చిత్తశుద్ధికి నిదర్శనం అన్నారు.ఈ బి.టీ రోడ్ల నిర్మాణం పూర్తి అయితే చిత్తూరు నగరం నూతన హంగులను సంతరించుకుంటుందని వారు ఇది కూటమి ప్రభుత్వం రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడి పాలనా దక్షతకు చిత్తశుద్ధికి నిదర్శనం అన్నారు.ఈ బి.టీ రోడ్ల నిర్మాణం పూర్తి అయితే చిత్తూరు నగరం నూతన హంగులను సంతరించుకుంటుందనివారుతెలియజేశారు.అంతేకాకుండా ఎన్నో ఏండ్లుగా నరకయాతన అనుభవిస్తున్న స్థానిక ప్రజలకు ఉపశమనం కలుగుతుందని ఎంపీ, ఎమ్మెల్యే అన్నారు. కాగా సాంబయ్య కండ్రిగ కట్టమంచి రహదార్ల నిర్మాణ పనులకు చిత్తూరు ఎంపీ కట్టమంచి రహదార్ల నిర్మాణ పనులకు చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు, చిత్తూరు ఎమ్మెల్యే గురుజాల జగన్మోహన్ భూమి పూజ చేయడంతో ఆ ప్రాంత ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. కూటమి ప్రభుత్వానికి, ఎంపీ, ఎమ్మెల్యేలకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నారు.ఈ కార్యక్రమంలో చిత్తూరు నగర మేయర్ కుమారి అముద, మాజీ ఎమ్మెల్సీ దొరబాబు, చూడా ఛైర్పర్సన్ కఠారి హేమలత, డిప్యూటీ మేయర్ రాజేష్ కుమార్ రెడ్డి, 5వ డివిజన్ కార్పొరేటర్ హరిణి రెడ్డి, ఎమ్మెల్యే సోదరులు జీవన్ , కార్పొరేటర్ అశోక్, చిత్తూరు నగర పాలక సంస్థ కమిషనర్ నరసింహ ప్రసాద్, కూటమి నాయకులు, కార్యకర్తలు, అధికారులు, ప్రజలు పాల్గొన్నారు.



# స్వస్థ నారీ - సశక్త్ పరివార్ అభియాన్ ను సద్వినియోగం చేసుకుందాం

## డిప్యూటీ. హెచ్. ఈ. ఓ. మహమ్మద్ రఫీ

గుర్రంకొండ ఎల్లో సింగం

స్వస్థ నారీ సశక్త్ పరివార్ (ఆరోగ్య మహిళ శక్తివంతమైన కుటుంబ కార్యక్రమం)ను సద్వినియోగం చేసుకుందామని డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ మహమ్మద్ రఫీ మరియు టి. బి. పర్యవేక్షకులు నాగిరెడ్డి అన్నారు. డి. ఎమ్. హెచ్. ఓ ఆదేశాల మేరకు సోమవారం గుర్రంకొండ మండల కేంద్రం లోని వెలుగు కార్యాలయం లో సంఘమిత్ర లకు అవగాహనా సదస్సు ఏ. పీ. ఎమ్. శ్రీమతి రజని అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా డిప్యూటీ హెచ్. ఈ. ఓ మహమ్మద్ రఫీ మాట్లాడుచు ఈనెల 17 సెప్టెంబర్ నుండి 2 అక్టోబర్ 2025 వరకు"

**స్వస్థ నారీ సశక్త్ పరివార్ అభియాన్ లో**

1.దేశ ఆరోగ్య దృశ్యం మారుస్తూ దేశవ్యాప్తంగా వైద్య, ఆరోగ్య శిబిరాలు:
2.8వ రాష్ట్రీయ పోషణ మాసం ఆరంభం
3.ప్రధానమంత్రి మాతృ వందన యోజన కింద ప్రసూతి ప్రయోజనాల పంపిణీ

**B.ప్రచార కార్యక్రమాలు:**
1.మహిళలకు వైద్య పరీక్షలు మరియు ఆరోగ్య సేవలు
2.ఈఎన్?టి, కంటి, రక్తపోటు, రక్తంలో చక్కెర, దంత పరీక్ష
3.క్యాన్సర్ (నోటి, స్తన, గర్భాశయ గల)
4.రోగ నిరోధక టీకాలు
5.గర్భిణీ స్త్రీల కోసం యాంటినేటల్ చెకప్
6.రక్తహీనత (అనీమియా) పరీక్ష
7.టెలిమెడిసిన్ సౌకర్యాలు
8.క్షయవ్యాధి (%టిబీ%) పరీక్ష
9.సికిల్ సెల్ అనీమియా
10.ప్రత్యేక వైద్య సలహాలు

**C.ఆరోగ్యకరమైన జీవనశైలి మరియు వెల్‌నెస్ అంశాలు:**
1.ఊబకాయం తగ్గింపు (చక్కెర, నూనె వాడకాన్ని 10% తగ్గించడం)
2.స్థానిక మరియు ప్రాంతీయ ఆహార ప్రోత్సాహం
3.బాల్యంలో మరియు శిశువుల ఆహారపు అలవాట్లు
4.రుతుక్రమ పరిశుభ్రత మరియు పోషకాహారం ప్రోత్సాహం
5.ఇంటికి తీసుకెళ్లే ఆహారపు ప్యాక్ (THR) పంపిణీ

**D.ఆరోగ్య సేవలకు సులభంగా చేరుకోవడం:**
1.తల్లి & శిశు రక్షణ (MCP) కార్డు
2.ప్రధాన్ మంత్రి మాతృ వందన యోజన నమోదు
3.ఆయుష్మాన్ వయ వందన కార్డు
4.సికిల్ సెల్ కార్డు
5.పోషణ ట్రాకర్‌లో లబ్ధిదారుల నమోదు

**E.పౌరుల సక్రియ భాగస్వామ్యం:**
1.రక్తదాన శిబిరాలు
2.నిక్షయ మిత్ర వాలంటీర్ నమోదు



3.అవయవ దానం నమోదు ప్రక్రియ

**F..స్వస్థ నారీ శశక్త్ కుటుంబం, యహీ హై వికసిత్ భారత్ కా ఆధార్**

మహిళలు మరియు పిల్లలు తమ సమీపంలోని ఆయుష్మాన్ ఆరోగ్య మందిరం, కమ్యూనిటీ హెల్త్ సెంటర్ లేదా అంగన్వాడీ సెంటర్ లో ఈ సేవలను పొందవచ్చును.పై కార్యక్రమాలు అన్నియు వైద్య ఆరోగ్య శాఖ, స్త్రీ శిశు సంక్షేమ శాఖ, జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ, పంచాయతీ రాజ్ శాఖ ల ఆధ్వర్యంలో లో ప్రతీ సచివాలయం లో నిర్దేశించిన తేదీ లలో ఆరోగ్య శిబిరాలు నిర్వహించడం జరుగుతుంది అన్నారు. ప్రజలు ఈ కార్యక్రమం లో పాల్గొని ఆరోగ్య, వైద్య సేవలు పొందాలని, వివిధ ఆరోగ్య కార్యక్రమాలపై అవగాహన పెంపోందించు కూవాలని పిలుపునిచ్చారు.

# ఇంజనీరింగ్ నైపుణ్యంతోనే... అభివృద్ధి

**- సాగు నీటి వినియోగదారుల సంఘాల సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు ఆళ్ల వెంకట గోపాల కృష్ణారావు**

**- రంగన్నగూడెంలో ఘనంగా మోక్షగుండం విశ్వేశ్వరాయ జన్మదిన వేడుకలు**

రంగన్నగూడెం ఎల్లో సింగం

భారత రత్న సర్ మోక్షగుండం విశ్వేశ్వరాయ జీవితం విలువలతో కూడిన వ్యక్తిత్వం అని, నీతి నిజాయితీతో కూడిన వ్యక్తిత్వం అని, సమయపాలన, కష్టపడే తత్వం ఆయన సొంతమని అలాంటి లక్షణాలు నేటి ఇంజినీరింగ్ విద్యార్థులు అలవర్చుకోవాలని జలవనరుల రంగ నిపుణులు, సాగు నీటి వినియోగదారుల సంఘాల సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు ఆళ్ళ వెంకట గోపాల కృష్ణారావు చెప్పారు. కృష్ణా జిల్లా బాపులపాడుమండలం రంగన్నగూడెం లో నీటి వినియోగ దారుల సంఘం ఆధ్వర్యంలో మోక్షగుండం విశ్వేశ్వరాయ చిత్రపటానికి 164 వ జయంతి సందర్భముగా ఆయనను స్మరించుకుంటూ పూలమాలవేసి ఘనంగా నివాళి అర్పించారు. ఈసందర్భంగా ఆళ్ళవెంకట గోపాల కృష్ణారావు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం మోక్షగుండం విశ్వేశ్వరాయ జయంతిని ఇంజనీర్ల దినోత్సవం గా జరుపుకుంటున్న భారత ఇంజనీర్ల సంఘం ఆయన చూపిన ఉత్తమ మార్గంలో నడిచి రాష్ట్రానికి సేవలు అందించాలని తెలిపారు. దేశంలో నలుగురు ఇంజనీర్లు సర్ ఆర్థర్ కాటన్, డాక్టర్ కె.ఎల్.రావు, శ్రీ రామ కృష్ణయ్య, మోక్షగుండం విశ్వేశ్వరాయ ల కృషి దేశం ఎన్నటికి మరువదు అని అన్నారు, వీరు నిర్మించిన శ్రీశైలం, నాగార్జున సాగర్ లాంటి డ్యాంలు ఆంధ్రప్రదేశ్ ప్రజలు ఎన్నటికీ మరువని ఆయన గుర్తు చేశారు.మోక్షగుండం విశ్వేశ్వరాయ సివిల్ ఇంజనీర్ గా , ఆర్థికవేత్తగా , నీటి యాజమాన్య నిపుణుడిగా, డ్యాంల నిర్మాతగా, స్టేట్స్ మెన్ గా బహుముఖ ప్రజ్ఞను ప్రదర్శించి ఇంజనీరింగ్ నైపుణ్యంతోనే అభివృద్ధి అని నిరూపించారు అన్నారు. విశాఖపట్నం సముద్ర కోతకు గురికాకుండా తన ఇంజనీరింగ్ ప్రతిభతో అడ్డుకోవడమే కాకుండా నదుల అనుసంధానం ద్వారానే రాష్ట్రాల అభివృద్ధి సాధ్యం అని మోక్షగుండం విశ్వేశ్వరాయ అప్పటి సూచన మేరకు 2015లో ఇదే రోజున అప్పటి ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు గారు ముందుచూపుతో గోదావరి కృష్ణా నదులను పట్టిసీమ ద్వారా నదులు అనుసంధానం చేయడం



వల్ల గత నాలుగు సంవత్సరాల కాలంలో పట్టిసీమ నుండి 268 టీఎంసీలు కృష్ణా డెల్టా పరిధిలోని కృష్ణ , గుంటూరు, ప్రకాశం, పశ్చిమ గోదావరి జిల్లాల్లో 13 లక్షల ఎకరాల్లో ఉన్న వరి, చేపలు, రొయ్యల చెరువులకు సాగునీరు అంది 45 వేల కోట్ల రూపాయల ఆదాయం రైతులకు రావడమే కాకుండా కృష్ణా జిల్లాను జి డి పి లో భారతదేశంలో ప్రథమ స్థానంలో నిలిపింది అన్నారు. అట్లాగే విశ్వేశ్వరాయ ఇచ్చిన స్ఫూర్తితో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని జలవనరుల శాఖ ఇంజనీర్లు అందరూ సమిష్టిగా కృషి చేసి ఆంధ్ర ప్రదేశ్ జీవనాడి పోలవరం ప్రాజెక్ట్, ఆంధ్ర ప్రదేశ్ ప్రజల రాజధాని అమరావతి త్వరగా పూర్తిచేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యులు పునలూరు లక్ష్మీనారాయణ, పి.ఏ.సి.ఎస్. చైర్మన్ కనకవల్లి శేషగిరిరావు, రైతు ప్రముఖులు కనుకుర్తి వెంకట నరసింహారావు, దేవరకొండ వెంకటేశ్వరరావు, తలారి ఏసు తదితరులు పాల్గొన్నారు.

YELLOW SINGAM (VEERAMACHINENI BROADCASTING PRIVATE LIMITED) CHIEF EDITOR: VEERAMACHINENI SURYA CHOWDARY ADDRESS :40-9-99, Ramakrupa complex, Sai Nagar, Benz Circle, Vijayawada, Andhrapradesh, Pin: 520010 CELL: 9949093032 Email: yellowsingamcbn@gmail.com Website: www.yellowsingam.in